



ww.voodyam.com

Estd :1999

# వృదయం






ఆదివారం, నవంబర్ 09, 2025 | గుంటూరు | సంపుటి : 12 | సంచిక : 266 | వెల : రూ. 3.00 | పేజీలు : 12 | VOODAYAM TELUGU DAILY

/VOODAYAM Simultaneously published from Guntur, Hyderabad, Adilabad, Khammam, Karimnagar & Warangal


# క్వాంటమ్ కంప్యూటర్ సిద్ధమైంది..

## షిప్‌మెంటే మిగిలింది: చంద్రబాబు



అమరావతి: విశాఖలో ఈ నెల 14, 15 తేదీల్లో సీఐఐ సదస్సు నిర్వహించనున్నట్లు ఏపీ సీఎం చంద్రబాబు తెలిపారు. ఈసారి సీఐఐ సమ్మిట్ నిర్మాణాత్మకంగా జరగనుందని పేర్కొన్నారు. ఇందులో ప్రజంటేషన్, ఎగ్జిబిషన్, ఎగ్జిక్యూషన్ ఒప్పందాలు జరుగుతాయన్నారు. మంగళగిరిలోని తెదేపా కేంద్ర కార్యాలయంలో మీడియాతో చిట్‌చాట్‌లో ఆయన మాట్లాడారు. "పెట్టుబడుల సాధనలో లోకేశ్ క్రియాశీలకంగా వ్యవహరిస్తున్నారు. క్వాంటమ్ కంప్యూటర్ సిద్ధమైంది.. షిప్‌మెంటే మిగిలింది. గడువులోపే ఇది అమరావతికి వచ్చేలా చర్యలుతీసుకుంటాం.

అవినీతి నిర్మూలనకు సమగ్ర చర్యలు చేపడుతున్నాం. పెండింగ్‌లోని రెవెన్యూ సమస్యల పరిష్కారానికి ఆదేశాలిచ్చాం. గత ప్రభుత్వ నిర్వాకం వల్ల రెవెన్యూ అంశాలు సంక్లిష్టంగా మారాయి. 22ఏ నిషేధిత జాబితా భూములపై త్వరలోనే నిర్ణయం తీసుకుంటాం. ఎమ్మెల్యేలు విధిగా ప్రజాదర్బార్ నిర్వహించాల్సిందే. లోకేశ్ ఆదేశాలతో ఎమ్మెల్యేల్లో కదలిక వచ్చి ప్రజాదర్బార్ నిర్వహించారు. ఎక్కడికక్కడ సమస్యలు పరిష్కారమయ్యేలా వ్యవస్థ ఏర్పాటే మా లక్ష్యం.

అమరావతి బ్రాండ్ ఇమేజ్ పెరిగింది

అమరావతి బ్రాండ్ ఇమేజ్ పెరిగింది. హైదరాబాద్ స్థాయిలో ఇక్కడ భారీ ఈవెంట్లు జరుగుతున్నాయి. ప్రభుత్వం కూడా భారీ ఈవెంట్లను ప్రోత్సహిస్తోంది. తమన్ మ్యూజికల్ నైట్, విజయవాడ ఉత్సవ్, ఇళయరాజా మ్యూజికల్ నైట్ వంటివి ప్రత్యేక గుర్తింపు తెస్తున్నాయి. ఓవైపు భారీ ఈవెంట్లు, మరోవైపు భారీ పెట్టుబడులతో ఏపీ దూసుకెళ్తోంది. నాయుడుపేటలో తెలంగాణకు చెందిన ప్రీమియర్ ఎనర్జీస్ పెట్టుబడులు శుభ పరిణామం. పార్టీ కమిటీలు వీలైనన్నీ నెలాఖరులోగా పూర్తి చేస్తాం. పార్లమెంటు కమిటీలపై కసరత్తు ముమ్మరంగా సాగుతోంది. పార్టీని ప్రజల్లోకి మరింత బలంగా తీసుకెళ్తాం" అని చంద్రబాబు తెలిపారు. అంతకు ముందు చంద్రబాబు ప్రజల నుంచి వినతులు స్వీకరించి పరిష్కారాలను చూపారు.

# ఎర్రచందనం గోదామును పరిశీలించిన డిప్యూటీ సీఎం పవన్




మామండూరు: తిరుపతి జిల్లాలో ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ పర్యటించారు. మామండూరు అటవీ ప్రాంతాన్ని సందర్శించి అక్కడ అధికారులతో కలిసి మొక్కలు నాటారు. ఎర్రచందనం, అంకుడు, తెల్లమద్ది, వెదురుతో పాటు శేషాచలంలో మాత్రమే కనిపించే అరుదైన మొక్కలు పరిశీలించి అటవీ అధికారుల నుంచి వివరాలు తెలుసు కున్నారు. నేపియర్ రిజర్వ్ ఫారెస్ట్ వద్ద ఉన్న వాచ్ టవర్ నుంచి మొత్తం అటవీ ప్రాంతాన్ని వీక్షించారు. ఎర్రచందనం స్మగ్లింగ్ నిరోధక ఆపరేషన్స్, టాస్క్ ఫోర్స్, అటవీ సిబ్బంది కూంబింగ్ తదితర వివరాలను డిప్యూటీ సీఎం అడిగి తెలుసుకున్నారు. మంగళంలోని ఎర్రచందనం గోదామును పరిశీలించిన అనంతరం తిరుపతి జిల్లా కలెక్టరేట్‌లో అటవీ అధికారులతో సమీక్ష నిర్వహించారు.

# మా జీవితాంతం అనంతపురం నేలకు రుణపడి ఉంటాం: మంత్రి లోకేశ్

కల్యాణదుర్గం: తమ జీవితాంతం అనంతపురం నేలకు రుణపడి ఉంటామని ఏపీ మంత్రి నారా లోకేశ్ అన్నారు. భక్త కనకదాస జయంతి సందర్భంగా అనంతపురం జిల్లా కల్యాణదుర్గంలో ఆయన కాంస్య విగ్రహాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమానికి మంత్రి లోకేశ్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.

భక్త కనకదాస జీవితం అందరికీ స్ఫూర్తి అని పేర్కొన్నారు. సామాజిక తత్వవేత్తగా, స్వరకర్తగా సమాజ చైతన్యానికి ఎంతో కృషి చేశారన్నారు. తన కీర్తనలు, రచనలతో ఆధ్యాత్మిక విలువలు పెంపొందించారని వివరించారు. కురబలు తెదేపాకు ఎప్పుడూ అండగా నిలబడ్డారని తెలిపారు. బాలయ్యను మూడు సార్లు గెలిపించి అసెంబ్లీకి పంపిన గొప్ప నేల అనంతపురం అని కొనియాడారు. 2019 నుంచి 2024 వరకు రాష్ట్రంలో చీకటి రాజ్యం చూసినట్లు తెలిపారు. ఏపీ ప్రజల కోసం చేయాల్సిన అన్ని పనులు ఒక్కొక్కటిగా చేసుకుంటూ వస్తున్నట్లు వివరించారు. ఆదరణ పథకం కింద కురబలకు పనిముట్లు అందిస్తామన్నారు.

# 'పేపర్‌లో మధ్యాహ్న భోజనమా'..!

## హృదయం ముక్కలైందన్న రాహుల్



మధ్యప్రదేశ్‌లో కొంతమంది చిన్నారులకు న్యూస్‌పేపర్‌లో మధ్యాహ్న భోజనం వడ్డించినట్లు కనిపిస్తున్న దృశ్యాలను కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ 'ఎక్స్' వేదికగా పోస్ట్ చేశారు. ఇది చూసి తన హృదయం తల్లడిల్లిందన్నారు. ఇంత దయనీయ స్థితిలో దేశ భవిష్యత్తును తీర్చిదిద్దుతున్నందుకు అధికార నేతలు సిగ్గుపడాలని వ్యాఖ్యానించారు. "మధ్యప్రదేశ్‌లో కొంతమంది చిన్నారులకు మధ్యాహ్న భోజనాన్ని న్యూస్‌పేపర్‌లో వడ్డిస్తున్నట్లు తెలుసుకుని నా హృదయం ముక్కలైంది. ఈ పిల్లలపైనే మన దేశ భవిష్యత్తు ఆధారపడి ఉంది. కానీ, వారికి కనీస గౌరవం దక్కడం లేదు. అక్కడ అభివృద్ధి అంతా భ్రమే. వ్యవస్థలను గుప్పిట్లో పెట్టుకొని అధికారంలోకి వస్తున్నారు. ఇటువంటి దుర్భర స్థితిలో పిల్లల భవిష్యత్తును తీర్చిదిద్దుతున్నందుకు అధికార నేతలు సిగ్గుపడాలి" అని రాహుల్ గాంధీ పేర్కొన్నారు. శ్యోపుర్ జిల్లాలోని ఓ పాఠశాలలో ఈ వీడియో తీసినట్లు సమాచారం. ఈ వ్యవహారం కాస్త నెట్టింట వైరల్‌గా మారడంతో.. ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్‌పై ఉన్నతాధికారులు సస్పెన్షన్ వేటు వేసినట్లు తెలుస్తోంది. స్వయం సహాయక సిబ్బంది సేవలను నిలిపివేశారు. నెటిజన్లు దీన్ని ఖండించారు. మధ్యాహ్న భోజనం అనేది పిల్లల హక్కు అని పేర్కొన్నారు. పోషకాహారం పేరిట అనారోగ్యాన్ని వడ్డిస్తున్నారంటూ విమర్శించారు.

# వివేక్ రామస్వామి సమ్‌థింగ్ స్పెషల్: ట్రంప్

అమెరిక : భారతీయ అమెరికన్ వ్యాపారవేత్త వివేక్ రామస్వామి ఒహాయో గవర్నర్ ఎన్నికల్లో పోటీకి సిద్ధమయ్యారు. వచ్చే ఏడాది ఈ ఎన్నికలు జరగనున్నాయి. ఈ క్రమంలో వివేక్‌కు మద్దతుగా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తాజాగా పోస్టు పెట్టారు. వివేక్ రామస్వామి సమ్‌థింగ్ స్పెషల్ అంటూ ప్రశంసలు కురిపించారు. 'ద గ్రేట్ ఆఫ్ ఒహాయో గవర్నర్ పదవికి వివేక్ రామస్వామి పోటీ చేస్తున్నారు. నాకు ఆ ప్రాంతం అంటే చాలా ఇష్టం. 2016, 2020, 2024ల్లో నేను పెద్ద విజయం సాధించాను. నాకు వివేక్ బాగా తెలుసు. అధ్యక్ష ఎన్నికల్లో నాతోనే పోటీకి వచ్చాడు. అతడు సమ్‌థింగ్ స్పెషల్. యువకుడైన వివేక్ తెలివైనవాడు. అతడు చాలా మంచి వ్యక్తి. అతనికి మన దేశం అంటే చాలా ఇష్టం' అని ట్రంప్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఒహాయో తదుపరి గవర్నర్‌గా ఆ ప్రాంత ఆర్థిక వ్యవస్థ అభివృద్ధికి వివేక్ కృషి చేస్తారన్నారు. సరిహద్దులను సురక్షితంగా ఉంచడం, వలస నేరాలను ఆపడం, శాంతి భద్రతలను కాపాడటంతో సహా ఎన్నికల సమగ్రతను ముందుకు తీసుకెళ్లేందుకు ఆయన అవిశ్రాంతంగా పోరాడతారని పేర్కొన్నారు. వివేక్ ఒహాయోలో జన్మించారు. కేరళకు చెందిన ఆయన తల్లిదండ్రులు అమెరికాకు వలస వచ్చారు. హార్వర్డ్ నుంచి బయోలజీలో గ్రాడ్యుయేషన్ పూర్తి చేశారు. 2024 ఎన్నికల్లో రిపబ్లికన్ పార్టీ తరఫున అధ్యక్షుడి రేసులో ట్రంప్‌తో వివేక్ పోటీ పడ్డారు. ఆ తర్వాత పోటీని విరమించుకున్నారు.

# భల్లూకాలతో భయం భయం.. రంగంలోకి సైన్యం!

జపాన్: జపాన్‌లోని అకిటా రాష్ట్రంలో ఇటీవల ఎలుగుబంట్ల దాడులు విపరీతంగా పెరగడంతో స్థానికంగా భయాందోళనలు నెలకొన్నాయి. గడిచిన ఆరు నెలల్లోనే వందకు పైగా దాడులు చోటుచేసుకోగా.. పలువురు ప్రాణాలు కోల్పోవడం కలవరపాటుకు గురిచేస్తోంది. స్థానిక యంత్రాంగం కూడా చేతులెత్తేసిన పరిస్థితి నెలకొంది. ఈ నేపథ్యంలో ప్రత్యేక ఆపరేషన్ చేపట్టిన జపాన్ ప్రభుత్వం.. సైనిక బృందాలను రంగంలోకి దించింది. జపాన్‌లోని కజనో పట్టణంలో ఎలుగుబంట్ల సంచారం ఇటీవల విపరీతంగా పెరిగింది. ఆహారం వేటలో జనావాస ప్రాంతాల్లోకి వస్తూ దాడులు చేస్తున్నాయి. రైల్వే స్టేషన్లు, రిసార్టులు, సూపర్ మార్కెట్లతోపాటు పాఠశాలల్లోనూ నిత్యం తిరుగుతూ భయభ్రాంతులకు గురిచేస్తున్నాయి.

# హెచ్-1బీ దుర్వినియోగంపై ట్రంప్ 'ఫైర్‌వాల్'..

## 175 కేసుల్లో దర్యాప్తు




న్యూ ఢిల్లీ: హెచ్-1బీ వీసా దుర్వినియోగం వల్ల విదేశీ కార్మికులతో ఉద్యోగాలు భర్తీ అవుతున్నాయని అమెరికా ప్రభుత్వం ఆరోపిస్తోంది. అందులోభాగంగా కార్మిక శాఖ సెప్టెంబర్‌లో ప్రాజెక్ట్ ఫైర్‌వాల్ ను ప్రారంభించిన సంగతి తెలిసిందే. దానికింద ఈ వీసా అవకతవకలపై దర్యాప్తు ప్రారంభించిన కార్మిక శాఖ 175 కేసులు నమోదు చేసింది. ఈ మేరకు అమెరికా మీడియా సంస్థ కథనం పేర్కొంది. హెచ్-1బీ వీసా ఫీజును లక్ష డాలర్లకు పెంచుతూ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సంచలన నిర్ణయం తీసుకున్న సంగతి తెలిసిందే. ఆ తర్వాతే కార్మికశాఖ ప్రాజెక్ట్ ఫైర్‌వాల్‌ను ప్రారంభించింది. అమెరికన్ యువత స్థానంలో తక్కువ జీతాలకు పనిచేసే విదేశీ కార్మికులతో కంపెనీలు ఉద్యోగాలు భర్తీ చేయకుండా చూడటమే ఈ ప్రాజెక్ట్ ఉద్దేశం. అలాంటి దుర్వినియోగంపై లేబర్ విభాగం ఆడిట్ నిర్వహిస్తోంది. ప్రతి అంశాన్ని పరిగణనలోకి తీసుకొని పరిశీలిస్తున్నామని ఆ శాఖ మంత్రి లోరి చావెజ్ వెల్లడించారు. అయితే ఈ దర్యాప్తునకు సంబంధించిన వివరాలను మాత్రం బయటపెట్టలేదు. అధ్యక్షుడి నాయకత్వంలో అధిక నైపుణ్యం కలిగిన ఉద్యోగాలు మొదట అమెరికా కార్మికులకే వెళ్లేలా చూస్తామని పేర్కొన్నారు. ఈ క్రమంలోనే ఇటీవల కార్మికశాఖ ఒక వీడియోను రూపొందించిన సంగతి తెలిసిందే. "హెచ్-1బీ వీసా దుర్వినియోగం కారణంగా విదేశీ కార్మికులతో ఉద్యోగాలు భర్తీ అవుతున్నాయి. యువ అమెరికన్ల అమెరికా డ్రీమ్ దొంగతనానికి గురవుతోంది. అమెరికా అధ్యక్షుడు ట్రంప్, లేబర్ విభాగం నాయకత్వంలో వీసాను దుర్వినియోగం చేస్తున్న కంపెనీలను జవాబుదారీ చేస్తున్నాం" అని అందులో ప్రస్తావించింది. హెచ్-1బీల్లో 72 శాతం భారతీయులకే వెళ్తున్నాయని వీడియోలో భాగంగా ఓ గ్రాఫ్‌లో చూపించిన సంగతి తెలిసిందే.




వుదయం



# రోడ్డు ప్రమాదాలకు బెల్టు షాపులే కారణమా?




సూర్యాపేట నవంబర్ 08 ( వుదయం ప్రతినిధి): ఏ ప్రభుత్వం అధికారంలో ఉన్న ఆదాయ మార్గాలను అన్వేషిస్తాయి. కానీ ప్రజలకు శాపంగ మారింది. బ్రాందీ షాపులు రోజుకు 12 గంటలు అమ్మకాలు చేస్తే బెల్టు షాపులు మాత్రం 24 గంటలు అమ్మకాలు సాగిస్తున్నాయి. ఈ తంతు సూర్యాపేట జిల్లాలోని కాకుండా రాష్ట్రం మొత్తం మీద జరుగుతుంది. ప్రభుత్వం బ్రాందీ షాపుల నిబంధ నలను కఠినంగా పాటిస్తూ దొడ్డిదారిన ప్రభుత్వాలు బెల్ట్ షాపులకు ద్వారాలు తెరిచాయి. సూర్యాపేట జిల్లాలో అన్ని మండలాలు గ్రామాలలో ఇదే తంతు కొన సాగుతుంది. ప్రధానంగా సూర్యాపేట జిల్లా కేంద్రంలో కూడా బెల్ట్ షాపుల జోరు కొనసాగుతుంది. యువత మద్యం మత్తులో ప్రమాదాలు చేస్తూ వీళ్లు ప్రమాదానికి గురవుతూ అవతలి వ్యక్తులను ప్రమాదాలు గురి చేస్తూ ఇద్దరికీ నష్టం జరిగే విధంగా దోహదం చేస్తున్నారు. వీటి ద్వారా ప్రభుత్వ ఖజానాకు ఆదాయం పెరగటం ఏమో కానీ బెల్ట్ షాపులు యజమానులు లక్షల్లో బ్రాందీ షాపులో యజ మానులు కోట్లలో దోచుకుంటున్నారు ఎమ్మార్పీ ధరల కంటే ఎక్కువ ధరకు విక్రయాలు చేస్తున్నారు బ్రాందీ షాపుల్లో దొరకని మద్యం బెల్టు షాపుల్లో దొరుకు తుంది కాకపోతే ఎక్కువ ధర పెట్టి కొనుగోలు చేయాలి. బెల్టు షాపులు అమ్మకాలు రాష్ట్ర ప్రభుత్వానికి తెలియకుండా జరుగుతున్నాయా? ఆప్కారి అధికారులకు తెలియదా కానీ అధికారులు మాత్రం బెల్టు షాపుల వైపు కన్నెత్తి చూడరు. ప్రభు త్వానికి కావాల్సింది అమ్మకాలు పెరగటం ఖజానాకు ఆదాయం రావాలి కాకపోతే కోటాకు మించి అమ్మకాలు చేయాలంటే ప్రభుత్వానికి అదనంగా పన్ను కట్టాలి అదనంగా కట్టాల్సిన పన్ను పేరుతో అధిక ధరల విక్రయాలతో దోచుకుంటున్నారు కానీ ఇవి అవి అధికారులు పట్టవు అధికారుల మీద అమ్మకాలు పెంచాలని ఒత్తిడి కూడా ఉంది.

జాతీయ రహదారులు రాష్ట్రీయ రహదారులు గ్రామీణ ప్రాంతాల్లో ఎక్కడపడితే అక్కడ విచ్చలవిడిగా మద్యం విక్రయాలు జరుగుతున్నాయి. అర్ధరాత్రి అపరాత్రేని తేడా లేకుండా అమ్మకాలు చేస్తుండడంతో జనాలు ట్రాక్టర్ డ్రైవర్లు లారీలు డ్రైవర్లు చివరన కార్ డ్రైవర్లు మైనర్ పిల్లలు కూడా మద్యం కొనుగోలు చేసి ఎక్కడపడితే అక్కడ అంటే రోడ్డు పక్కన మైదాన ప్రాంతాలు బదులు క్రీడా ప్రాంగణాలు అన్ని మద్యం సేవించే కేంద్రాలుగా మారాయి. డ్రైవర్లు మాత్రం కావలసినంత మద్యం లభించడంతో మద్యం సేవిస్తూ వాహనాలు నడుపుతున్నారు మద్యం సేవించి వాహనాలు నడిపి రోడ్డు ప్రమాదాలకు కారణమవుతున్నారు. మార్గమధ్యంలో ఎక్కడపడితే అక్కడ మద్యాన్ని సేవిస్తూ వెళుతుంటారు ఈ క్రమంలోనే వాహనాలు ప్రమాదాలు గురై ప్రాణనష్టం జరిగే అవకాశాలు మెండుగా ఉన్నాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఈ ప్రమాదాలు జరగకుండా మధ్యనే బెల్టు షాపులో జోరు కొనసాగకుండా చేస్తారని జిల్లా ప్రజలు విశ్వసిస్తున్నారు.

**చిన్న వయసులోనే అనారోగ్యం పాలవుతున్న యువత...**

విచ్చలవిడిగా మద్యం బెల్ట్ షాపుల్లో లభ్యమవుతుండడంతో చిన్న పెద్ద మహిళల అనే తారతమ్యాలు లేకుండా మధ్యాన్ని సేవిస్తున్నారు మద్యాన్ని అలవాటు పడిన వారు మద్యం సమయానికి దొరకకపోతే నరాలు లాగటం వెనకటం గుండెల్లో తడరావడం జరుగుతుంది మద్యం సేవించేవారులో మూడు వంతుల మంది కూలీలు పని చేసుకోలేని దుస్థితిలో ఉన్నారు. కొందరికి ఊపిరితిత్తుల వ్యాధులు బారిన పడ్డారు కొందరికి మూత్రపిండాలు కాలేయం పాడిన వారున్నారు . రోగాల బారిన పడినవారు వైద్యం చేయించుకునేందుకు సొమ్ములు లేక నాటు మందులు వాడుతూ మృతి చెందిన వారు ఎంతో మంది ఉన్నారు. ఆసుపత్రులకు వెళితే లక్షల్లో ఖర్చు అవుతుంది వైద్యానికి డబ్బులు లేకపోయినా మద్యం సేవించేందుకు భార్యలను హింసించిన వారు ఉన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం అధికారులు గ్రామాల్లో బెల్ట్ షాపులు తొలగించి రోడ్డు ప్రమాదాలు జరగకుండా ప్రజల అనారోగ్యం పాలవ్వకుండా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

**బెల్టు జోరు....**

అధికారుల నిర్లక్ష్యం పాలకుల పరిహాసం ఫలితంగా మందుబాబుల జేబులు గుల్ల అవుతున్నాయి బెల్టు జోరు కొనసాగుతుంది. మద్యం అమ్మకాలు నిబంధనకు నీళ్లు వదిలి దందాకు అక్రమార్కులు తెరాలేపరూ అడ్డుకోవాల్సిన అధికారులు అందిన కాడికి దండుకొని సైలెంట్ అయిపోతున్నారు. దీంతో మద్యం అమ్మకాల్లో సిండికేట్ వ్యాపారాలు ఆడిందట పాడింది పాటగా మారిపోయింది. బెల్టు షాపుల్లో ఒక్కో బాటిల్ కు 30 నుండి 50 రూపాయలు అధికం.

జిల్లాతో పాటు సరిహద్దు ప్రాంతాలలో కూడా ఇదే జోరు కొనసాగుతుంది. మామూళ్ల మత్తులో ఎక్సైజ్ శాఖ అధికారులు ఉన్నారని ఆరోపణలు కూడా ఉన్నాయి. మద్యం దుకా ణాల వ్యాపారుల నుండి ప్రతినెల మామూళ్లవసూలు అవుతున్నాయని ఆరోపణలు ఉన్నాయి. ఇప్పటికైనా ఉన్నతాధికారులు జోక్యం చేసుకొని మద్యం అమ్మకాల్లో బెల్టు దుకాణాల జోరుకు చెక్కపెట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందని చెప్పాలి.

## నేడు వీరధర్మజ మాత మాణికేశ్వరి 7వ వార్షికోత్సవం



నారాయణపేట టౌన్ నవంబర్ 08 (వుదయం ప్రతినిధి) సద్గురు రూప రహిత అహింసా యోగేశ్వరి వీర ధర్మజ మాత మాణికేశ్వరి ఏడవ వార్షికోత్సవ కార్యక్రమం నవంబర్ 9వ తేదీ ఆదివారం నాడు నారాయణపేట జిల్లా కేంద్రం పగిడిమారి రోడ్డులో గల అమ్మ ఆశ్రమంలో నిర్వహిస్తున్నట్లు మాత ఆశ్రమ కమిటీ సభ్యులు ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 6 గంటల నుండి ధ్వజారోహణము, గోమాత పూజ, నాగ సింహాసన అభిషేకము, అమ్మవారి పాదుకల అభిషేకం, మహా గాయత్రి యజ్ఞము, 12 గంటలకు మహా మంగళహారతి,కార్తిక దీపాలంకరణోత్సవము, ఒంటిగంటకు తీర్థప్రసాద ములు, ఒకటిన్నర గంటలకు అన్న ప్రసాద వితరణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమాలకు జిల్లాల్లోని మాతా మాణిక్యేశ్వరి భక్తులు, ప్రజలు అధిక సంఖ్యలో హాజరుకావాలని నారాయణపేట ఆశ్రమ కమిటీ సభ్యులు కోరారు.

## సొంత ఖర్చుతో హెడ్ కానిస్టేబుల్ శ్రమదానం



ఊర్కొండ న్యూస్ 8 వుదయం ప్రతినిధినా గర్ కర్నూల్ జిల్లా ఊర్కొండ మండలం ఉరుకొండ పేట ఆంజ నేయ స్వామి వెళ్లే రహదారుల్లో మలుపు వద్ద ప్రమా దాలకు ఆస్కారం లేకుండా. రోడ్ ఇరు పక్కల ఉన్న పిచ్చి మొక్కలను. చెట్లను తన సొంత ఖర్చుతో జేసీబీ తో శ్రమదానం చేయడం జరిగింది. కార్తీక మాసం సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో ఈ మార్గంలో ప్రయాణిస్తారు కాబట్టి ప్రయాణాలకు ప్రమాదాలు జరగకూడదని ఉద్దేశంతో ఈ కార్యక్రమం వెంకోజి తన సొంత ఖర్చులతో శ్రమదానం చేయించారు.

## మా భూమిపై సర్వహక్కులు మావే



వెల్దండ నవంబర్ 8 ( వు దయం ప్రతినిధి) మండల పరిధిలోని కుప్పగండ్ల గ్రామం గొల్లోనీ పల్లి శివారుకు చెందిన సర్వేనెంబర్ 237, 10 ఎకరాల 6 గుంటల భూమిపై సర్వ హక్కులు మావేనని గోల్లోనిపల్లికి చెందిన రైతులు దేరం గుల సత్యనారాయణ,వెంక టయ్య,సాలయ్య,సత్తయ్య,యాదయ్య,యాదమ్మ,చిన్న జంగ య్యలు అన్నారు.శనివారం స్థానిక పోలీస్ స్టేషన్ లో రైతులు భూమిని రక్షించాలని ఫిర్యాదు చేశారు.ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ తాతల కాలం నుండి వచ్చిన భూమిపై వ్యవసా యం చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నామని, ప్రభుత్వ రికార్డులలో తరతరాలుగా మేమే ఉన్నాము.మా గ్రామానికి చెందిన కొందరు, ఇతర గ్రామాలకు చెందిన వారు కొందరు కలిసి, తప్పుడు పత్రాలు సృష్టించి భూములను లాక్కోవాలని చూస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

## ఘనంగా సత్య సాయి బాబా జయంతి వేడుకలు

నారాయణపేట నవంబర్ 08(వుదయం ప్రతినిధి)నారాయణపేట జిల్లా కేంద్రంలోని సత్యసాయి మందిరంలో శనివారం సాయిబాబా జయంతి వేడుకలు ఘనంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు, భజనలు చేశారు. అనంతరం ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించి పేదలకు చీరలు పంపిణీ చేశారు.అన్నదాన కార్యక్రమం జరిపారు. ఈ కార్యక్రమంలో సత్యసాయి సేవా సమితి సభ్యులు మల్లికార్జున, చిట్టెం మాధవరెడ్డి, జీ.సత్యం, డి.శివరాజ్, బిజెపి జిల్లా అధ్యక్షుడు సత్య యాదవ్,జిల్లా లీగల్ సెల్ కన్వీనర్ నందు నామాజీ,పట్టణ బిజెపి అధ్యక్షుడు పోషల్ వినోద్ కుమార్,శ్రీనివాస్ కమలాపూర్.

## కనకదాసు జయంతి వేడుకల్లో పాల్గొన్న తాజా మాజీ సర్పంచ్ చిన్న భీమా రాయుడు



గద్వాల నవంబర్ 08 (వుదయం ప్రతినిధి) జోగులాంబ గద్వాల జిల్లా కేటి దొడ్డి మండలం నందిన్నే గ్రామంలో మహా భక్త కనకదాసు జయంతిని పురస్కరించుకొనికర్ణాటక రాష్ట్రంలో పుట్టి గొప్ప భక్తుడిగా ఆధునిక కవి తత్వవేత్త సంగీత కారుడిగా,స్వర కర్తగా భక్త కనకదాసు ముద్ర వేసుకున్నారని నందిన్నే గ్రామ తాజా మాజీ సర్పంచ్ చిన్న భీమా రాయుడు అన్నారు భక్త కనకదాసు జయంతి సందర్భంగా నందిన్నే గ్రామంలో ఏర్పాటు చేసిన భక్త కనకదాసు జయంతి వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా హాజరై కనకదాసు విగ్రహా నికి పూలమాలవేసి ఘన నివాళులర్పించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కర్ణాటక రాష్ట్రంలోని బంకాపుర సమీపంలో బాడు గ్రామంలో బీరప్ప,బీచమ్మ దంపతులకు కురువ కుటుంబంలో జన్మించిన భక్త కనకదాసు శ్రీనివాస ఆచార్యులచే బోధించబడ్డాడని, ఆయన చిన్నతనంలోనే అతను తర్ కు వ్యాకరణ మీ మాంసాలో నిపుణుడయ్యాడని ఆయన సేవలను కొనియాడారు భక్త కనకదాసు చిన్నతనం నుండే సంగీతంపై ఆసక్తి కనబరిచి ఆయన కీర్తనలు ఉగాభోగము కన్నడ భాషల్లో చేసిన రచనలు నేటికి ప్రసిద్ధి చెందాయని, ఆయన కవిత్వంతో పాటు సామాజిక సంస్కరణ ఉద్యమాలను కూడా నడిపించారని తెలిపారు. కుల వృక్ష సామాజిక అసమానతలకు వ్యతిరేకంగా పోరాటం చేశారని తెలిపారు. కర్ణాటకలో గొప్ప భక్తుడిగా ఆధునిక కవి తత్వవేత్త సంగీత కారుడు స్వరకర్తగా కర్ణాటక సంగీతం కోసం వివిధ భాషలలో కీర్తనలు రచించారని, ఇతర హరిదాసు మాదిరిగానే కీర్తనల్లో సాధారణ కన్నడ భాషను కూడా ఉపయోగించారని ఆయన సేవలను కొనియాడారు ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

## భక్తి శ్రద్ధలతో శనేశ్వర స్వామికి తిలతైలా అభిషేక పూజలు...



నాగర్ కర్నూల్ నవంబర్ 08(వుదయం ప్రతినిధి)శ్రీ విశ్వవసు సంవత్సరం కార్తిక మాసం కృష్ణ పక్షం చవితి శనివారం నాడు బీజినేపల్లి మండలం పరిధిలోని నంది వడ్డేమాన్ గ్రామంలో గల శనేశ్వర స్వామికి వివిధ ప్రాంతాల నుండి వచ్చిన భక్తులచే తిలతైలా అభిషేకలు భక్తిశ్రద్ధలతో వైభవంగా జరిగాయి. శ్రీసార్ధాసప్త జేష్టమాత సమేత శనేశ్వర స్వామికి కార్తీక సంకటహర చవితి శనివారం నాడు ప్రత్యేకంగా తిలతైల అభిషేకాల పూజలు నిర వ్రహించారు. ఆ ల య ప్రధాన అర్చకులు డాక్టర్ గవ్వమఠం విశ్వనాథ శాస్త్రి మాట్లాడుతూ ఈ మాసంలోభక్తి పూర్వకంగా స్వామివారిని కొలవడం ఎంతో విశేష ఫలితం అన్నారు.భక్తులు ప్రతి మాసంలో శనివారం నాడు అష్టమి, నవమి, త్రయోదశి, చతుర్దశి, అమావాస్య తిథులు ఉన్న రోజు శనేశ్వర స్వామిని పూజించిన విశేష ఫలితం ఉంటుందన్నారు.ఈ ఆలయంలో గోన బుద్ధారెడ్డి కాలంనాటి బ్రహ్మసూత్రం గల పరమశివునికి ఈరోజు భక్తులచే రుద్రాభిషేక పూజలు,అర్చనలు, కార్తిక దీపారాధన నందీశ్వర స్వామి వారికి ప్రత్యేక అర్చనపూజలు భక్తులచే నిర్వహించారు. సంఘటహర చతుర్థి సందర్భంగా మహాగణపతి స్వామి వారికి ప్రత్యేకంగా విశేష ద్రవ్య అభిషేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు వేద ఆశీర్వ చనం తీర్థ ప్రసాదాల పంపిణీ చేశారు. ఈకార్యక్రమం లో ఆలయ ఆలయ చైర్మన్ వెల్దండ గోపాల్ రావు,కమిటీ సభ్యులు రాజేష్, ప్రభాకరచారి, పుల్లయ్య, అడ్వకేట్ వీర శేఖర్ చారి,ఆలయ అర్చకులు గవ్వమఠం శాంతి కుమార్, ఉమమహేశ్వర్,సిబ్బంది గోపాల్రెడ్డి భక్తులు, మహిళలు పాల్గొన్నారు.

## మహబూబ్ నగర్ ఫస్ట్ ఆధ్వర్యంలో ఉచిత శిక్షణ

మహబూబ్ నగర్ నవంబర్ 08 (వుదయం ప్రతినిధి)మహబూబ్ నగర్ నియోజకవర్గంలో మహిళల నైపుణ్యాభివృద్ధి కోసం ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి సొంత నిధులతో, మహబూబ్ నగర్ ఫస్ట్ సంస్థ ఆధ్వర్యంలో బ్యూటీషన్, ఫ్యాషన్ డిజైనింగ్, మగ్గం వర్క్, కంప్యూటర్ స్పోకెన్ ఇంగ్లీష్ కోర్సుల్లో ఉచిత శిక్షణ అందిస్తున్నట్లు మహబూబ్ నగర్ ఫస్ట్ పర్యవేక్షకులు గుండా మనోహర్ తెలిపారు. మధురా నగర్‌లోని మహబూబ్ నగర్ ఫస్ట్ శిక్షణా కేంద్రంతో పాటు,మున్సిపల్ కార్యాలయం లోని మెప్మా కేంద్రంలో కూడా ఈ శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. కనీస విద్యార్హతలు పదవతరగతి పాస్ లేదా ఫేయిల్ ఆపై విద్యార్హతలు తో పాటు 18 సంవత్సరాల నుండి 50 సంవత్సరాల వయస్సు గల మహిళా అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఆయన చెప్పారు.ఆసక్తి మరియు అర్హతలు కలిగిన మహిళలు సంబంధిత శిక్షణ కోసం 72079 88913, 72079 88914 గల నంబర్ లను సంప్రదించాలని గుండా మనోహర్ కోరారు.

## వైవిధ్యభరిత కళలకు కాణాచి కరీంనగరం



కరీంనగర్ జిల్లా వివిధ కళలకు పుట్టి నిల్లు కావడంతో పాటు కళలకు కాణాచిగా వెలుగుతున్న ప్రాంతమని విశ్రాంత ప్రిన్సిపల్, రచయిత, కాలమిస్టు లయన్ కెప్టెన్ డాక్టర్ బుర్ర మధుసూదన్ రెడ్డి అన్నారు. ఈ రోజు కరీంనగర్ జిల్లా కేంద్రంలోని కళాభారతి ఆడిటోరియంలో గంగారపు మల్లేశం నాయకత్వంలో గురూస్, స్టూడెంట్స్, పేరెంట్స్ డ్యాన్స్ అకాడమీ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ స్థాయి సాంస్కృతిక విద్యా సంబంధ పోటీలను ముఖ్య అతిథిగా జ్యోతి వెలిగించి ప్రారంభించి హాజరైన యువతను ఉద్దేశించి మాట్లాడుతూ నేటి డిజిటల్ యువతకు మన సాంస్కృతిక వారసత్వ సంపద పట్ల ఆసక్తి పెంచడానికి, తమలో దాగిన సృజనాత్మక కళలను జాగృత పరచడానికి నేటి జాతీయ స్థాయి పోటీలు పునాదిగా నిలుస్తాయని అన్నారు. ప్రతి ఒక్కరిలో ఏదో ఒక కళ పట్ల ఆసక్తి దాగి ఉంటుందని, దానిని గమనించి వారికి తగిన శిక్షణ ఇవ్వడానికి యోగ్యమైన గురువును ఎన్నుకోవాలని సూచించారు. ఈ పోటీల నిర్వహణకు నాయకత్వం వహించిన గంగారపు మల్లేశం మాట్లాడుతూ రానున్న రోజుల్లో జాతీయ స్థాయి పోటీలను కూడా నిర్వహిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో గౌరవ అతిథులుగా దువ్వాసి సౌజన్య రవిందర్ దంపతులు పాల్గొని యువతను ఉత్సాహపరిచారు. ఈ వేదికపై నృత్యం, పాటలు, వ్యాస రచన, చిత్ర లేఖనం, క్విజ్, సంగీతం లాంటి పలు పోటీలను నిర్వహిస్తున్నామని తెలిపారు. పోటీల్లో గెలుపొందిన కళాకారులకు అతిథులు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో గంగారపు సుమలత, శ్రీజ, చిలుక సుమన్, అటుకాపురమ రాజేష్, శ్రీ రామోజు రామకృష్ణ, చందుపట్ల జయలక్ష్మి , గజ్జెల ధర్మెందర్‌లతో పాటు 370 మంది యువత పోటీల్లో పాల్గొన్నారు.

## జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోద్వారం గుంతలు

### బాగు చేయించిన హెడ్ కానిస్టేబుల్



ఊర్కొండ న్యూస్ 7 వుదయం ప్రతినిధి నాగర్ కర్నూల్ జిల్లా ఊర్కొండ మండలం ఊరుకొండ పేట గ్రామంలో జిల్లా ఉన్నత పాఠశాల ప్రధాన ద్వారం దగ్గర ప్రమాదకరంగా మారింది. విద్యార్థులు ప్రతినిత్యం గాయాల పాలవుతున్నారని గుంతల మయంలా ఉన్న ప్రధాన ద్వార చూసి తక్షణమే బాగు చేయించిన హెడ్ కానిస్టేబుల్ వెంకోజి మాట్లాడుతూ స్కూల్ విద్యార్థులకు ఉపాధ్యాయులకు ఇబ్బంది కలగకుండా ఉండాలని కోరారు .ఊరుకొండ పేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు. ఉపాధ్యాయులు కృతజ్ఞతలు తెలిపారు.

## పేటలో ఘనంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు



నారాయణపేట టౌన్ నవంబర్ 08( వుదయం ప్రతినిధి) రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని శనివారం నారాయణ పేట పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సివిఆర్ భవన్ లో కాంగ్రెస్ పార్టీ నాయకులు కేక్ కట్ చేసి ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షులు ఎండి.సలీం, మాజీ మార్కెట్ చైర్మన్ బండి.వేణుగోపాల్ లు మాట్లాడుతూ తెలంగాణ ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ అభివృద్ధి కోసం ఆహర్నిశలు కృషి చేస్తున్నారని,పాలమూరు జిల్లా ముద్దు బిడ్డ గా ముఖ్యమంత్రి హోదాలో నారాయణపేట ప్రజల చిరకాల కోరికయినటు వంటి నారాయణపేట కొడంగల్ ఎత్తిపోతల నిర్మాణం, రైల్వే లైన్ ఏర్పాటు చేసిన ఘనత ముఖ్యమంత్రికి దక్కుతుందన్నారు. వారి జన్మదినం సందర్భంగా పూర్తి ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షంచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఆర్టివో బోర్డ్ సభ్యులు పోషల్ రాజేష్, జిల్లా మైనారిటీ సెల్ అధ్యక్షులు మహిముద్ ఖురేషి,మాజీ కౌన్సిలర్ అమీరుద్దీన్,పట్టణ మైనారిటీ సెల్ అధ్యక్షులు రహమాన్ చాంద్,పోర్ల మైనొద్దీన్, యువజన కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు కుర్వ మనోజ్, అఖిల్ రెడ్డి,కార్తీక్, పల్లా అనిల్, బండి అనంద్, సిద్ధన్ లక్ష్మణ్, జనార్దన్, బస్సప్ప, రామ్ గోపాల్, జనార్దన్ గౌడ్, అఖిల్, రవి గౌడ్, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# బ్రెజిల్‌లో సుడిగాలి వల్ల ఐదుగురు మృతి..

130 మందికి గాయాలుశుక్రవారం దక్షిణ బ్రెజిల్‌లోని ఒక పట్టణంలో కొన్ని ప్రాంతాలను సుడిగాలి తుడిచిపెట్టింది. ఈ సుడిగాలికి ఐదుగురు మృత్యువాతపడ్డారు. 130 మందికి గాయాలయ్యాయని అధికారులు తెలిపారు. పరానా రాష్ట్రంలోని రియో బోనిటో డో ఇగువాకు అనే మునిసిపాలిటీలో సంభవించిన సుడిగాలి వల్ల కార్లు బోల్తాపడ్డాయి. ఇళ్లు దెబ్బతిన్నాయి అని స్థానిక వాతావరణ శాఖ తెలిపింది. ఈ సుడిగాలికి ఐదుగురు మృతి చెందినట్లు నిర్ధారించినట్లు పరానా పౌర రక్షణ శాఖ ఓ ప్రకటనలో నివేదించింది. ఈ ఘటనలో 30 మందికి తీవ్రగాయాలయ్యాయని, వంద మందికి మాత్రం స్వల్పగాయాలయ్యాయని స్థానిక రెస్క్యూ ఏజెన్సీ తెలిపింది. 14 వేల జనాభా కలిగిన రియో బోనిటో డో ఇగువాకులో గంటకు 180 నుండి 250 కిలోమీటర్ల వేగం (గంటకు 110 155 మైళ్లు)తో వీచినట్లు పరానా పర్యావరణ వాతావరణ శాఖ తెలిపింది. ఈ విపరీతమైన గాలుల వల్ల చెట్లు కూలిపోయాయి. రాతి భవనాలకు కూడా నష్ట వాటిల్లిందని వాతావరణ శాఖ వెల్లడించింది. ఈ ఘటనపై పరానా గవర్నర్ రతినో జూనియర్ స్పందించారు. భద్రతా బలగాలు అప్రమత్తమై ఈ తీవ్ర తుఫానుల బారినపడిన నగరాలను పర్యవేక్షిస్తున్నాయని ఆయన సామాజిక మాధ్యమం ఎక్స్? పోస్టులో తెలిపారు. పరానాతోపాటు దక్షిణ రాష్ట్రాలైన శాంటా కాటరినా, రియో గ్రాండేడో సుల్‌లకు కూడా తుఫానులు సంభవించవచ్చని వాతావరణ శాఖ హెచ్చరించింది.

# పిల్లలకు సోషల్ మీడియా నిషేధం..

డెన్మార్క్ ప్రభుత్వం నిర్ణయండెన్మార్క్ ప్రభుత్వం 15 సంవత్సరాలలోపు పిల్లలకు సోషల్ మీడియాను నిషేధించింది. దీనికి సంబంధించిన నివేదికను ఆ దేశ డిజిటలైజేషన్ మంత్రిత్వ శాఖ శుక్రవారం విడుదల చేసింది. సోషల్ మీడియా పిల్లల మానసిక ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం పడుతుందని ఆందోళన వ్యక్తం చేసింది. నిద్రకు అంతరాయం కలుగుతుందని, ఏకాగ్రత కోల్పోతున్నారని తెలిపింది. ఆన్‌లైన్ మోసాలకు పిల్లలు బలైపోతున్నారని అధికారులు వెల్లడించారు.. డిజిటలైజేషన్ మంత్రి మీడియాతో మాట్లాడుతూ సోషల్ మీడియా పిల్లల బాల్యాన్ని, వారి సమయాన్ని, వారి ఆనందాన్ని దోచుకుంటోందని, దానికి తాము ముగింపు పలుకుతున్నామని ప్రకటించారు. ఆన్‌లైన్ ప్రపంచంలో హానికరమైన కంటెంట్, వాణిజ్య ప్రభావాలు తీవ్రమైపోయాయని, వాటి నుండి యువతను రక్షించడానికి ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుందని ఆయన తెలిపారు. ప్రభుత్వం విడుదల చేసిన కొత్త మార్గదర్శకాల్లో యుట్యూబ్, స్నాప్‌చాట్, ఇన్‌స్టాగ్రామ్, టిక్‌టాక్ వంటి దిగ్గజ సంస్థలపై నియంత్రణలు ఉన్నాయి. అయితే 13 సంవత్సరాలు దాటిన వారికి తల్లిదండ్రుల సమక్షంలో అనుమతించనున్నారు. అదీ పరిమిత కాలం వరకే. కొన్ని నెలల క్రితం ఆస్ట్రేలియా ఇటువంటి నిర్ణయాన్నే తీసుకుంది. యూరోపియన్ యూనియన్ దేశాల్లో సోషల్ మీడియాను వయోపరిమితి ఆధారంగా నియంత్రించిన మొదటి దేశంగా డెన్మార్క్ నిలిచింది. ఈ నిర్ణయంతో పిల్లల్లో మానసిక ఆరోగ్యం, వారి అభివృద్ధికి, విచ్చలవిడాగా పెరిగిపోతున్న సోషల్ మీడియా నియంత్రణకు దోహదపడుతుందని పలువురు భావిస్తున్నారు.

# కరేబియన్ సముద్రంలో కొనసాగుతున్న అమెరికా దాడులు

కరేబియన్ సముద్ర జలాల్లో అమెరికా వైమానికి దాడులను కొనసాగిస్తుంది. వెనుజులా సరిహద్దు సముద్ర తీర ప్రాంతంలో బోటుపై దాడి చేశామని అమెరికన్ రక్షణ కార్యదర్శి హెగ్సేత్ ప్రకటించారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ 17వ సారి అమెరికా వైమానిక దళాలు మాదకద్రవ్యాల అక్రమ రవాణా చేస్తున్న బోటుపై దాడి చేశాయని, దీనిలో ముగ్గురు మృతిచెందారని తెలిపారు. ఇప్పటివరకు జరిపిన దాడుల్లో 70 మంది మరణించారని, 18 నౌకలను ధ్వంసం చేశామని పేర్కొన్నారు..హెగెత్ ఈ దాడికి సంభందించిన వీడియోను ఆయన సోషల్ మీడియా ఖాతాలో పోస్ట్ చేశారు. దానిలో ట్రంప్ ఆదేశాలతో దాడులు చేశామని, అమెరికన్ ప్రజలపై విషప్రయోగం ఆగే వరకూ దాడులు కొనసాగుతాయన్నారు. తాజా దాడిలో ధ్వంసమైన బోటును ఉగ్రవాద సంస్థ (డిటిఒ) నడుపుతుందని, నార్కో ఉగ్రవాదులను అంతం చేస్తామంటూ రాసుకొచ్చారు. మరోవైపు అధ్యక్షుడు ట్రంప్ దాడులను సమర్ధించారు. అంతర్జాతీయ ఉగ్రవాద ముఠాలు వీటిని నడుపుతున్నాయ న్నారు. సైనిక చర్యను మాదకద్రవ్య వ్యాపారులతో సాయుధ సంఘర్షణగా అభివర్ణించారు. సెప్టెంబర్‌లో దాడులను ప్రారంభించిన అమెరికా కాంగ్రెస్ నుండి ఎటువంటి అనుమతి తీసుకోలేదు. గత నెలలో వెనుజులాలో రహస్య కార్యకలాపాలకు సిఐఎకి ట్రంప్ అనుమతించిన సంగతి తెలిసిందే. దీనిపై ఒక టీవి ఇంటర్వ్యూలో వెనుజులాలో ప్రభుత్వాన్ని మార్చాలనుకుంటున్నారా అన్న ప్రశ్నకు పొంతన లేని సమాధానం ఇచ్చారు.

# విద్యుత్ కేంద్రంలో కూలిన నిర్మాణం



దక్షిణ కొరియాలోని విద్యుత్ కేంద్రంలో ప్రమాదం జరిగింది.కూల్చివేసేందుకు యత్నిస్తుండగా భారీ ఉక్కు నిర్మాణం కూలిపోయింది. ఈ ప్రమాదంలో ముగ్గురు మరణించారని దక్షిణ కొరియా అగ్నిమాపక అధికారి కిమ్‌జంగ్-షిక్ శుక్రవారం తెలిపారు. మరో ఇద్దరు కార్మికులు శిథిలాల కింద చిక్కుకుని వుండవచ్చని, మరో ఇద్దరి ఆచూకీ తెలియలేదని అన్నారు. గురువారం మధ్యాహ్నం 196 అడుగుల (60 మీటర్ల) భారీ ఉక్కు నిర్మాణాన్ని కూల్చివేసే సమయంలో కూలిపోయింది. సహాయక చర్యలను వేగవంతం చేశామని అన్నారు. అయితే నిర్మాణం పూర్తిగా కూలిపోయే ప్రమాదం ఉన్నందున సహాయక చర్యలకు ఆటంకం ఏర్పడుతోందని కిమ్ చెప్పారు. కార్మికుల రక్షణకు అన్ని చర్యలు చేపట్టాలని దక్షిణ కొరియా అధ్యక్షుడు లీ జే మ్యుంగ్ ఆదేశించారు.

# పర్యావరణాన్ని కాపాడుకోకపోతే అనర్థమే



పర్యావరణాన్ని కాపాడుకునేలా చర్యలు తీసుకోకపోతే అనర్థమేనని ఐక్యరాజ్యసమితి (యుఎన్) సెక్రెటరీ జనరల్ ఆంటోనియో గుటెరస్ హెచ్చరించాలి. బ్రెజిల్‌లోని బెలెమ్‌లో ఐక్యరాజ్యసమితి వాతావరణ మార్పు సమావేశాలు గురువారం నుంచి శుక్రవారం వరకూ జరిగాయి. ప్లీనరీ సెషన్ ప్రారంభోత్సవానికి హాజరైన యుఎన్ చీఫ్ మాట్లాడుతూ.. వాతావరణ మార్పులను పట్టించుకో కపోవటంతో.. వేడి అనుహ్యంగా పెరుగుతుందని వివరించారు. ప్రపంచ దేశాల పాలకుల నిర్లక్ష్యం వల్ల వాతావరణంపై తీవ్ర ప్రభావం పడుతుందని వివరించారు. 2030 నాటికి ప్రపంచం 1.5 డిగ్రీల సెల్సియస్ వేడెక్కడం నిర్ణిత పరిమితిని దాటబోతోందని, కోలుకోలేని పరిణామాలతో తీవ్ర వేడి ఉండే ప్రమాదం పొంచి ఉందని శాస్త్రవేత్తలు నిర్ధారించారు. 'వాతావరణ వినాశనం నుంచి చాలా కార్పొరేషన్లు రికార్డు లాభాలను ఆర్జిస్తున్నాయి. లాబీయింగ్ కోసం బిలియన్ల కొద్దీ ఖర్చు చేయడం, ప్రజలను మోసం చేయడం, పురోగతిని అడ్డుకోవడమే' అని గుటెరస్ స్పష్టం చేశారు. అంతేకాదు 'పలు దేశాల నాయకులు ఈ స్థిర ప్రయోజనాలకు బందీలుగా ఉన్నారు.' అని కూడా చెప్పారు. శిలాజ ఇంధనాలకు సబ్సిడీ ఇవ్వడంలో దేశాలు ప్రతి సంవత్సరం సుమారు ట్రిలియను యుఎస్ డాలర్లను ఖర్చు చేస్తున్నాయి. అయితే నాయకులకు రెండు స్పష్టమైన ఎంపికలు ఉన్నాయని వివరించారు. అందులో 'మనం పర్యావరణ రక్షణకు నాయకత్వం వహించడాన్ని ఎంచుకోవచ్చు ? లేదా వినాశనానికి దారితీయవచ్చు.'అని గుటెరస్ అన్నారు.

# నేపాల్ యువతకు పీఎం సుశీల కార్కి కీలక పిలుపు



జెన్ జెడ్ ఆందోళనలతో నేపాల్‌లో రాజకీయ ఉద్రిక్తతలు తలెత్తిన విషయం తెలిసిందే. ఆ దేశ వ్యాప్తంగా సోషల్ మీడియాను సర్కార్ బ్యాన్ చేయడంతో ఆ దేశ యువత తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. వీధుల్లోకి వచ్చి భారీ నిరసన ప్రదర్శన చేపట్టారు. తక్షణమే సర్కార్ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. దీంతో పలురోజలుగా చేపట్టిన నిరసన ప్రదర్శనలు హింసకు దారి తీశాయి. ప్రభుత్వ ఆస్తులను ఆందోళనకారులు ధ్వంసం చేశారు. పరిస్థితులను శాంతింప చేయడానికి ప్రధాని పదవికీ కేపీ శర్మ ఓలి రాజీనామా చేశారు. ఆ తర్వాత ఆ దేశ సర్వోన్నతగా న్యాయమూర్తిగా విధులు నిర్వహించిన సుశీల కార్కి మధ్యంతర ప్రభుత్వానికి నాయకత్వం వహించారు. తాజాగా మధ్యంతర ప్రభుత్వ ప్రధాన మంత్రి సుశీల కార్కి.. నేపాల్ యువతకు కీలక పిలుపు ఇచ్చారు. రానున్న ఎన్నికలకు యువత సన్నద్ధం కావాలని, అందుకు అర్హత గల యువకులు ఓటు హక్కు కోసం దరఖాస్తు చేసుకోవాలని పిలుపునిచ్చారు. ప్రజాస్వామ్య పునర్ నిర్మాణంలో యువతది కీలక భాగస్వామ్యమన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థ ద్వారా యువత తమ కలలను సహకారం చేసుకోవచ్చునని తెలిపారు. వచ్చే ఏడాది మార్చిలో నేపాల్ వ్యాప్తంగా జనరల్ ఎలక్షన్స్ జరగనున్నాయి.

# ఢిల్లీలో ఎక్యూఐ 'వెరీ పూర్'.. శ్వాసకోశ సమస్యలతో ప్రజలు



న్యూఢిల్లీ: ఢిల్లీలో వాయు కాలుష్యం పెరుగుతూనే ఉంది. గాలి నాణ్యతలు మెరుగుపడడం లేదు. దీంతో ఆ రాష్ట్ర ప్రజలు శ్వాస తీసుకోవ డ ంలో ఇబ్బంది పడుతున్నారు. చిన్నారులు శ్వాసకోశ సమస్యలతో అనారోగ్యానికి గురవుతున్నారు. శనివారం కూడా ఢిల్లీలో పేలవంగానే గాలి నాణ్యతలు నమోదయ్యాయి. ఢిల్లీలో ఈరోజు ఉదయం ఎక్యూఐ (ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్) 355గా నమోదైంది. ఎక్యూఐ స్థాయిలను వెరీ పూర్ కేటగిరీలో కేంద్ర కాలుష్య నియంత్రణా మండలి వర్గీకరించింది.కాగా, ఢిల్లీలోని పలు ప్రాంతాల్లో.. ఆనంద్ విహార్‌లో ఏక్యూఐ 332గా, అలీపూర్ వద్ద 316, అశోక్ విహార్‌లో 332, ఇండియా గేట్ వద్ద 322గా, పాలెం ప్రాంతంలో 320, ధౌలా కువాన్‌లో 269, అశోక్ విహార్ ప్రాంతంలో 332, బవానాలో 366, బురారి క్రాసింగ్ వద్ద 345, ఛాందిని చౌక్ ప్రాంతంలో 354, ద్వారకా సెక్టార్-8లో 310, ఐటీఓ ప్రాంతంలో 337, జహంగీర్‌పురిలో 342, ముండ్కా ప్రాంతంలో 335, నరేలా వద్ద 335, ఓఖ్లా ఫేజ్-2లో 307, పట్పర్‌గంజ్ వద్ద 314, పంజాబీ బాగ్ 343, ఆర్‌కే పురంలో 321, రోహిణి ప్రాంతంలో 336, సోనియా విహార్ వద్ద 326గా ఏక్యూఐ వెరీ పూర్ కేటగిరీలో నమోదైంది. ఢిల్లీలో కాలుష్య స్థాయిలు తీవ్రస్థాయిలో ఉండటంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నా.. ప్రభుత్వం చర్యలు తీసుకోవడం లేదని ఢిల్లీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# డయాబెటిస్, ఒబెసిటీ ఉంటే అమెరికా వీసా కష్టమే!




అధికారంలోకి వచ్చిన నాటి నుంచి వలసదారులపై కఠిన నిబంధనలతో ట్రంప్ బెంబేలెత్తిస్తున్నారు. హెచ్1 బి వీసా, గ్రీన్‌కార్డులపై ఆంక్షలు పెట్టిన అమెరికా అధ్యక్షుడు తాజాగా మరో షాక్ ఇచ్చేలా మార్గదర్శకాలు జారీ చేసినట్లు సమాచారం. సమాజంలోని ప్రజల జీవనశైలి మారటంతో డయాబెటిస్, ఒబెసిటీ బారిన పడుతున్నారని వైద్య నిపుణులు పేర్కొంటున్నారు. ఇలాంటి వ్యాధులున్న వారి వీసాలను తిరస్కరించేలా కొత్త నిబంధనలను రూపొందించారు. ఈ మేరకు అమెరికా ఎంబసీలు, కాన్సులర్ కార్యాలయాలకు యుఎస్ విదేశాంగ శాఖ తాజాగా మార్గదర్శకాలు జారీ చేసినట్లు అంతర్జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి. సాధారణంగా అమెరికా వీసా కోసం దరఖాస్తు చేసుకునే వారి ఆరోగ్య స్థితిని ఇమ్మిగ్రేషన్ అధికారులు పరిశీలిస్తారు. టిబి వంటి అంటువ్యాధులు ఉన్నాయో లేదో స్క్రీనింగ్ చేస్తారు. అయితే ఈ నిబంధనలను తాజాగా సవరించారు. మరిన్ని వ్యాధులను ఈ జాబితాలో చేరుస్తూ మార్గదర్శకాలు రూపొందించారు. అంటే.. ఇకపై వీసా కోసం దరఖాస్తు చేసుకున్న వలసదారుల మెడికల్ హిస్టరీపై అధికారులు మరింత నిఘా పెట్టనున్నారు. వారు దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్నారా? వారిని అమెరికాలోకి అనుమతిస్తే ప్రభుత్వ ఖజానాపై అదనపు భారం పడనుందా? అనే అంశాలను పరిగణనలోకి తీసుకుని వీసా జారీపై నిర్ణయం తీసుకోనున్నట్లు తెలుస్తోంది. ప్రభుత్వ వనరులపై అదనపు భారం పడే అవకాశమున్న దరఖాస్తుదారులను అమెరికాలోకి రానివ్వకుండా వీసాను తిరస్కరించేలా నిబంధనలను కఠినతరం చేసినట్లు సమాచారం. అంతేకాదు.. ఒకవేళ వలసదారులు అమెరికా ప్రభుత్వ సాయం లేకుండా వైద్య చికిత్సలను సొంతంగా భరించగలరా లేదా? అన్నది కూడా నిర్ధారించుకోవాలని వీసా అధికారులను ఆదేశించారు. ఇక, కుటుంబసభ్యుల ఆరోగ్యాన్ని కూడా పరిశీలించాలని స్పష్టం చేశారు.

అయితే, ఈ వార్తలపై అమెరికా విదేశాంగ శాఖ స్పందించలేదు. దీంతో ఈ రూల్స్ అమల్లోకి వచ్చాయా లేదా అన్న దానిపై స్పష్టత లేదు. ఇప్పటికే వలసదారులకు సంబంధించి అమెరికా యంత్రాంగం కఠిన విధానాలను అమలు చేస్తోన్న సంగతి తెలిసిందే. విదేశీ విద్యార్థులు, ఎక్స్ఛేంజీ విజిటర్ల 'డ్యూరేషన్ ఆఫ్ స్టే'పై పరిమితి విధించడం, హెచ్-1బి వీసాపై వార్షిక రుసుమును లక్ష డాలర్లకు పెంచుతూ తీసుకున్న నిర్ణయాలు వలసదారులను ఆందోళనకు గురిచేశాయి.

# మాలిలో ఐదుగురు భారతీయుల కిడ్నాప్..

పశ్చిమ ఆఫ్రికాదేశమైన మాలిలో దారుణం చోటుచేసుకుంది. ఐదుగురు భారతీయ పౌరులను గుర్తుతెలియని దుండగులు కిడ్నాప్ చేశారు. పశ్చిమ మాలిలోని కోబ్రి పట్టణ సమీపంలో గురువారం ఈ ఘటన జరిగినట్లు అక్కడి భద్రతా వర్గాలు శుక్రవారం వెల్లడించాయి. బాధితులు పనిచేస్తున్న కంపెనీ కూడా ఈ విషయాన్ని ధ్రువీకరించింది.వివరాల్లోకి వెళితే.. బాధితులు ఓ విద్యుదీకరణ ప్రాజెక్టులో కార్మికులుగా పనిచేస్తున్నారు. గురువారం ఆయుధాలతో వచ్చిన కొందరు దుండగులు వారిని బలవంతంగా అపహరించుకుపోయారు. ఈ ఘటనతో అప్రమత్తమైన యాజమాన్యం, కంపెనీలో పని చేస్తున్న మిగతా భారతీయులను ముందుజాగ్రత్త చర్యగా రాజధాని బమాకోకు సురక్షితంగా తరలించినట్లు కంపెనీ ప్రతినిధి ఒకరు తెలిపారు. ప్రస్తుతం మాలి సైనిక పాలనలో ఉంది. దేశంలో అల్-ఖైదా, ఇస్లామిక్ స్టేట్ వంటి ఉగ్రవాద సంస్థల కార్యకలాపాలు, నేర ముఠాల దాడులు తీవ్రంగా పెరిగిపోయాయి. దీంతో దేశంలో భద్రతా పరిస్థితి క్షీణించింది. విదేశీయులను లక్ష్యంగా చేసుకుని కిడ్నాప్‌లకు పాల్పడటం ఇక్కడ సాధారణంగా మారిపోయింది. ఇప్పటివరకు ఈ కిడ్నాప్‌కు ఏ సంస్థ బాధ్యత వహించలేదు. కాగా, సెప్టెంబర్‌లో అల్-ఖైదా అనుబంధ సంస్థ జేఎన్ఐఎం ఇద్దరు యూఏఈ, ఒక ఇరాన్ జాతీయులను కిడ్నాప్ చేసింది. చర్చల అనంతరం సుమారు 50 మిలియన్ డాలర్ల భారీ విమోచన క్రయం చెల్లించి గతవారమేవారిని విడిపించారు. తాజాకిడ్నాప్ కూడా డబ్బు కోసమే జరిగి ఉండవచ్చని అనుమానాలున్నాయి.

# భాగల్పూర్ ప్రాజెక్టు అదానీకి అప్పగింతతో బీహార్‌కు రూ. 62 వేల కోట్ల నష్టం




న్యూఢిల్లీ: బీహార్ భాగల్పూర్ జిల్లాలోని థర్మల్ విద్యుత్ ప్రాజెక్టును ఎన్‌డిఎ ప్రభుత్వం అదానీ గ్రూప్‌నకు అప్పగించడంతో ఆ రాష్ట్ర ఖజానాకు రూ.62 వేల కోట్ల నష్టం వాటిల్లిందని కేంద్ర మాజీ మంత్రి, బిజెపి సీనియర్ నాయకుడు ఆర్‌కె సింగ్ విమర్శించారు. తాను కేంద్ర విద్యుత్ శాఖ మంత్రిగా ఉన్న సమయంలో ఈ ప్రాజెక్టుకు మూలధన వ్యయాన్ని రూ.24,900 కోట్లుగా అంచనా వేశారని, కానీ నితీష్‌కుమార్ ప్రభుత్వం అదానీకి రూ.15 కోట్ల మూల ధన వ్యయానికే మంజూరు చేసిందని తెలిపారు. తక్కువ మూల ధన వ్యయం కారణంగా విద్యుత్ యూనిట్‌కు దాదాపు రూ.2.72 ఖర్చవుతుందని, కానీ రాష్ట్ర ప్రభుత్వం యూనిట్‌కు రూ.4.16 చెల్లించడానికి అంగీకరించిందని సింగ్ తెలిపారు. దీని ఫలితంగా ఏడాదికి రాష్ట్ర ఖజానాపై సుమారు రూ.2,500 కోట్ల అదనపు భారం పడుతుందని, 25 ఏళ్ల కాంట్రాక్టు కాబట్టి దాదాపు రూ.62 వేల కోట్ల నష్టాన్ని ఖజానా భరించాల్సి వస్తోందని ఆర్‌కె సింగ్ వివరించారు. ఈ విషయాన్ని రాష్ట్ర ప్రభుత్వానికి తెలిపానని, కానీ ఎలాంటి స్పందన లేదని చెప్పారు. ఏడేళ్ల పాటు కేంద్ర విద్యుత్ మంత్రిగా తనకున్న అనుభవంతో ఈ ప్రాజెక్టుపై సమీక్ష అవసరమని కచ్చితంగా చెప్పగలనని తెలిపారు. ఈ వివరాలన్నీ ఇటీవలే తాను తెలుసుకున్నానని, కాబట్టే ఇప్పుడే చెబుతున్నానని సింగ్ చెప్పారు. ఇంధన రంగ నిపుణులతో సంప్రదించిన తరువాతే ఈ అంశాన్ని లేవనెత్తుతున్నానని తెలిపారు.

# రాజ్యాంగంపై బిజెపి, ఇసి దాడి



న్యూఢిల్లీ: రాజ్యాంగంపై ఎన్నికల సంఘం, బిజెపి కలిసి దాడి చేస్తున్నాయని లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ విమర్శించారు. దేశంలో ఎన్నికలను కమలం పార్టీ దొంగతనం చేస్తోందని, ఓట్లు చోరీ చేయడంతోనే నరేంద్ర మోడీ ప్రధాని అయ్యారని అన్నారు. శుక్రవారం నాడిక్కడ ఆయన మీడియాతో మాట్లాడారు. బిజెపి ఎన్నికలను ఎలా దొంగిలిస్తుందనే విషయాన్ని దేశ యువతకు, ప్రజలకు కాంగ్రెస్ పార్టీ ఆధారాలతో చూపిస్తుందని అన్నారు. ఓట్ల చోరీపై ఇప్పటి వరకు బిజెపి, ఇసి స్పందించలేదని విమర్శించారు. ఓట్ల చోరీపై తమ దగ్గర చాలా సమాచారం ఉందని తెలిపారు. హర్యానాలో హోల్‌సేల్‌గా ఓట్ల చోరీ జరిగిందన్నారు. బీహార్‌లోనూ ఇదే పునరావృతం కాబోతోందని చెప్పారు. మధ్యప్రదేశ్, చత్తీస్‌గఢ్, హర్యానా, గుజరాత్‌లోనూ ఇదే జరిగిందని వివరించారు. ఓట్ల చోరీపై బిజెపి ఆత్మరక్షణలో పడిందే తప్ప వ్యతిరేకించట్లేదని చెప్పారు. ఓట్ల దొంగతనం వెలికితీసే ప్రక్రియ కొనసాగుతోందన్నారు. తమ వద్ద చాలా సమాచారం ఉందని, తాము ఈ ప్రక్రియను కొనసాగిస్తామని తెలిపారు. బీహార్‌లోని బంకాలో జరిగిన ఎన్నికల ర్యాలీలో రాహుల్‌గాంధీ మాట్లాడుతూ.. ఢిల్లీలో తమ ఓటు హక్కును వినియోగించుకున్న బిజెపి నాయకులు బీహార్ అసెంబ్లీ ఎన్నికల మొదటి దశలో కూడా ఓటు వేశారని విమర్శించారు. 'హర్యానాలోని రెండు కోట్ల మంది ఓటర్లలో 29 లక్షల మంది నకిలీ ఓటర్లు ఉన్నారు. మధ్యప్రదేశ్, చత్తీస్‌గఢ్, హర్యానాల్లో బిజెపి 'ఓటు చోరీ'లో మునిగిపోయింది. ఇప్పుడు వారు బీహార్‌లోనూ దానిని పునరావృతం చేయడానికి ప్రయత్నిస్తున్నారు' అని అన్నారు.'ప్రధాన సమస్యల నుండి దృష్టి మళ్లించడానికి' సోషల్ మీడియా రీల్స్ చేయడానికి యువతను ఎన్‌డిఎ ప్రభుత్వం ప్రోత్సహిస్తోందని విమర్శించారు. 'రీల్స్ 21వ శతాబ్దపు వ్యసనం' అని ఆయన అన్నారు.

# ఎస్ఐఆర్‌పై 11న అత్యవసర విచారణ



న్యూఢిల్లీ: బీహార్‌లో ప్రారంభించిన తొలిదశ, దేశవ్యాప్తంగా ప్రారంభమైన రెండో దశ ఓటర్ల జాబితాల ప్రత్యేక సమగ్ర పరిశీలన (ఎస్ఐఆర్)లపై ఈ నెల 11న విచారణ జరుపుతామని, పిటిషనర్ల వాదనలను వింటామని సుప్రీంకోర్టు శుక్రవారం తెలిపింది. జూన్ 24న బీహార్ శాసనసభ ఎన్నికలకు ముందు ప్రారంభించిన, తమిళనాడు, పశ్చిమ బెంగాల్, కేరళ, పుదుచ్చేరి సహా 12 రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలలో 51 కోట్ల మంది ఓటర్లకు సంబంధించి ఈ నెలలో ప్రారంభమైన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) అమలు చట్టబద్ధతపై వివరణాత్మక వాదనలపై విచారణ అత్యవసరమని నిర్ణయించింది. న్యాయమూర్తులు సూర్యకాంత్, జారుమాల్యా బాగ్చీలతో కూడిన ధర్మాసనం న్యాయవాదులు ప్రశాంత్ భూషణ్, నేహా రాఠీ మౌఖికంగా ప్రస్తావించిన తర్వాత ఈ మేరకు నిర్ణయం తీసుకుంది. ఈ నెల 4న ఎస్ఐఆర్ కేసు జాబితా చేయబడినప్పటికీ, రాజ్యాంగ ధర్మాసనంలోని ఇద్దరు న్యాయమూర్తులు మరో కేసును విచారించాల్సి ఉండటంతో హాజరు కాలేకపోయారు.

ప్రుదయం

ఆదివారం, నవంబర్ 09, 2025

## సంపాదకీయం

# వినియోగదారుల హక్కుల ఆవశ్యకత

1987లో ఇండియన్ లీగల్ అథారిటీస్ యాక్ట్ అమలులోకి వచ్చిన రోజు జ్ఞాపకార్థం, ప్రతి సంవత్సరం నవంబర్ 9వ తేదీన భారతదేశం అంతటా జాతీయ న్యాయ సేవల దినోత్సవం జరుపుకుంటారు. 1995లో భారతదేశంలో తొలిసారిగా జాతీయ న్యాయ సేవల దినోత్సవాన్ని జరుపుకున్నారు. భారత సర్వోన్నత న్యాయస్థానం ఈ వేడుక దినోత్సవాన్ని ప్రారంభించింది. సమాజంలోని బలహీన వర్గాలకు ఉచిత న్యాయ సేవలను అందించడానికి నేషనల్ లీగల్ సర్వీసెస్ అథారిటీ ఏర్పాటు చేయబడింది. చట్టపరమైన అవగాహనను వ్యాప్తి చేయడం, నేర బాధితులకు పరిహారం అందించడం, లోక్ అదాలత్‌లను నిర్వహించడం దీని ఇతర లక్ష్యాలు. ఇది ప్రత్యామ్నాయ వివాద పరిష్కారం విధానాల ద్వారా వివాదాల పరిష్కారాన్ని ప్రోత్సహించడంపై కూడా దృష్టి సారిస్తుంది. సమాజంలో ప్రతి వ్యక్తి వినియోగదారుడే. ప్రతిరోజు ఎన్నో వస్తువులు కొంటాం, సేవలు పొందుతుంటాం. మనం పొందేవన్ని మేలుచేసేవిగా వుండాలి. మేలుచేసేవి పొందడం ప్రతి ఒక్కరి హక్కు. అందుకుగాను ప్రభుత్వం వినియోగదారులకు రక్షణను కల్పిస్తుంది. వినియోగదారుల వివాదాల పరిష్కార కేంద్రాలు. జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయి వినియోగదారుల రక్షణ మండళ్ళు. జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయి సలహా సంఘాలు. వినియోగదారుల సంరక్షణ కేంద్రాలు తదితర వేదికలు వినియోగ దారునికి విన్నవించు కోవడానికి అందుబాటులో ఉన్నాయి. వినియోగ దారుల రక్షణ మానవ ప్రాణాలకు, ఆస్తికి ప్రమాద కారక వస్తువులు, సేవల నుంచి రక్షణ పొందే హక్కు... అవసరాలు తీర్చడమే కాకుండా, దీర్ఘకాలం మన్నే వస్తువులు, సేవలను పొందాలి. సమాచారం పొందే హక్కు...అవాంఛిత వ్యాపార కార్యకలాపాల నుంచి వినియోగ దారులకు రక్షణ కల్పించేందుకు వస్తు నాణ్యత, బరువు, స్వచ్ఛత, పుష్టి, ప్రమాణం గురించి తెలియ జేయాలి. నాణ్యమైన సేవలు పొందే సమాచారాన్ని తెలుసుకునే హక్కు ఉంది. వస్తువులను, సేవలను ఎంపిక చేసుకునే హక్కు...వివిధ రకాల వస్తువులు, సేవలు పొందేటప్పుడు వాటి మధ్య రేటు తెలుసు కోవడం మంచిది. సముచిత రేటులో నాణ్యత, సేవలు పొందడం. ప్రాతినిధ్యం వహించే హక్కు...వినియోగ దారుల ఆసక్తిని, వారి అవసరాలను సరైన వేదికలు, ఫోరంలలో వినిపించడం. వినియోగ దారుల సంక్షేమార్థం ఏర్పాటు చేసిన వివిధ వేదికలలో ప్రాతినిధ్యం వహించడం. వినియోగ దారుల ఫోరంలో విజ్ఞప్తి చేయడం ద్వారా సేవాలోపాలు, వస్తు లోపాల నుండి పరిహారం పొందే హక్కు... వినియోగ దారులు మోసానికి గురయినప్పుడు ఫోరంలో కేసులు వేసి, తగిన పరిహారాన్ని పొందడం. వినియోగ దారుల విద్య హక్కు... వినియోగ దారులు నిరంతరం తమ హక్కులను తెలుసుకుంటూ, తమ జ్ఞానాన్ని పెంచు కోవడం, నైపుణ్యాలను పెంపొందించు కోవడం ఎంతో అవసరం. గ్రామీణ ప్రాంతాలలో వినియోగ దారులు హక్కుల పట్ల అవగాహన లేక ఎంతో మోసపోతున్నారు. నూతన వ్యాపారాభివృద్ధి సంస్కరణల వల్ల ప్రస్తుతం ప్రపంచ వ్యాప్తంగా ఆన్‌లైన్‌లో, ఈ-కామర్స్, టెలిషాపింగ్ విధానంలో వస్తువుల్ని కొనుగోలు చేస్తున్నారు. ప్రజలను మోసగించే సైబర్ నేరాలు దీని వల్ల చోటుచేసు కుంటున్నాయి. వినియోగ దారులను తప్పుడు ప్రకటనలు, సందేశాలతో మోసగించడం పెరిగి పోతున్నది. దీంతో వినియోగ దారుల హక్కుల రక్షణ కోసం కొత్త చట్టాల ఆవశ్యకత ఏర్పడింది. 1986నాటి చట్టం స్థానంలో 2019లో మరో చట్టాన్ని రూపొందించారు. అది ఈ 2020 సంవత్సరంలో అమలులోకి వచ్చింది. వాణిజ్య వ్యాపారాల్లో, ప్రభుత్వ యంత్రాంగంలో, సేవా సంస్థల్లో పనిచేసే వారు నిర్లక్ష్యంగా, మోస పూరితంగా వ్యవహరించి నప్పుడు కఠిన చర్యలు తీసుకునేందుకు ప్రపంచం లోని చట్టాలన్నింటి కన్నా మెరుగ్గా భారత దేశంలో తొలిసారి 1986లో వినియోగ దారుల హక్కుల పరిరక్షణ చట్టాన్ని రూపొందించారు. తక్కువ సమయంలో, అతి తక్కువ రుసుముతో, దళారుల ప్రమేయం లేకుండా జిల్లా, రాష్ట్ర, జాతీయ వినియోగదారుల ఫోరాల్ని, కమిషన్లను ఆశ్రయించి వ్యక్తిగతంగా సత్వర న్యాయం పొందే సౌలభ్యం దీని ద్వారా లభించింది. ఇప్పుడు సైబర్ నేరాల కారణంగా దాని స్థానంలో కొత్త చట్టాన్ని తెచ్చారు. ఈ నూతన చట్టాన్ని 2020 జూలై 20 నుంచి దేశవ్యాప్తంగా అమలు పరుస్తున్నారు. వినియోగ దారులకు తక్కువ ఖర్చులో, ఇబ్బందులకు తావు లేని రీతిలో, శీఘ్రంగా ఫిర్యాదులను పరిష్కరించే వెసులుబాటు కల్పించాలనే సంకల్పంతో దేశ వ్యాప్తంగా వేరు వేరు స్థాయిలలో వినియోగదారు వేదికలను నెలకొల్పడం జరిగింది. వినియోగదారు రక్షణ చట్టంలోని 9వ సెక్షన్ మూడు అంచెల వివాద పరిష్కార సంస్థల ఏర్పాటుకు మార్గం సుగమం చేసింది. (ఎ) కేంద్ర ప్రభుత్వం నోటిఫికేషన్ ద్వారా ఏర్పాటు చేసే జాతీయ వినియోగదారు వివాదాల పరిష్కార సంఘం. ఈ కోర్టునే జాతీయ సంఘంగా వ్యవహరిస్తారు. (బి). కేంద్ర ప్రభుత్వం ముందస్తు అనుమతితో రాష్ట్ర ప్రభుత్వం ఒక నోటిఫికేషన్ ద్వారా ఏర్పాటు చేసే రాష్ట్ర వినియోగదారు పరిష్కార సంఘం. ఈ కోర్టునే రాష్ట్ర సంఘంగా కూడా వ్యవహరిస్తారు. (సి). రాష్ట్ర ప్రభుత్వం ఒక నోటిఫికేషన్ ద్వారా ఆ రాష్ట్రంలోని ప్రతి జిల్లాలోనూ ఏర్పాటు చేసే వినియోగదారు వివాదాల పరిష్కార వేదిక. ఈ కోర్టునే డిస్ట్రిక్ట్ ఫోరమ్ గా కూడా వ్యవహరిస్తారు. ఈ ఏజెన్సీలన్నీ వాటి స్వభావం, అధికారాల పరంగా క్వాసీ- జ్యుడీషియల్ యంత్రాంగంగా పని చేస్తాయి. జాతీయ స్థాయిలో సెంట్రల్ కన్స్యూమర్ అథారిటీ అనే ప్రత్యేక వ్యవస్థను రూపొందించి తగిన విచారణాధికారాలు, విచక్షణాధికారాలు కల్పించారు. ఇందులో డైరెక్టర్ జనరల్ స్థాయి అధికారితో కూడిన కమిటీ ఉంటుంది. నేరాలకు పాల్పడినట్లు నిరూపితమైన వ్యక్తులపై, సంస్థలపై అవసరమైన చర్యలు తీసుకుంటారు. నూతన చట్టం ప్రకారం.. అరెస్టులు చేయించే అధికారం, మూడు సంవత్సరాల వరకు జైలు శిక్షను, పది లక్షల రూపాయల వరకూ జరిమానాను విధించే అధికారం సెంట్రల్ అథారిటీకి ఉంటుంది. జిల్లా కమిషన్లు ఇచ్చిన తీర్పులపై ఉన్నత రాష్ట్రస్థాయి కమిషన్‌ను ఆశ్రయించేందుకు వ్యతిరేక పార్టీ కనీసం యాభైశాతం లేదా రూ.25 వేలు రాష్ట్ర కమిషన్‌లో డిపాజిట్ చేయాల్సి ఉంటుంది. గతంలో ఉన్న 30 రోజులకు బదులుగా 45 రోజులుగా కాలవ్యవధిని నిర్ణయించారు. రాష్ట్ర కమిషన్‌లో ప్రెసిడెంట్‌తో పాటు విధిగా నలుగురు సభ్యులుండాలి. రెండు బెంచీలు నిర్వహించి వినియోగ దారులకు సత్వర న్యాయం అందించేందుకు కృషిచేయాలి. ఈ మేరకు రాష్ట్రాలను కేంద్రం ఆదేశించింది. భవిష్యత్తులో జిల్లా, రాష్ట్ర, జాతీయస్థాయిలో అధ్యక్షులు, సభ్యుల నియామకం కాలాన్ని ఐదేండ్లకు బదులు నాలుగేండ్లకు కుదించారు. గరిష్ఠ వయస్సు 65 ఏండ్లుగా నిర్ణయించారు. రాష్ట్ర లీగల్ సెల్ అథారిటీ ఆధ్వర్యంలో వినియోగ దారుల హక్కుల పరిరక్షణ గురించి విస్తృతంగా ప్రచారం చేయాలి. నూతన వినియోగ దారుల హక్కుల పరిరక్షణ చట్టంపై సమగ్ర అవగాహన కల్పించేందుకు పాఠశాలల్లో, కళాశాల, విశ్వ విద్యాలయాల్లో పాఠ్య పుస్తకాల్లో, పాఠ్యాంశాల్లో వినియోగ దారుల విద్య, చట్టం ప్రాధాన్యం, అమలుపై గురించి తెలియ జేయాలి.

# బహువిధ ప్రయోజితాలు... కార్తీక వనభోజనాలు

కార్తీకం భారతీయ సంస్కృతిలో ప్రత్యేక స్థానం కలిగిన పవిత్రమైన మాసం. దీపారాధన, పూజలు, వ్రతాలు, నదీ స్నానాలు, ఉపవాసాలు ఈ నెలకు ప్రత్యేకతను చాటిచెప్పే అంశాలు. ఈ పవిత్ర నెలలో వన భోజనాల ఆచారం అనేక శతాబ్దాల నుండి కొనసాగుతున్నది. వన భోజనాలు అంటే ప్రకృతితో మమేకమై, కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులు, విద్యా సంస్థలు, కలిసి భోజనం చేయడం. ఈ ఆచారంలో సామూహికత, ఆహ్లాద కరమైన అనుభవం, ప్రకృతి ప్రేమ ప్రధానంగా కనిపిస్తాయి. వనభోజనాల ప్రసక్తి అనేక ధార్మిక గ్రంథాల్లో ఉంది. 'కార్తిక పురాణం'లో కార్తిక పౌర్ణమి నాడు నైమి శారణ్యంలో మునులందరూ సూత మహర్షి ఆధ్వర్యంలో వన భోజనాలు ఏర్పాటు చేసుకు న్నట్లు పేర్కొన బడింది. వన భోజనాలకు ఆధ్యాత్మికతతో పాటు ఆరోగ్య పరంగా కూడా ప్రాధాన్యం ఉంది. కార్తీక మాసంలో వనానికి వెళ్లడం వలన మనిషి ప్రకృతితో సమీపంగా గడపడం, సహజ వాతావరణంలో మానసిక ప్రశాంతతను పొందడం జరుగుతుంది. ఆధ్యాత్మిక దృక్పథం: ప్రకృతిని దేవతల రూపంగా భావించే భారతీయ సాంప్రదాయంలో, కార్తీక మాసంలో వన భోజనాలు ఆధ్యాత్మిక అనుభూతిని కలిగిస్తాయి. ఆరోగ్యానికి ప్రయోజనం: ఆహ్లాదకరమైన వాతావరణంలో నిండి ఉన్న స్వచ్ఛమైన గాలి, పౌష్టికా హారం ఆరోగ్యానికి ఉపకరిస్తాయి. సామూహికత పెంపొందించడం: కుటుంబ సభ్యులు, స్నేహితులతో కలిసి గడపడం బంధాలను బలపరుస్తుంది. ఆచారాలు: వనభోజనాల్లో అనుసరించే ముఖ్యమైన ఆచారాలు ఈ విధంగా ఉంటాయి: ప్రకృతిని ఆరాధించడం: ప్రకృతిని దైవ స్వరూపంగా భావించి పూజలు చేయడం. చెట్ల క్రింద దీపాలు వెలిగించడం, మరియు వనంలో పూజలు నిర్వహించడం సాధారణ ఆచారం. దీపారాధన: వనాల్లో దీపాలను వెలిగించి ఆరాధించడం కార్తీక మాసంలో ప్రత్యేక సంప్రదాయం. దీపారాధన ప్రకృతికి కృతజ్ఞతగా భావించ బడుతుంది. పౌష్టికాహార భోజనం: పులిహోర, పెసరపప్పు చారు, పచ్చడి వంటి సంప్రదాయ భారతీయ వంటకాలు వనభోజనాల్లో ప్రాముఖ్యం పొందుతాయి. ఈ వంటకాలతో పాటు తాజా పండ్లు, ఆకు కూరలు వంటి ప్రకృతి దత్త ఆహార పదార్థాలు కూడా వాడతారు. వన భోజనాల లక్షణాలు... ప్రకృతి సౌందర్యం: వన భోజనాలు ప్రకృతి గర్భంలో గడిపే ఒక అరుదైన అవకాశంగా మారతాయి. పచ్చని చెట్లు, పువ్వుల సువాసన, స్వచ్ఛమైన గాలి మానసిక ప్రశాంతతను కలిగిస్తాయి. ఆహ్లాదకరమైన అనుభవం: కుటుంబం, స్నేహితులతో కలిసి హాస్యంతో, చర్చలతో గడపడం ఈ ఉత్సవం ప్రత్యేకత.




పర్యావరణ చైతన్యం: ఈ ఆచారం ద్వారా ప్రకృతిని కాపాడు కోవడం, చెట్ల ప్రాముఖ్యతను యువతకు తెలియ జేయడం వంటి సందేశాలు అందిస్తాయి. సామాజిక ప్రాముఖ్యత...వనభోజనాలు వ్యక్తిగత సంబంధాలను బలపరచడంలో కీలక పాత్ర పోషిస్తాయి. ఇవి నేటి సమాజంలో జీవనశైలిలో కుటుంబ సమావేశాల పునరుజ్జీవనానికి దోహదం చేస్తాయి. బంధుత్వాల బలపరిచే పండుగ: వనభోజనాలు కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులు అందరినీ ఒకచోట చేర్చి ఆనందాన్ని పంచే పండుగ. ఇది వ్యక్తిగత సంబంధాలను బలపరచడంలో సహాయ పడుతుంది. సామాజిక ఐక్యత: వనభోజనాల ద్వారా సమాజంలోని అన్ని వర్గాల ప్రజలు కలిసి వస్తారు. సామూహిక సమావేశాలు సమాజం మధ్య ఐక్యతను పెంపొందిస్తాయి. సంస్కృతీ ప్రాధాన్యం: వన భోజనాల ద్వారా పాత సంప్రదాయాలను రీత్యా కొనసాగించి, కొత్త తరం వారికి ఈ సంప్రదాయాల విలువను నేర్పుతాం. నేటి కాలంలో వన భోజనాలు: ఆధునిక జీవనశైలిలో వన భోజనాల వంటి సంప్రదాయాలు క్రమంగా తగ్గుముఖం పడు తున్నాయి. అయితే కార్తీక మాసంలో వనాల్లో భోజనం చేయడం ద్వారా మనం ప్రకృతి ప్రేమను ప్రదర్శించడమే కాకుండా, కుటుంబ సమైక్యతను ప్రోత్సహిస్తాం. కార్తీక వనభోజనాలు మన జీవితంలో సామాజిక, ఆధ్యాత్మిక, పర్యావరణ ప్రాధాన్యాన్ని తెలియజేసే అద్భుత ఆచారం. ఈ పండుగల ద్వారా మనం ప్రకృతిని కాపాడుకోవడమే కాకుండా, కుటుంబ సౌహార్దాన్ని పెంపొందించ వచ్చు. ఈ సంప్రదాయాన్ని రాబోయే తరాలకు అందించడంలో మన అందరి బాధ్యత ఉంటుంది.



రామ కిష్టయ్య సంగన భట్ల...

# మానవాత్మను మేల్కొలిపిన తత్వజ్యోతి



భారత ఉపఖండ చరిత్రలో ఆలోచనలకు, ఆత్మ గౌరవానికి, ఆధ్యాత్మిక జ్ఞానానికి ప్రతీక అయిన మహానుభావుడు డాక్టర్ మొహమ్మద్ ఇక్బాల్ జన్మించినరోజు. ఆయనను కేవలం కవిగా మాత్రమే కాదు, ఒక తత్వజ్ఞాని, ఆలోచనా పరుడు, మానవతా విలువలు కలిగిన సంస్కర్తగా స్మరించుకోవాలి. ఆయన కవిత్వం మతాల సరిహద్దులు దాటి, మనిషి అంతరంగాన్ని మేల్కొలిపిన అరుదైన శక్తిగా నిలిచింది. 1877 నవంబర్ 9న సియాల్ కోట్‌లో జన్మించిన ఇక్బాల్ తన విద్యను లాహోర్, కేంబ్రిడ్జ్, మ్యూనిక్ విశ్వవిద్యాలయాలలో కొనసాగించారు. ఆయనలో కవి హృదయం, తత్వవేత్త మేధస్సు సమానంగా కలిసాయి. ప్రాక్ పశ్చిమ తత్వాలను అధ్యయనం చేసిన ఆయనకు ఆత్మాభిమానమనే విలువ అత్యంత ప్రీతిపాత్రం. ఇక్బాల్ భావజాలం 'ఖుదీ' (ఆత్మ గౌరవం, స్వయంచేతన) అనే సిద్ధాంతం చుట్టూ తిరుగుతుంది. ఆయన చెప్పిన 'ఖుదీ కో కర్ బులంద్ ఇత్నా ' అనే పంక్తి ఇప్పటికీ మానవ ఆత్మబలానికి, విశ్వాసానికి చిహ్నంగా నిలిచింది. ఇక్బాల్ కవిత్వం కేవలం పదాల సమాహారం కాదు, అది మానవాళి ఆత్మను మేల్కొలిపే పిలుపు. 'సారే జహాఁ సే అచ్ఛా హిందూస్తాన్ హమారా' అనే కవిత ఆయనకు భారతీయత పట్ల ఉన్న ఆత్మీయతకు నిదర్శనం. అదే సమయంలో ఆయన ఉర్దూ కవిత్వం తాత్విక దిశగా పయనించింది. మతం, విజ్ఞానం, న్యాయం, సమానత్వం, ఆత్మవికాసం అనే అంశాల చుట్టూ పరిభ్రమించింది. ఇక్బాల్ దృష్టిలో ఇస్లాం కేవలం ఆచార సంప్రదాయాల సమాహారం కాదు, అది న్యాయం, ధర్మం, చైతన్యానికి మార్గదర్శి. ఆయన రాసిన 'తులూయె ఇస్లాం', 'బాంగె దరా', 'అస్రారె ఖుదీ' వంటి రచనలు వ్యక్తి శక్తిని, మానవ విలువలను ప్రతిఫలించాయి. ఇక్బాల్ తత్వంలో విద్యకు ఒక కేంద్ర స్థానం ఉంది. ఆయన అభిప్రాయం ప్రకారం జాతి పునరుజ్జీవనం కలంద్వారా మాత్రమే సాధ్యమవుతుంది. విద్యతోనే ముస్లింలు తమ కోల్పోయిన గౌరవాన్ని తిరిగి పొందగలరని ఆయన నమ్మారు. ఆత్మస్ఫూర్తి లేకుండా విద్య దిశారాహిత్యంగా మారుతుందని ఆయన హెచ్చరించారు. విద్య అంటే కేవలం ఉపాధి సాధనమే కాదు, అది మనసు, మనస్సాక్షి పరిపక్వతకు మార్గం అని ఆయన భావించారు. యువతను ఉద్దేశించి ఆయన రాసిన కవితల్లో ఈ ఆత్మీయత స్పష్టంగా కనిపిస్తుంది. ఆయన దృష్టిలో యువత సమాజానికి దిక్సూచిలా ఉండాలి, భవిష్యత్తు భారాన్ని మోసే శక్తిగా ఎదగాలి. ప్రపంచం ఈరోజు ఎదుర్కొంటున్న రాజకీయ, ధార్మిక, నైతిక సంక్షోభాల మధ్య ఇక్బాల్ ఆలోచనలు మరింత ప్రాసంగికతను సంతరించుకున్నాయి. మానవ సమాజం విభజనలతో అలమటిస్తున్న ఈ కాలంలోబీ 'మతం మనుషులను కలపాలి, విడదీయకూడదు' అన్న ఆయన పిలుపు మనకు మార్గదర్శకం కావాలి. ఆర్థికాభివృద్ధి, సాంకేతిక విజ్ఞానం ఉన్నా మనిషి అంతరంగం శూన్యమైపోతే నాగరికతకు అర్థం లేదని ఆయన హెచ్చరించారు. నిజమైన ఆధునికత మనిషి హృదయంలో వెలుగొందే న్యాయం, దయ, సహానుభూతి, బాధ్యతతోనే సాధ్యమని ఆయన స్పష్టంగా చెప్పారు. ఇక్బాల్ కవిత్వం ఆధ్యాత్మికతను ప్రగతిశీలతతో సమన్వయపరచిన అరుదైన ఉదాహరణ. ఆయనకు భక్తి, చైతన్యం, మతం, విజ్ఞానం పరస్పర విరుద్ధాలు కావు, అవి పరస్పర పూరకాలు. ఆయన రచనల్లో దేవుని అన్వేషణ మనిషి తన సామర్థ్యాన్ని తెలుసుకునే ప్రయాణంగా కనిపిస్తుంది. భారత స్వాతంత్ర్య పోరాట కాలంలో ఇక్బాల్ ఆలోచనలు ముస్లిం సమాజంలో విద్య, చైతన్యం, ఆత్మగౌరవం అనే విలువలను మేల్కొలిపాయి. ఆయన కవిత్వం ఒక స్ఫూర్తి, ఒక దిశ, ఒక చైతన్యం. 'నిద్రలో ఉన్న జాతిని మేల్కొలపడం కవి ధర్మం' అని ఆయన భావించారు. మతసామరస్యాన్ని, మానవ ఏకత్వాన్ని ఆయన బలంగా విశ్వసించారు. ప్రపంచాన్ని విభజించే గోడల కంటే, మానవ హృదయాలను కలిపే బంధాలే శాశ్వతమని ఆయన తత్వం చెబుతుంది. నేటి కాలంలో ఇక్బాల్ సందేశం మరింత ప్రాసంగికంగా కనిపిస్తుంది. మనుషుల మధ్య జాతి, మత, భాష, భావజాల విభజనలు పెరుగుతున్న ఈ సమాజంలో, ఇక్బాల్ పిలుపు మనసును తాకుతుంది. మనం మానవులమని, మనలోని ఖుదీని తెలుసుకోవాలని, న్యాయం, సమానత్వం, ఆత్మాభిమానం మన జీవిత మూలాలు కావాలని ఆయన చెప్పిన సత్యం నేటికీ సజీవంగా నిలిచిఉంది. ఆయన కవిత్వం మనకు నేర్పేది ఒకటే, 'నిన్ను నీవు తెలుసుకుంటే అది సృష్టిని తెలుసుకోవడంతో సమానం.'డా. మొహమ్మద్ ఇక్బాల్ జయంతి మనకు కేవలం ఓ సంస్మరణ దినం కాదుబీ అది మన అంతరాత్మను పరిశీలించుకునే ఆత్మావలోకనా దినోత్సవం. ఒక శతాబ్దం క్రితం ఆయన రాసిన కవిత్వం ఇప్పటికీ ప్రేరణగా మారడం, ఆయన ఆలోచనల శాశ్వతతకు గొప్ప సాక్ష్యం. ఆయన జయంతి మనలో ఆ చైతన్యాన్ని తిరిగి రగిలించాలి. ఆయన ఆలోచనలు మనలో ఆత్మవిశ్వాసాన్ని, సమానత్వాన్ని, మానవ ఏకత్వాన్ని నింపాలి. ఇక్బాల్ మనలోని మానవత్వాన్ని మేల్కొలిపిన తత్వజ్ఞాని. ఆయన జయంతి మన ఆలోచనల్లో మళ్లీ కొత్త వెలుగును ప్రసరింపజేసే రోజు కావాలి.



ముహమ్మద్ ఉస్మాన్ ఖాన్

# ఉత్కంఠం.. జూబ్లీహిల్స్ ఎన్నికలు

జూబ్లీ హిల్స్ అసెంబ్లీ నియోజకవర్గం తెలంగాణ రాజకీయ దిశను నిర్ణయించే కీలక కేంద్రంగా మరోసారి ప్రాధాన్యాన్ని సంతరించుకుంది. హైదరాబాద్ నగర హృదయంలో ఉన్న ఈ నియోజకవర్గం సాంస్కృతిక, వ్యాపార, విద్యా, సినీ వర్గాల సమ్మేళనంగా నిలిచి, సామాజికంగా, ఆర్థికంగా అత్యంత ప్రభావవంతమైన వోటర్లను కలిగి ఉంది. ఈ ప్రాంతంలోని ఓటర్లు రాష్ట్ర రాజకీయ దిశను తరచుగా నిర్ధారించే పౌర సమూహంగా గుర్తింపబడ్డారు. అందుకే ప్రతి రాజకీయ పార్టీ ఇక్కడ గెలవడం కేవలం ఓటు విజయంగా కాకుండా, ప్రజాభిప్రాయాన్ని కొలిచే సూచికగా భావిస్తోంది. 2025 జూన్‌లో మాజీ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ ఆకస్మిక మరణంతో ఈ సీటు ఖాళీ అయింది. ఆయన వరుసగా రెండు సార్లు విజయం సాధించి జూబ్లీ హిల్స్ ప్రజలలో విశ్వాసం పొందిన నేత. ఆయన మరణంతో ఏర్పడిన ఉపఎన్నిక ఇప్పుడు తెలంగాణ రాజకీయ దిశను నిర్ణయించే పరీక్షగా మారింది. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో గోపీనాథ్ 80,549 ఓట్లు సాధించి విజయం సాధించగా, కాంగ్రెస్ అభ్యర్థి మహమ్మద్ అజారుద్దీన్ 64,212 ఓట్లు పొందారు. బీజేపీ అభ్యర్థి లంకల దీపక్ రెడ్డి 25,866 ఓట్లతో మూడో స్థానంలో నిలిచారు. ఈ గణాంకాలే ప్రస్తుతం జరుగుతున్న ఉపఎన్నికలో మూడు పార్టీల బలహీనతలు, బలాలను సూచిస్తున్నాయి. ప్రస్తుతం ఈ సీటు కోసం కాంగ్రెస్, భారత రాష్ట్ర సమితి , భారతీయ జనతా పార్టీ మధ్య త్రిపాక్ష పోటీ కొనసాగుతోంది. అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీకి ఇది ప్రభుత్వ ప్రజాదరణను నిలబెట్టుకునే పోరాటంగా మారింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా ఈ ఎన్నికను ప్రతిష్ఠాత్మకంగా తీసుకుని అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు, హైదరాబాదు భవిష్యత్తు వంటి అంశాలపై ప్రజల్లో చైతన్యం కలిగిస్తున్నారు. మహిళా వోటర్లు, మైనారిటీలు, ఉద్యోగ వర్గం, మధ్యతరగతి వర్గాలు కాంగ్రెస్ లక్ష్యంగా పెట్టుకున్న ప్రధాన వర్గాలు. ప్రభుత్వ పథకాలు "ఇంటి దాకా చేరాయి" అనే సందేశంతో ప్రచారం సాగుతోంది. బి ఆర్ ఎస్ పక్షానికి ఈ ఉపఎన్నిక "పార్టీ పునరుజ్జీవన సమరం"గా నిలిచింది. అధికారాన్ని కోల్పోయిన తర్వాత కేడర్‌లో ఏర్పడిన నిస్పృహను తొలగించడానికి, తమ పాలనలో జరిగిన అభివృద్ధి పనులను గుర్తుచేసి ప్రజా మద్దతు తిరిగి పొందడానికి పార్టీ బలంగా కసరత్తు చేస్తోంది. కేటీఆర్ నేతృత్వంలోని బృందం మాగంటి గోపీనాథ్ కుటుంబంపై ఉన్న సానుభూతిని కూడా తమవైపు మలుచు కోవాలని ప్రయత్నిస్తోంది. "మేము చేసిన అభివృద్ధే ప్రజల తీర్పు" అన్న నినాదంతో రోడ్లు, డ్రెయినేజ్, విద్యుత్, నీటి వసతులు, స్మార్ట్ కాలనీలు వంటి ప్రాజెక్టులను గుర్తుచేస్తూ హరీష్ రావు , ఇతర ప్రముఖ నేతలు ప్రచారం చేస్తున్నారు. భారతీయ జనతా పార్టీకి ఇది నగర రాజకీయాల్లో తమ పునాదిని బలపరచుకునే పరీక్ష. "మార్పు ప్రారంభం జూబ్లీ హిల్స్ నుంచే" అన్న నినాదంతో ప్రచారాన్ని ముమ్మరం చేసింది. పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, బండి సంజయ్, ఈటల రాజేంద్ర వంటి ప్రముఖులు ప్రచార బృందాన్ని బలపరిచారు. బీజేపీ అభ్యర్థి లంకల దీపక్ రెడ్డి స్థానిక వ్యాపార వర్గాల్లో పరిచయం కలిగి ఉండటం పార్టీకి కొంత ప్రయోజనంగా మారవచ్చు. అదనంగా తెలుగుదేశం పరోక్ష మద్దతు కూడా బీజేపీకి ప్రోత్సాహాన్ని ఇస్తుందని రాజకీయ వర్గాలు అంచనా వేస్తున్నాయి. జూబ్లీ హిల్స్ ప్రజలు అభివృద్ధి, మౌలిక వసతులు, ట్రాఫిక్ సమస్యలు, కాలువలు, రోడ్లు, పార్కింగ్, భద్రత వంటి అంశాలను అత్యంత ప్రాధాన్యంగా భావిస్తున్నారు. బహుళ అంతస్తు భవనాలు, వాణిజ్య కేంద్రీకరణతో పెరిగిన ట్రాఫిక్ సమస్యలు, కాలువల విస్తరణ లేకపోవడం, నీటి సరఫరా లోపాలు వంటి సమస్యలపై అసంతృప్తి వ్యక్తమవుతోంది. ఈ అసంతృప్తిని కాంగ్రెస్ పార్టీ ప్రధాన ఆయుధంగా ఉపయోగిస్తుండగా, బి ఆర్ ఎస్ తమ పాలనలో జరిగిన అభివృద్ధిని గుర్తుచేసి కేడర్ ఉత్సాహాన్ని పెంచే ప్రయత్నంలో ఉంది. బి జె పి మాత్రం నగర అభివృద్ధి, కేంద్ర ప్రణాళికల సమన్వయంతో "డబుల్ ఇంజిన్ ప్రభుత్వం వస్తే హైదరాబాద్ ప్రపంచ స్థాయి నగరంగా మారుతుంది" అని ప్రజల్లో నినదిస్తోంది. ఈ నియోజకవర్గంలో సుమారు 2.15 లక్షల వోటర్లు ఉన్నారు. వీరిలో మహిళలు 49%, పురుషులు 51%. మైనారిటీ వోటర్లు దాదాపు 25% వరకు ఉండగా, మధ్యతరగతి, ఉద్యోగ వర్గాలు ప్రధాన వోటు బలం. గత ఎన్నికల్లో వోటింగ్ శాతం కేవలం 47% మాత్రమే ఉండటం గమనార్హం. ఈసారి అధిక వోటింగ్ జరిగితే కాంగ్రెస్‌కి, తక్కువ వోటింగ్ జరిగితే బి ఆర్ ఎస్ కు ప్రయోజనం కలుగుతుందనే విశ్లేషణ ఉంది. బి జె పి మాత్రం యువత, వ్యాపార వర్గం, ఉన్నత విద్యావంతుల వోటర్లలో తన వోటు శాతం పెంచుకోవాలని ప్రయత్నిస్తోంది. ప్రస్తుతం రాజకీయ పరిస్థితులను పరిశీలిస్తే, మూడు పార్టీల మధ్య సమాన స్థాయి పోటీ ఉన్నప్పటికీ రాష్ట్ర అధికారంలో ఉన్న కారణంగా కాంగ్రెస్‌కు రేవంత్ రెడ్డి ఆకర్షణ, ప్రభుత్వ యంత్రాంగ మద్దతు, ప్రజా సంక్షేమ పథకాల అమలు, పబ్లిక్ సెంటిమెంట్? ఈ అంశాలు కాంగ్రెస్‌కు అనుకూలంగా ఉన్నాయి. బి ఆర్ ఎస్ పట్ల స్థానిక స్థాయిలో గోపీనాథ్ కుటుంబానికి ఉన్న సానుభూతి, కేడర్ నిబద్ధత సహకారం, ప్రభుత్వ వ్యతిరేక వాతావరణం అను కూలంగా మారవచ్చు. బి జె పి మాత్రం నగరాభివృద్ధి, పారదర్శక పాలన, జాతీయ నాయకత్వం వంటి అంశాలను ఎత్తి చూపి యువత వోటర్లను ఆకర్షించగలదే కాని గెలుపు మాత్రం కఠినంగా కనిపిస్తోంది. జూబ్లీ హిల్స్ ఉపఎన్నిక కేవలం ఒక నియోజకవర్గం ఫలితమేగాక తెలంగాణ రాజకీయ దిశను మారుస్తున్న ఒక యుద్ధ రేఖగా నిలిచింది. కాంగ్రెస్ గెలిస్తే రేవంత్ రెడ్డి నాయకత్వానికి బలం చేకూరుతుంది, ప్రభుత్వ ప్రజాదరణ పెరుగుతుంది. బి ఆర్ ఎస్ గెలిస్తే అది పార్టీ పునరుజ్జీవనానికి నాంది అవుతుంది, కేడర్‌కి ఉత్తేజం వస్తుంది. బి జె పి గెలిస్తే నగర రాజకీయాల్లో కొత్త ధ్రువం ఏర్పడుతుంది. ఏ ఫలితమొచ్చినా ఈ ఉపఎన్నిక తెలంగాణ రాజకీయ సమీకరణాలను తప్పక మార్చబోతుంది. ప్రజల తీర్పే తుదికి రాజకీయ దిశను నిర్ణయించే శక్తి.

# విశ్వహిందూ పరిషత్ బజరంగ్ దళ్ ఆధ్వర్యంలో గో పూజ మహోత్సవం.

**ముక్కోటి దేవతల నిలయం గో మాత ఆలయ అర్చకులు సాయి శర్మ.**
**గో రక్షణ ప్రతి హిందువు బాధ్యత వి హెచ్ పీ జిల్లా సహా కార్యదర్శి మల్యాల రవి.**

నర్సంపేట నవంబర్ 08 (వుదయం ప్రతినిధి): విశ్వహిందూ పరిషత్ బజరంగ్ దళ్ ఆధ్వర్యంలో నర్సంపేట లోని శివాంజనేయ స్వామి దేవాలయం లో గోమాత పూజ నిర్వహించినారు. ఈ కార్యక్రమం ఆలయ అర్చకులు సాయి శర్మ మాట్లాడుతూ భారతీయ సంస్కృతి గో సంస్కృతి యొక్క స్వరూపము. వివిధ పండుగలలో, గోవులను స్మరించుకుంటాము, పూజిస్తాము మరియు గోవుకు ప్రత్యేక ప్రాముఖ్యతను ఇస్తాము హిందువులందరం గో మాత ను ముక్కోటి దేవతల నిలయం గా పూజిస్తామని తెలియచేసారు. విశ్వహిందూ పరిషత్ జిల్లా సహ కార్యదర్శి మల్యాల రవి మాట్లాడుతూ గో రక్షణ ప్రతి హిందువు బాధ్యత గోవులో చాలా సానుకూల శక్తి ఉందని శాస్త్రీయ పరిశోధనలో తేలింది. ఆవు వెనుక వెన్నెముకలో ఉండే సూర్యకేతు నాడి హానికరమైన రేడియేషన్‌ను అడ్డుకోవడం ద్వారా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుతుంది. ఈ సూర్యకేతువు నాడి సర్వ రోగాలను నశింపజేస్తుంది, సర్వ విషనాశకము. ఆవు పేడ న్యూక్లియర్ రేడియేషన్‌ను నాశనం చేస్తుంది. ఆవు పేడ ఆల్ఫా, బీటా మరియు గామా కిరణాలను గ్రహించే సామర్థ్యాన్ని కలిగి ఉంటుంది. సూర్యకేతువు నాడి సూర్యకిరణాల నుండి వెలువడే శక్తిని గ్రహిస్తుంది, అది బంగారంగా ఉత్పత్తి అవుతుంది. ఆ బంగారం నేరుగా ఆవు పాలు మరియు మూత్రంలో చేరుతుంది. అందుకే ఆవు


గోవుకు పూజలు నిర్వహిస్తున్న పండితులు సాయి శర్మ. విహెచ్పి కార్యకర్తలు.

పాలు, మూత్రం లేత పసుపు రంగులో ఉంటాయి. ఈ పసుపు రంగు కెరోటిన్ మూలకం వల్ల వస్తుంది, ఇది క్యాన్సర్ మరియు ఇతర వ్యాధులను నివారిస్తుంది ఈ బంగారం ఆవు పేడ ద్వారా పొలాలకు వెళ్తుంది అందుకే 'గోమయే వసతే లక్ష్మీః' అంటారు. ఆవు పేడను కాల్చడం వల్ల క్రిములు, దోమలు నశిస్తాయి ఆవు నెయ్యితో హవాన్‌పై రష్యాలో శాస్త్రీయ ప్రయోగాలు జరిగాయి. ఒక తులం (10 గ్రాములు) ఆవు నెయ్యితో యజ్ఞం చేయడం ద్వారా ఒక టన్ను ఆక్సిజన్ ఉత్పత్తి అవుతుంది గోవు ఆధారిత వ్యవసాయం (సేంద్రీయ వ్యవసాయం) – ఉపాధి యోగ్యమైనది, ఆర్థికంగా ఫలోపేతం చేసేది, ఆరోగ్యాన్ని ప్రోత్సహించేది మరియు పర్యావరణ పరిరక్షణి ఒక గ్రాము దేశవాళి ఆవు పేడలో కనీసం 300 కోట్ల బ్యాక్టీరియా ఉంటుంది. ఈ బాక్టీరియం పొలాల్లోని అనేక సూక్ష్మ క్రిములను చంపడం ద్వారా నేలను సారవంతం చేస్తుంది. భారతీయ ఆవు పేడతో తయారైన ఎరువు వ్యవసాయానికి అత్యంత ఉపయోగకరంగా ఉంటుంది కావున ప్రతి ఒక్కరు గో రక్షణ గో సేవ చేస్తూ మన సంస్కృతిని మన మనుగడని కాపడడం కోసం పాటు పడాలని గో హత్య నిర్మూలనకై ప్రతి ఒక్కరు పని చేయాలనీ తెలిపారు. ఈ కార్యక్రమం లో విశ్వహిందూ పరిషత్ నర్సంపేట అధ్యక్షులు చోల్లేటి జగదీశ్వర్, కార్యదర్శి వేల్పుల శ్రీధర్, ఉపాధ్యక్షులు వీరన్న, సహా కార్యదర్శి రాజేందర్, సేవ ప్రముఖ్ రవి, బజరంగ్ దళ్ కన్వీనర్ చరణ్, రాము, ఐలోని, రాందాస్, రాంచంధర్, శ్రవణ్, రవితేజ, విశ్వ, సాయిరాజ్, తదితర కార్యకర్తలు గో సేవకులు గో రక్షకులు తదితరులు పాల్గొన్నారు.

# టేకుమట్ల మండల కేంద్రంలో ఘనంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు

భూపాలపల్లి నవంబర్ 08 (వుదయం ప్రతినిధి): ప్రజల గుండెల్లో స్థానం సంపాదించిన ప్రజా నాయకుడు సీఎం రేవంత్ రెడ్డి. తెలంగాణ అభివృద్ధి ప్రదాత, ప్రజా సంక్షేమమే ధ్యేయం – అభివృద్ధియే తన లక్ష్యంతెలంగాణకు నూతన దిశ చూపిస్తున్న దిశా నిర్దేశకుడు రేవంత్ రెడ్డి మండల కాంగ్రెస్ నేతల ఆధ్వర్యంలో ఘనంగా సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు. జయశంకర్ భూపాలపల్లి జిల్లాటేకుమట్ల మండల కేంద్రంలోనీ మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భూపాలపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు



మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కోటగిరి సతీష్ గౌడ్ ఆదేశాల మేరకు టేకుమట్ల మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్ వద్ద టేకుమట్ల టౌన్ కాంగ్రెస్ అధ్యక్షుడుపెరుమాండ్ల క్రాంతి గౌడ్ ఆధ్వర్యంలోతెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు,తెలంగాణ టైగర్ జనహృదయ నేత శ్రీ. ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది.. ఈ సందర్భంగా టౌన్ అధ్యక్షులు పెరుమాండ్ల క్రాంతి గౌడ్ బాణాసంచా కాల్చి,కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,తెలంగాణ అభివృద్ధి ప్రదాత, ప్రజా సంక్షేమమే ధ్యేయం – అభివృద్ధియే తన లక్ష్యంగా ప్రజల గుండెల్లో స్థానం సంపాదించిన ప్రజా నాయకుడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సుఖ సంతోషాలతో ఉండి ఇటువంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని కోరుకుంటున్నామని అన్నారు.. తెలంగాణ రాష్ట్రంలో పేద బడుగు బలహీన వర్గాల ప్రజల కోసం,రైతుల కోసం,నిరుద్యోగ యువత కోసం చరిత్రాత్మక నిర్ణయాలు తీసుకొని అభివృద్ధి పనులు సంక్షేమ పథకాలు అందిస్తూ తెలంగాణకు నూతన దిశ చూపిస్తున్న దిశా నిర్దేశకుడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారని అన్నారు. అదేవిధంగా రాబోయే రోజుల్లో తెలంగాణ రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారంగా సీఎం రేవంత్ రెడ్డి సారాధ్యంలో ప్రతి ఒక్క హామీలు నెరవేరుతాయి తెలిపారు.. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి వైనాల రవీందర్, మాజీ జడ్పీటీసీ పులి తిరుపతి రెడ్డి, యువజన కాంగ్రెస్ జిల్లా మాజి అధ్యక్షులు బండ శ్రీకాంత్, బ్లాక్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు నాంపల్లి వీరేశం మండల ఉపాధ్యక్షులు మాదం కొమురయ్య, ప్రధాన కార్యదర్శులు బండి రవీందర్, పొన్నం సాంబయ్య,జిల్లా నాయకులు కత్తి సంపత్ గౌడ్. తోట గట్టయ్య. బిసి సెల్ మండల అధ్యక్షుడు తోడేటి కుమార్,బొల్లికొండ రాజయ్య,వంగ నరేష్, కొయ్యలా చిరంజీవి యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు కొలుగూరి అనిల్,దూబాల భాస్కర్,ఎలవేని రాజేందర్, బొల్లు సరోత్తం,తదితరులు పాల్గొన్నారు.

# సింగారం ఉప విద్యుత్ కేంద్రంలో విద్యుత్ అంతరాయం

నారాయణపేట నవంబర్ 08( వుదయం ప్రతినిధి): నారాయణపేట మండలం సింగారం 11 కె.వి. ఫీడర్ ఆదివారం ఉదయం 10 నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు సింగారం ఫీడర్ కు విద్యుత్ అంతరాయం ఉంటుందని గ్రామీణ విద్యుత్ ఏఈ సాయినాథ్ రెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. శేర్నపల్లి ఫీడర్ కింద ఉన్న విద్యుత్తు తీగలకు చెట్ల కొమ్మలు తగలడంతో తరచూ విద్యుత్తు అంతరాయం ఏర్పడుతున్నందున



మధ్యాహ్నం రెండు గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు 11. కె.వి. శేర్నపల్లి కు విద్యుత్ సరఫరా ఉండదని రైతులు, విద్యుత్ వినియోగదారులు గమనించాలని ఈ అంతరానికి వారు సహకరించాలని ఈ సాయినాథ్ రెడ్డి కోరారు.


# సింగారం ఉప విద్యుత్ కేంద్రంలో విద్యుత్ అంతరాయం

నారాయణపేట నవంబర్ 08( వుదయం ప్రతినిధి) నారాయణపేట మండలం సింగారం 11 కె.వి. ఫీడర్ ఆదివారం ఉదయం 10 నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు సింగారం ఫీడర్ కు విద్యుత్ అంతరాయం ఉంటుందని గ్రామీణ విద్యుత్ ఏఈ సాయినాథ్ రెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. శేర్నపల్లి ఫీడర్ కింద ఉన్న విద్యుత్తు తీగలకు చెట్ల కొమ్మలు తగలడంతో తరచూ విద్యుత్తు అంతరాయం ఏర్పడుతున్నందున మధ్యాహ్నం రెండు గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు 11. కె.వి. శేర్నపల్లి కు విద్యుత్ సరఫరా ఉండదని రైతులు, విద్యుత్ వినియోగదారులు గమనించాలని ఈ అంతరానికి వారు సహకరించాలని ఈ సాయినాథ్ రెడ్డి కోరారు.




# అమ్మకు అక్షర మాల' ఉల్లాస్

బెల్లంపల్లి, నవంబర్8 (వుదయం ప్రతినిధి): 'ఇల్లాలి చదువు ఇంటికి వెలుగు' అనే నానుడిని నిలబెట్టే దిశగా భాగంగా వయోజన మహిళల్లో అక్షరాస్యతను పెంచడానికి కేంద్రం ప్రవేశపెట్టిన 'ఉల్లాస్' కార్యక్రమంలో భాగంగా అమ్మకు అక్షరమాల కార్యక్రమానికి తాండూరు మండలం లోని ప్రతి గ్రామంలోని ఇద్దరు ఓబీ లు మరియు వి ఓ ఏ. లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంనకు జిల్లా వయోజన విద్యాశాఖ అధికారి అజ్మీర పురుషోత్తం హాజరై మాట్లాడుతూ ఉల్లాస్ కార్యక్రమం లో భాగంగా తాండూరు మండలంలో 1823 నిరక్షరాస్యులను గుర్తించి వారికి చదువు నేర్పించుట కొరకు 176 వాలంటీర్ టీచర్స్ ను గుర్తించి ఉల్లాస్ ఆప్ లో నమోదు చేయడం జరిగిందని , నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా చేసే ఈ కార్యక్రమం విజయవంతం చేయాలని సూచించారు. ఈ శిక్షణ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకొని గ్రామ స్థాయిలో ఉల్లాస్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. శిక్షణ కార్యక్రమానికి హాజరైన ఓబీ మరియు




వి ఓ ఏ లు తమ గ్రామాలలో వాలంటీర్లను , నిరక్షరాస్యులను సమన్వయపరిచి అక్షర కేంద్రాల ద్వారా వారిని అక్షరాసులుగా తీర్చిదిద్దాలని అన్నారు. ఈ కార్యక్రమాన్ని అంకితభావంతో అందరూ కలిసి విజయవంతం చేసి జిల్లాను ప్రథమ స్థానంలో నిలబెట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ క్వాలిటీ కో ఆర్డినేటర్ సత్యనారాయణ మూర్తి , వయోజన విద్యాశాఖ డిఆర్పీ సుమన్, మహిళా సమాఖ్య అధ్యక్షురాలు చంద్రకళ, కోశాధికారి రాజ్యలక్ష్మి , సెర్ప్ నుండి వచ్చిన సీఆర్పీలు తిరుమల , అమీనా , తదితరులు పాల్గొన్నారు.

# బొల్లారం భవాని శంకర ఆలయంలో కొనసాగుతున్న బ్రహ్మోత్సవాలు

– మూడవరోజు ప్రత్యేక పూజలు



బొల్లారం నవంబర్ 8(వుదయం ప్రతినిధి) బొల్లారం మున్సిపాలిటీ పరిధిలోని కేబీఆర్ కాలనీలో గల భవాని శంకర ఆలయంలో బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా కొనసాగుతున్నాయి. ఆలయ కమిటీ చైర్మన్ బాల్రెడ్డి ఆధ్వర్యంలో ఉత్సవాల్లో మూడవరోజు శనివారం ఉత్సవ మూర్తులకు స్నాపనం ఏకాదశ రుద్రాభిషేకాలను ఆలయ అర్చకుడు నాగార్జున ఆచార్యులు వేద మంత్రాల మధ్యన నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి భవానీ శంకరులను దర్శించుకున్నారు. ఉత్సవాలతో బొల్లారంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు నిర్వాహకులు మహిళా భక్తులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా ముఖ్యమంత్రి పుట్టినరోజు వేడుకలు.

**డీజేఏ పాటలతో బైక్ ర్యాలీ మండల కేంద్రంలో.**
**హనుమాన్ సెంటర్లో కేక్ కట్ చేసిన ఏఎంసీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ హరిబాబు.**

ఖానాపురం, నవంబర్ 08 (వుదయం ప్రతినిధి):ప్రజాపాలనే దేయంగా పనిచేస్తున్న తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి పుట్టినరోజు వేడుకలను నియోజకవర్గ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు మండల కేంద్రంలోని డీజేఏ పాటలతో కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించి హనుమాన్ బస్టాండు హనుమాన్ విగ్రహం వద్ద నర్సంపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శాఖమూరి హరిబాబు కాంగ్రెస్ పార్టీ నాయకుల సమక్షంలో కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్లు వల్లే శ్రీనివాస్, గుగులోతు జగన్, ఉపాధ్యక్షుడు మూడు పూల్ సింగ్, ప్రధాన కార్యదర్శి ఎస్కే లాల్ సాహెబ్, కార్యదర్శి కోరే రాములు, మండల మైనార్టీ అధ్యక్షుడు ఎస్.కె ముస్తఫా, మండల సీనియర్ నాయకులు మండవ ప్రసాదరావు, వేములపల్లి వెంకటప్రసాదరావు, శాఖమూరి ముఖేష్ చౌదరి, దేవినేని వేణుగోపాలరావు,





శివరాత్రి వెంకన్న, భూక్య భానుప్రసాద్, చాటోత్ పూల్యానాయక్, గ్రామ పార్టీ అధ్యక్షులు ఎడ్ల బిక్షంరెడ్డి, ఆరే సంపత్ కుమార్, పిండి కుమార్, కావటి రమేష్, లింగిడి వెంకటేశ్వర్లు, బొమ్మగాని నవీన్ గౌడ్, జాడి అచ్చితం, కొనుకటి రాజు, ఎస్.కె కమాలుద్దీన్, గౌరవ అధ్యక్షుడు జాటోత్ నరసింహనాయక్ తో పాటు మండల గ్రామ బీసీ, ఎస్సీ,ఎస్టీ, యూత్ బాధ్యులు ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు...



రామకృష్ణాపూర్/నవంబర్ 08(వుదయం ప్రతినిధి)రామకృష్ణాపూర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి పుట్టిన రోజు వేడుకలను కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. అనంతరం సింగరేణి ఏరియా హాస్పిటల్ లో రోగులకు పండ్ల పంపిణీ చేసారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు అబ్దుల్ అజీజ్,మహంకాళి శ్రీనివాస్, గోపు రాజం మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బర్త్ డే సందర్భంగా గత రెండు సంవత్సరాల్లో కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన పథకాలు తెలంగాణని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకువెళ్తున్నాయని, క్యాతనల్లి మున్సిపాలిటీని చెన్నూర్ ఎమ్మెల్యే, కార్మిక శాఖ మంత్రి వివేక్ ముఖ్యమంత్రి సహకారంతో అభివృద్ధి చేస్తున్నారని కొనియాడారు. గత పది సంవత్సరాల్లో గత ముఖ్యమంత్రి కేసీఆర్ హయాంలో క్యాతనపల్లి మున్సిపాలిటీ కి చేసింది ఏమిలేదని గుర్తు చేసారు. ఈ కార్యక్రమంలో క్యాతనపల్లి మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ జంగం కళ, కాంగ్రెస్ నాయకులు గాండ్ల సమ్మయ్య, పుల్లూరి కళ్యాణ్,మెట్ట సుధాకర్, గోపు రాజం,లాడెన్,నీలం శ్రీనివాస్ గౌడ్,మహిళ నాయకురాళ్లు శారదా, రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సీఎం జన్మదిన వేడుక



పాపన్నపేట, నవంబర్ 08 (వుదయం ప్రతినిధి): పాపన్నపేటలో శనివారం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకను కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. ప్రధాన చౌరస్తా వద్ద కేకు కట్ చేసి, ప్రాథమిక వైద్యారోగ్య కేంద్రంలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు.
యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కుమ్మరి విట్టల్,నాగరాజు,జకరియా,ఇసాక్ తదితరులు పాల్గొన్నారు .

# ధర్మపురి శ్రీలక్ష్మి నరసింహా స్వామి దేవస్థానంలో సీఎం రేవంత్ రెడ్డి

**పేరున అర్చనలు**
**కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘనంగా ముఖ్యమంత్రి జన్మదిన వేడుకలు**



ధర్మపురి నవంబర్ 08(వుదయం విలేకరి):ప్రజల కోసం శ్రమించే నాయకుడు సీఎం రేవంత్ రెడ్డి అని కాంగ్రెస్ నాయకులు అన్నారు. శనివారం ముందుగా ధర్మపురి శ్రీలక్ష్మీ నరసిం హ స్వామి ఆలయంలో సీఎం రేవంత్ రెడ్డి పేరిట ప్రత్యేక పూజలు అర్చనలు నిర్వహించా రు. ఆయు రారోగ్యాలతో నిండు నూరేళ్లు జీవించాలని ఆకాంక్షిం చారు. అనంతరం నంది చౌరస్తా వద్ద కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సంగన బట్ల. దినేష్ మాట్లాడుతూ సీఎంగా గతంలో ఎన్నడు లేని విధంగా పలు సంక్షేమ పథకాలను అమలు చేసారని అన్నారు. నిరుద్యోగులకు ఉద్యోగాలు, పేదలకు ఇందిరమ్మ ఇండ్లు, సన్నబి య్యం, రైతు రుణ మాఫీ లబ్ధిదారులకు అంద జేసిన ఘనత సీఎం దే అని అన్నారు. ఈ కార్యక్రమంలో వేముల. రాజేష్, చివిరిశెట్టి. రాజేష్, సింహారాజు. ప్రసాద్,జె.సుముఖ్,కుంట. సుధాకర్,ఎండి రఫియోద్దీన్ నాయకులు, కార్యకర్తలు,ధర్మకర్తల మండలి సభ్యులు పాల్గొన్నారు.


# ఘనంగా సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు...

రామకృష్ణాపూర్/నవంబర్ 08(వుదయం ప్రతినిధి)రామకృష్ణాపూర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి పుట్టిన రోజు వేడుకలను కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. అనంతరం సింగరేణి ఏరియా హాస్పిటల్ లో రోగులకు పండ్ల పంపిణీ చేసారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు అబ్దుల్ అజీజ్,మహంకాళి శ్రీనివాస్, గోపు రాజం మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బర్త్ డే సందర్భంగా గత రెండు సంవత్సరాల్లో కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన పథకాలు తెలంగాణని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకువెళ్తున్నాయని, క్యాతనల్లి మున్సిపాలిటీని చెన్నూర్





ఎమ్మెల్యే, కార్మిక శాఖ మంత్రి వివేక్ ముఖ్యమంత్రి సహకారంతో అభివృద్ధి చేస్తున్నారని కొనియాడారు. గత పది సంవత్సరాల్లో గత ముఖ్యమంత్రి కేసీఆర్ హయాంలో క్యాతనపల్లి మున్సిపాలిటీ కి చేసింది ఏమిలేదని గుర్తు చేసారు. ఈ కార్యక్రమంలో క్యాతనపల్లి మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ జంగం కళ, కాంగ్రెస్ నాయకులు గాండ్ల సమ్మయ్య, పుల్లూరి కళ్యాణ్,మెట్ట సుధాకర్, గోపు రాజం,లాడెన్,నీలం శ్రీనివాస్ గౌడ్,మహిళ నాయకురాళ్లు శారదా, రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ లంబాడీ జేఏసీ నూతన కమిటీ ఎన్నిక.

## మండల లంబాడి జేఏసీ అధ్యక్షుడు కిషన్ నాయక్.



ఖానాపురం, నవంబర్ 08 (వుదయం ప్రతినిధి):మండలంలోని కొత్తూరు గ్రామంలోని లంబాడి జేఏసీ నూతన గ్రామ కమిటీ అధ్యక్షుడు జాటోత్ రాజేందర్ నాయక్ ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు మండల లంబాడి జేఏసీ అధ్యక్షుడు గుగులోత్ కిషన్ నాయక్ తెలిపారు. అనంతరం కమిటీని ఎన్నుకున్నారు. గ్రామ నూతన లంబాడి జేఏసీ అధ్యక్షుడిగా జాటోత్ రాజేందర్ నాయక్, ఉపాధ్యక్షుడు జాటోత్ భద్రునాయక్ లను ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల లంబాడి సలహాదారులు నాయకులు జాటోత్ బాలునాయక్, బాధవత్ బాలకిషన్, జాటోత్ సదర్ లాల్ నాయక్, జాటోత్ రమేష్ నాయక్, జాటోతో నరసింహనాయక్, గౌరవ అధ్యక్షులు జాటోత్ యాకూబ్ నాయక్, జాటోత్ వాసురాంనాయక్, కో కన్వీనర్ జాటోత్ కిషన్ నాయక్, అజ్మీర శీనునాయక్, జాటోత్ రాజ్ కుమార్ నాయక్, అంగోత్ అశోక్ నాయక్, జాటోత్ జోహార్ లాల్ నాయక్, జాటోత్ ఎల్లయ్య నాయక్, జాటోత్ రాజునాయక్, అజ్మీర రాజు నాయక్, జాటోత్ గోవిందు నాయక్, జాటోత్ రవీందర్ నాయక్, లావుడియా కుమారస్వామినాయక్ తండా వాసులు తదితరులు పాల్గొన్నారు.

# ధర్మసాగర్ పిహెచ్ సిని తనిఖీ చేసిన డిఎం అండ్ హెచ్ ఓ







హైదరాబాద్, నవంబర్ 08 వ్రుదయం ప్రతినిధి): జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి ,హనుమకొండ, డాక్టర్ ఏ అప్పయ్య ఈ రోజుధర్మసాగర్ మండలంలోని క్యాతంపల్లి మరియు జానకిపురం గ్రామాలను సందర్శించి , శనివారం రోజు అవుట్ రీచ్ వ్యాక్సినేషన్ సందర్భంగా నిర్వహిస్తున్నటువంటివ్యాధి నిరోధక టీకాల కార్యక్రమాన్ని ఆకస్మికంగా పరిశీలించడం జరిగింది. వ్యాక్సినేషన్ చేస్తున్నటువంటి తీరును ,డ్యూ లిస్టును, ఫోర్ కీ మెసేజెస్, ఏ ఈ ఎఫ్ ఐ కిట్ లను పరిశీలించడం అయినది. గర్భిణీ స్త్రీలకు,చిన్న పిల్లలకు అందిస్తున్నటువంటి వ్యాధి నిరోధక టీకాల గురించి తెలుసుకొని సిస్టర్స్ కి ఆశ కార్యకర్తకు పలు సూచనలు చేయడమైనది. అనంతరం ధర్మసాగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి సందర్శించారు. ఫార్మసీని , మందులతో పాటు ఏ ఆర్ వి వ్యాక్సిన్, స్టాక్ పరిశీలించారు. ఆసుపత్రి పరిసరాలలో ఉన్న పనికిరాని మొక్కలను గ్రామపంచాయతీ సిబ్బంది సహకారంతో తొలగించి పరిసరాలను పరిశుభ్రంగా ఉండేలా చూడాలన్నారు. 24/7 మాతా శిశు సేవలు అందించాలని, సాధారణ ప్రసవాలు జరిగేలా చూడాలని, గర్భిణీ స్త్రీలకు నమ్మకం కలిగించేలా వారికి సేవలందించడంతోపాటు కౌన్సిలింగ్ నిర్వహించాలన్నారు. వీరి వెంట ధర్మసాగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ అరుణ,పల్లె దవఖాన వైద్యాధికారి డాక్టర్. శృతి , నర్సింగ్ ఆఫీసర్లు,సిస్టర్లు హెల్త్ అసిస్టెంట్లు, ఆసుపత్రి సిబ్బంది పాల్గొనడం జరిగినది.

# పల్లె దవాఖాన కు కుర్చీలు, టేబుల్ అందజేత

## ఫౌండేషన్ చైర్మన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి




రాయపర్తి నవంబర్ 8(వుదయం ప్రతినిధి): మండలం మైలారం గ్రామంలో పల్లె దవాఖాన సిబ్బంది వినతి మేరకు వారికీ ఇటీవల ఇచ్చిన హామీ మేరకు ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 6 కుర్చీలు, ఒక టేబుల్ ను ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులుపరుపాటి శ్రీనివాస్ రెడ్డి అందించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ ప్రతినిధిలేతకుల మధుకర్ రెడ్డి, మండల పార్టీ నాయకులు సంధి వంశీధర్ రెడ్డి, గాడిపెల్లి రాములు, బోయిని కొమురయ్యతదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు లోకాంగ్రెస్ పార్టీ నాయకులు



రాయపర్తి నవంబర్ 8 (వుదయం ప్రతినిధి): మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి ప్రదాత తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రిఎనుముల రేవంత్ రెడ్డి ???? వ జన్మదిన మహోత్సవ వేడుకల్లో భాగంగా,సీఎం కి శుభాకాంక్షలు తెలుపుతూ కేక్ కట్ చేసి ఘనంగా, జన్మదిన వేడుకలు నిర్వహించారు. అనంతరం తొర్రూర్ కాంగ్రెస్ బ్లాక్ అధ్యక్షులు జాటోత్ హమ్య నాయక్ ,టీపీసీసీ మాజీ సెక్రటరీ బిళ్ళ సుధీర్ రెడ్డి రామలింగేశ్వర స్వామి దేవాలయం (కొత్త రాయపర్తి)లో సీఎం రేవంత్ రెడ్డి ,తన జీవితంలో నిరంతర విజయాలుసాధిస్తూ,ఆయురారోగ్యాలతో ఉండాలని,ప్రత్యేక పూజలు చేయడం జరిగింది,అభివృద్ధి సంక్షేమాలతో రాష్ట్రాన్ని పరుగులు పెట్టిస్తున్న సీఎం రేవంత్ వందేళ్లు వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ఈ జన్మదిన వేడుకల్లోమండల భూక్య సమ్మయ్య నాయక్, ఉల్లెంగల యాదగిరి, ఆకుల సురేందర్రావు రెంటాల గోవర్ధన్ రెడ్డి, కోటేశ్వర్ , ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు చిర్ర మల్లయ్య, టిపిసిసి కో కన్వీనర్ కందికట్ల రాజయ్య,అనుబంధ సంఘాల నాయకులు,పార్టీ కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా వరల్డ్ రేడియో గ్రాఫి డే వేడుకలు

## – డాక్టర్ తరుణ్ రెడ్డి చే కేక్ కటింగ్




వరల్డ్ రేడియో గ్రాఫీ డే సందర్భంగా డాక్టర్ తరుణ్ రెడ్డి చే కేక్ కటింగ్

హనుమకొండ, నవంబర్ 08 (వుదయం జిల్లా ప్రతినిధి) : వరల్డ్ రేడియో గ్రాఫి డే సందర్భంగా హనుమకొండ చక్రవర్తి హాస్పిటల్ లో ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యకులు అరికిల్ల సుమన్ ఆధ్వర్యంలో శనివారం రోజున ఘనంగా రేడియాలజీ డే వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా చక్రవర్తి హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ తరుణ్ కుమార్ రెడ్డి కేక్ కటింగ్ చేశారు. ఆనంతరము డాక్టర్ తరుణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి హాస్పటల్లో ఒక రోగాన్ని కనుక్కోవడం అనేది చాలా ముఖ్యమైన విభాగం రేడియాలజీ డిపార్ట్మెంట్ అన్నారు. చాలా ప్రాముఖ్యతమైనది డాక్టర్ అయినా రోగం ని నయం చేయాలంటే ఫస్ట్ ఈ యొక్క పేషంట్ యొక్క పేషెంట్ యొక్క రోగాన్ని ఫస్ట్ మనం నిర్ధారణ చేయాలి అదే రీడియాలజీ డిపార్ట్మెంట్ యొక్క లక్ష్యం ఎంతోమంది బీద ప్రజలకు సేవలు అందిస్తున్న రేడియో గ్రాఫర్ డిపార్ట్మెంట్ అయినా చాలా సంతోషమని పొందారు. ఈ కార్యక్రమంలో తాళ్ల పెల్లి జయరాజు చిర్రగోని అశోక్ ప్రతాప్ రేవంత్ గండి రాజు గుర్రం రాకేష్ కుక్కల ప్రవీణ్ గ్యారే వెంకటేష్ బొల్లం నాగరాజు జల్లి రజనీకాంత్ ఎల్తూరి రాజు చిలుముల రంజిత్ కుమార్ సంఘ శశాంత్ బోడిదా నవీన్ మాచర్ల కరుణాకర్ అంటే తరుణ్ అబెంగుల శివాజీ మాదాసి తరుణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ముఖ్యమంత్రి జన్మదిన వేడుకలు



పెద్దవంగర, నవంబర్ 8 (వుదయం ప్రతినిధి): రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. మండల స్థానిక పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షుడు ముద్దసాని సురేష్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి, స్వీట్లు పంచుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్రంలో ప్రజాపాలన కొనసాగుతుందన్నారు. రాష్ట్ర ప్రజల సంక్షేమం, అభివృద్ధే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని పేర్కొన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా సన్న బియ్యం అందిస్తున్న ఘనత రేవంత్ రెడ్డి ప్రభుత్వానికే దక్కుతుందని కొనియాడారు. కార్యక్రమంలో ఏఎంసీ డైరెక్టర్ గోపాల్ నాయక్, మండల సీనియర్ నాయకులు రవీందర్ రెడ్డి, తోటకూరి శ్రీనివాస్, పట్టణ అధ్యక్షుడు అనపురం శ్రీనివాస్, యూత్ ఉపాధ్యక్షులు ఆవుల మహేష్, చిలుక సంపత్, పోచంపల్లి మాజీ ఎంపీటీసీ సోమన్న, మాజీ ఉపసర్పంచ్ శేఖర్, సోమ నర్సయ్య, పంతులు నాయక్, రవి, కందుల యాకయ్య, జాటోత్ వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# కడియం ను మర్యాద పూర్వకంగా కలిసిన ప్రిన్సిపల్!



హనుమకొండ, నవంబర్ 08 (వుదయం జిల్లా ప్రతినిధి) : జనగామ జిల్లా స్టేషన్ ఘన్పూర్ మండల కేంద్రంలో ఈ సంవత్సరం నుండి కొత్తగా ప్రారంభించబడిన ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎఫ్ ఎ సి ప్రిన్సిపల్ గా అధికార బాధ్యతలు చేపట్టిన ప్రొఫెసర్ బత్తిని చంద్రమౌళి శనివారం స్టేషన్ ఘన్పూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే కడియం శ్రీహరిని హనుమకొండలో తన నివాసంలో కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కడియం మాట్లాడుతూ కొత్తగా ప్రారంభించిన డిగ్రీ కళాశాలను శాయశక్తుల అభివృద్ధికి పాటుపడాలని, కళాశాలకు కొత్త భవన నిర్మాణానికి తగిన ఏర్పాట్లు చేస్తున్నట్లు కడియం పేర్కొన్నారు. కళాశాల అభివృద్ధికి మరియు విద్యార్థులకు కావలసిన అవసరమును ఎప్పటికప్పుడు తన దృష్టికి తీసుక రావాలి అని ప్రిన్సిపాల్ కు శ్రీహరి తెలిపినాడు. కడియం కలిసిన వారిలో పింగిళి కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ సుహాసిని, గవర్నమెంట్ డిగ్రీ కళాశాలల అధ్యాపక పూర్వ అధ్యక్షులు డాక్టర్ సారంగపాణి తదితరులు ఉన్నారు.

# రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా జాగ్రత్తలు పాటించాలి

.ఏపీఎం



పెద్దవంగర, నవంబర్ 8 (వుదయం ప్రతినిధి): ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఏపీఎం ఎండీ పాషా, తొర్రూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ బానోత్ గోపాల్ నాయక్ సూచించారు. బంగారు చెలిమి తండాలో ఐకేపీ ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శనివారం ప్రారంభించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రైతులకు ధాన్యం కొనుగోళ్లలో ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు. ఏ గ్రేడ్ ధాన్యానికి క్వింటాలకు రూ.2389, సాధారణ రకానికి రూ.2369 మద్దతు ధర ప్రభుత్వం చెల్లిస్తుందన్నారు. దాంతో పాటుగా సన్న రకం ధాన్యానికి క్వింటాలకు రూ. 500 అదనంగా బోనస్ కూడా చెల్లిస్తుందని పేర్కొన్నారు. రైతులు నాణ్యత ప్రమాణాలు పాటించాలని, మద్దతు ధర కోసం ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించాలని కోరారు. కార్యక్రమంలో సీసీలు సుధాకర్, సుజాత, వీవో సంధ్యారాణి, వీవో అధ్యక్షురాలు జాటోత్ వినోద, బుక్ కీపర్ ధరావత్ రజిత, కంప్యూటర్ ఆపరేటర్ నూకల అనిల్, రైతులు పాల్గొన్నారు.

# మండల కేంద్రంలో సీసీ కెమెరాలు ఏర్పాటు

## ఎస్సై చిలువేరు ప్రమోద్ కుమార్ గౌడ్



పెద్దవంగర, నవంబర్ 8 (వుదయం ప్రతినిధి ):మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా, పోలీస్ స్టేషన్ సమీపంలో 6 సీసీ కెమెరాలను శనివారం ఏర్పాటు చేస్తున్నట్లు ఎస్సై ప్రమోద్ కుమార్ తెలిపారు. అనంతరం ఎస్సై మాట్లాడుతూ.. ప్రస్తుత సమాజం సాంకేతికంగా అభివృద్ధి చెందుతున్న తరుణంలో దొంగలు, కేటుగాళ్లు కొత్త తరహాలో దొంగతనాలు, మోసాలు, నేరాలకు పాల్పడుతున్నారన్నారు. రోజురోజుకూ అసాంఘిక చర్యలు, అనైతిక చర్యలు పెరుగుతున్నాయని పేర్కొన్నారు. దీంతో నిఘా నేత్రాల అవశ్యకత ఎంతైనా అవసరం ఉందన్నారు. గ్రామాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసినట్లయితే పిల్లలు, యువత కూడా క్రమశిక్షణతో ఉంటారని తెలిపారు. దొంగతనాలు, నేరాలను సీసీ కెమెరాల ద్వారా గుర్తించి నిందితులను సులభంగా పట్టుకోవచ్చన్నారు.

కోర్టుల నందు సాంకేతిక ఆధారాలను చూపించవచ్చనని తెలిపారు. కాలనీల్లో, దుకాణం, వ్యాపార సముదాయాలు, భవన సముదాయాలు, నివాస గృహాలు తదితర వాటిల్లో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని కోరారు. పోలీస్ ఆధ్వర్యంలో కమ్యూనిటీ సెంటర్ల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు. గ్రామాల్లో సీసీ కెమెరాల ఏర్పాటుకు దాతలు ముందుకు రావాలని పిలుపునిచ్చారు.

# 11వ జోన్ క్రీడలు గురుకులంలో కోలాహలంగా ముగిసినవి

## క్రీడా స్పూర్తిని చాటుకున్న విద్యార్థులు.. విజేతలకు బహుమతులను ప్రధానం...



రాయపర్తి నవంబర్ 8 (వుదయం ప్రతినిధి): తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో ఈనెల 6 నుండి ప్రారంభమైన 11 జోనల్ క్రీడా పోటీలు శనివారం రోజున కోలాహలంగా ముగిసాయి. చివరి రోజు క్రీడా పోటీలు ఉత్సాహంగా జరిగాయి. క్రీడా పోటీలో గెలుపొందిన విద్యార్థులకు రాయపర్తి పాఠశాల ప్రిన్సిపాల్ ఎస్ సరిత తో పాటు వరంగల్ హనుమకొండ జిల్లాలకు చెందిన పాఠశాలల ప్రిన్సిపాల్స్ విజేతలకు బహుమతులను ప్రధానం చేశారు. భాగంగా అండర్ 14 అథ్లెటిక్స్ ఇండివిడ్యువల్ ఛాంపియన్షిప్ తొర్రూర్ సంకీర్తన, అండర్17 చందన శ్రీ మడికొండ , అండర్ 19 అశ్విని మహబూబాబాద్ 2 గెలుపొందారు. అథ్లెటిక్స్ ఓవరాల్ ఛాంపియన్షిప్ లో అండర్ 14 తొర్రూర్, అండర్ 17 మడికొండ, అండర్ 19 మడికొండ పాఠశాలలు అథ్లెటిక్ ఓరల్ ఛాంపియన్షిప్ అయ్యారు. గేమ్స్ ఓవరాల్ ఛాంపియన్షిప్ అండర్ 14 రాయపర్తి,అండర్ 17 పరకాల అండర్ 19 రాయపర్తి గేమ్స్ ఓవరాల్ ఛాంపియన్షిప్ గా నిలిచారు. గేమ్స్ అండ్ అథ్లెటిక్స్ ఓవరాల్ ఛాంపియన్షిప్ గా అండర్ 17 మడికొండ అండర్ 19 రాయపర్తి పాఠశాలలు విజేతలుగా నిలిచారు. అథ్లెటిక్ అండ్ గేమ్స్ అండర్ 14,17 అండ్ 19 ఓరల్ ఛాంపియన్షిప్ రాయపర్తి గెలుపొందింది. కోకో కబడ్డీ చెస్ క్యారమ్స్ హ్యాండ్ బాల్ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు మెడల్స్ తో పాటు జ్ఞాపికలను అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ ఎస్ సరితా మాట్లాడుతూ ఈనెల 6 నుండి ప్రారంభమైన 11 వ జోనల్ స్పోర్ట్స్ మీట్ ఎంతో విజయవంతంగా ముగిసిందని తెలిపారు. ఈ క్రీడా పోటీలకు 14 పాఠశాల నుండి 1190 మంది విద్యార్థులు పాల్గొన్నారు క్రీడా పోటీలనునిర్వహించామనితెలిపారు. క్రీడా పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు క్రీడా స్పూర్తిని ప్రదర్శించి ఎంతో గొప్పగా క్రీడలను ఆడాలని తెలిపారు. ఈ క్రీడా పోటీలకు సహకరించిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ క్రీడా పోటీల పర్యవేక్షణలో భాగంగా జెడ్ ఓ విద్యా రాణి కీలక పాత్ర వహించారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించిన అదనపు కలెక్టర్



రాయపర్తి నవంబర్ 8 (వుదయం ప్రతినిధి): మండలంలో ఐకెపి పిఏసి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను వరంగల్ జిల్లా అదనపు కలెక్టర్ సంధ్యారాణి సందర్శించి రైతులకు పలు చూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో డి ఎం సంధ్యా రాణి , ఏపీఎం రవీందర్, రెవిన్యూ ఇన్స్పెక్టర్ చంద్రమౌళి, సీసీ లు యాదగిరి, స్వామి, సేంటరించార్జీలు మరియు సెంటర్ కమిటీ మెంబర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ముఖ్యమంత్రి జన్మదిన వేడుకలు




బెల్లంపల్లి, నవంబర్8 (వుదయం ప్రతినిధి) :తాండూరు మండలం మాదారం టౌన్షిప్ లోని ఐఎన్టీయుసి కార్యాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆయా గ్రామ పంచాయతీ పరిధిలోని కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరై కార్యకర్తల సమక్షంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జిల్లా ఉపాధ్యక్షుడు సూరం రవీందర్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గట్టు మురళీధర్ రావు, మాజీ గ్రంథాలయ చైర్మన్ సల్వాజి మహేందర్ రావు ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం టౌన్షిప్ నుండి ఐబీ కేంద్రం వరకు పెద్ద ఎత్తున మోటార్ బైకు ర్యాలీ నిర్వహించారు ఐబీ కేంద్రంలో బాణ సంచాకాల్చి పెద్ద ఎత్తున జై రేవంత్ రెడ్డి అన్న అంటూ నినాదాలు చేస్తూ సంబరాలు నిర్వహించారు. అనంతరం రేవంత్ రెడ్డి జన్మదిన పురస్కరించుకొని ఐబి కేంద్రంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. వారు మాట్లాడుతూ. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రంలో సంక్షేమ పాలన వేగం పెరిగిందన్నారు. ప్రజల అవసరాలకే ప్రాధాన్యత ఇచ్చే విధానంతో ప్రభుత్వం ముందుకు సాగుతోందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఉద్యోగాలు సాధించిన వారికి పూలమాలలు శాలువాలతో వారిని ఘనంగా సత్కరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను ఆకర్షితులై కొంతమంది వివిధ పార్టీలకు చెందిన నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరగా వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మాజీ సింగిల్ విండో వైస్ చైర్మన్ రత్నాకర్ రావు, టిపిసిసి సభ్యులు చిలుముల శంకర్, యూత్ నాయకులు ఎం మహేందర్, మాజీ సర్పంచ్ లు దాగం శంకరమ్మ, సుభాష్, మాజీ జెడ్పిటిసి బండి పోశం, ఐఎన్ టి యు సి నాయకులు పేరం శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులతో పాటు అన్ని గ్రామపంచాయతీ పరిధిలోని కాంగ్రెస్ కార్యకర్తలు యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# గోదావరి నదిలో యువకుడు గల్లంతు

జన్నారం, నవంబర్ 8(వుదయం విలేఖరి) జన్నారం మండలంలోని పొనకల్ గ్రామంలో విషాదకరమైన గటన చోటుచేసుకుందని ఎస్సై గొల్లపెల్లి అనూష తెలిపారు. ఆమె తెలిపిన వివరాల ప్రకారం..ఇదే గ్రామానికి చెందిన వ్యాపారి గుండ లచ్చన్న రెండో కుమారుడు గుండ శ్రావణ్ కుమార్(33) గోదావరిలో స్నానానికి వెళ్లి గల్లంతయ్యాడు.నాయనమ్మ సంవత్సరిక కార్యక్రమం శుక్రవారం ముగించుకుని శనివారం ఉదయం గోదావరి స్నానానికి వెళ్ళి తన మిత్రునికి తన ఫోన్ లో ఫొటో తీయమని ఇచ్చి ఫొటో దిగుతుండగా కాలు జారీ గోదావరిలో పడిపోయాడు.మృతునికి ఇంకా వివాహం కాలేదు. గల్లంతైన మృతదేహం ఆచూకీ కోసం పోలీసులు,బంధువులు గోదావరి నీటి ప్రవాహంలో శనివారం సాయంత్రం వరకు కూడా వెతికిన ఆచూకీ లభించలేదు.మళ్లీ ఆదివారం ఉదయం గాలింపు చర్యలు ప్రారంభించనున్నట్లు ఎస్ ఐ తెలిపారు.ఈ విషయంపై తండ్రి లచ్చన్న ఫిర్యాదు మేరకు గాలింపు చర్యలు ముమ్మరం చేసినట్లు ఎస్సై పేర్కొన్నారు.


గల్లంతైన యువకుడు శ్రావణ్

# ఘనంగా సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు

బెల్లంపల్లి, నవంబర్8 (వుదయం ప్రతినిధి): సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు తాండూరు మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎండి ఈసా, మాజీ ఎంపీపీ సిరంగి శంకర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో 67 యూనిట్ల రక్తం సేకరించారు. అనంతరం కేక్ కట్ చేసి సీఎం కు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నిత్యం ప్రజాసేవలో నిమగ్నమవుతూ రాష్ట్రాభివృద్ధికి పాటుపడటంలో భగవంతుడు వారికి సంపూర్ణ ఆయురారోగ్యాలు ప్రసాదించాలని ఆకాంక్షించారు.. ప్రజలకు మరింత సుభిక్షంగా పాలన అందించేందుకు, రాబోయే కాలంలో కూడా ప్రజల ఆశయాలకు అనుగుణంగా రాష్ట్రాన్నిఉన్నత స్థాయికి తీసుకెళ్లేందుకు రేవంత్ రెడ్డికి మరింత శక్తిని ఇవ్వాలని ప్రార్థించారు.



అనంతరం అన్నదానం నిర్వహించి సుమంగళి ఫంక్షన్ హాల్ నుండి ఐబీ వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యూత్ అధ్యక్షుడు విష్ణు కళ్యాణ్, కాంగ్రెస్ నాయకులు కారుకూరి రాం చందర్, సూరిబాబు, నరేని స్వామి, జైన సాంబయ్య, మాసాడి తిరుపతి వివిధ గ్రామాల కార్యకర్తలు, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ మంచిర్యాల జిల్లా మేనేజ్మెంట్ కమిటీ సభ్యులు అభినవ సంతోష్ కుమార్, కాసర్ల శ్రీనివాస్ , బెల్లంపల్లి డివిజన్ సభ్యులు లక్ష్మీనారాయణ బ్లడ్ బ్యాంక్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయిలో ద్వితీయ బహుమతి అందుకున్న కిష్టాపూర్ జెడ్పి పాఠశాల విద్యార్థినిలు

జన్నారం, నవంబర్ 8(వుదయం విలేఖరి) జన్నారం మండలంలోని కిష్టాపూర్ ప్రభుత్వ పాఠశాలకు చెందిన విద్యార్థులు రాష్ట్రస్థాయిలో మంచి ప్రతిభ కనబరిచారని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు గుండ రాజన్న తెలిపారు. తెలంగాణ రాష్ట్ర కళోత్సవాలలో భాగంగా రాజేంద్రనగర్లోని తెలంగాణ ఇన్స్టిట్యూట్ ఆఫ్ రూరల్ డెవలప్మెంట్ హైదరాబాద్ వేదికగా నిర్వహించిన "ట్రెడిషనల్ స్టోరీ టెల్లింగ్" లో గైడ్ టీచర్స్ బాణావత్ ప్రకాష్, దాముఖ కమలాకర్ ల సహకారంతో రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొన్న



విద్యార్థినులు ఎస్.అరవింద రాణి,కే.వర్షిత లు రెండో బహుమతితో పాటు మూడు వేల రూపాయల నగదును రాష్ట్ర జాయింట్ డైరెక్టర్ చేతుల మీదుగా అందుకున్నారు.వీరిని డిఈఓ యాదయ్య,ఎంఈఓ విజయ్ కుమార్,పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు అభినందించారు.

# టెట్ మినహాయింపుకై విద్య హక్కు చట్టం నిబంధన 23ని సవరించాలి: ఏ. వెంకట్, టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి.



మధిర,నవంబర్8 (వుదయం ప్రతినిధి)ఎంతో ఒత్తిడిని జయించి ఉద్యోగాలుగా ఉపాధ్యాయులుగా నియామకమై దశాబ్దాల కాలం పాటు సేవలందించి రిటైర్ అవుతున్న ఉపాధ్యాయులు దాచుకున్న నగదు చెల్లింపులో రాష్ట్ర ప్రభుత్వం అలసత్వం వహిస్తున్నదని ఇది సరికాదని తక్షణమే అప్పు చేసిన ఉద్యోగ ఉపాధ్యాయుల బకాయిలు చెల్లించాలని టిఎస్ యుటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏ వెంకట్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. టీవీఎం జెహెచ్ఎస్ మధిర కేంద్రంగా సంఘ మండల అధ్యక్షులు బందారు నాగరాజు అధ్యక్షతన జరిగిన మండల మహాసభలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏ వెంకట్ మరియు జిల్లా అధ్యక్షులు షేక్ రంజాన్ లు మాట్లాడుతూ కేంద్రం రెండేళ్ల పాటు ఆలస్యంగా ఏర్పాటుచేసిన 8 వ వేతన సంఘం నియామకంలోని నిబంధనలు పిఆర్సి, డిఏ పెంపుదల వర్తించకపోవడం పెన్షనర్ల పొలిటిక్స్ శాపంగా మారాయి అన్నారు. ఈ సందర్భంగా ఐటీ స్లాబులు సవరించాలని, టెట్ సమస్య పరిష్కారానికి విద్యకు చట్టంలోని సెక్షన్ 23 సవరింపు మార్గం అని అందుకే కేంద్ర ప్రభుత్వం చొరవ చూపాలని కోరారు. ఉన్నతాధికారుల అసంబద్ధమైన రేషనలైజేషన్ వర్క్ ఎడ్జస్ట్మెంట్ జీవోలు, రివ్యూ మీటింగ్ లతో తరచూ ఉపాధ్యాయులను ఇబ్బందులకు గురిచేయటం జరుగుతున్నదని అన్నారు. విద్యారంగా అభివృద్ధి పాఠశాల అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తున్న ఉపాధ్యాయుల పాలిట ఈ కఠినమైన వైఖరి సరికాదన్నారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శులు షేక్ నాగూర్ వలి, అనువోజుల కోటేశ్వరరావు,గుగులోత్ రామకృష్ణ ప్రాంతీయ కార్యాలయం కన్వీనర్ ఏ వినోద రావు, పూర్వ జిల్లా కార్యదర్శి ఆర్ లక్ష్మణరావు, టాప్రా నాయకులు మీరాఖాన్ మండల కమిటీ సభ్యులు మరియు మధిర మండల ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా సీఎం పుట్టినరోజు వేడుకలు



జన్నారం, నవంబర్ 8(వుదయం విలేకరి) తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పుట్టినరోజును జన్నారం మండల కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. శనివారం రోజున జన్నారం పట్టణంలోని పిఆర్టీయు భవన్ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 56వ పుట్టినరోజును మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ముజాఫర్ అలీ ఖాన్, నాయకులతో కలిసి కేక్ కట్ చేసి మిఠాయిలు పంచారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజల సంక్షేమ దిశగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి దిశగా తీసుకువెళ్తున్నారని అన్నారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ నాయకులు ముఖ్యమంత్రి కి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ముజాఫర్ అలీ ఖాన్, ప్రధాన కార్యదర్శి మేకల మాణిక్యం, మార్కెట్ కమిటీ చైర్మన్ దుర్గం లక్ష్మీనారాయణ, మాజీ ఎంపీటీసీ దాముఖ మమత కరుణాకర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు,కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఇసాక్, మచ్చ శంకరయ్య, మాజీ నీటి సంఘం చైర్మన్ గాజుల నత్తన్న కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# దమ్మపేట పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్ష పదవికి నామినేషన్లు సమర్పణ



దమ్మపేట నవంబర్ 8 (వుదయం ప్రతినిధి) భద్రాద్రి కొత్తగూడెం జిల్లాదమ్మపేట పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్ష పదవికి నామినేషన్లు ఘనంగా దాఖలయ్యాయి. సంఘానికి చెందిన సభ్యులు మండవల్లి సురేష్, చిన్ని ప్రసాద్, బొచ్చు రవిచంద్ర, కొలిశెట్టి ప్రదీప్ లు తమ నామినేషన్ పత్రాలను ఎలక్షన్ అధికారి దారా మల్లికార్జునరావు కు అందజేశారు. ఈ సందర్భంగా అభ్యర్థులు తమకు సంఘ సభ్యుల ఆశీర్వాదం లభిస్తే సంఘ అభివృద్ధి కోసం కృషి చేస్తామని తెలిపారు. పట్టణ ఆర్యవైశ్య సంఘంలో ఎన్నికల వేడి మొదలైందని, సభ్యులలో ఆసక్తి నెలకొంది. ఈ కార్యక్రమంలో పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు ధారా ప్రసాద్, నారా వెంకటేష్, సాయిరాం, ప్రదీప్, మాడ లక్ష్మీనారాయణ, తదితరులు పాల్గొన్నారు

# శ్రమతోనే కాదు క్రీడలతోనూ సత్తా చాటాలి

బెల్లంపల్లి, నవంబర్8 (వుదయం ప్రతినిధి): శ్రమతో బొగ్గు ఉత్పత్తి లో ప్రతిభ చూపుతున్న సింగరేణి ఉద్యోగులు తమ నైపుణ్యాన్ని ప్రదర్శించి క్రీడా పోటీల్లోనూ సత్తా చాటాలని బెల్లంపల్లి ఏరియా ఎస్ ఓ టూ జీఎం కె రాజమల్లు అన్నారు. డబ్ల్యుపిఎస్%జిఏ 92వ వార్షిక క్రీడా పోటీల్లో భాగంగా శనివారం గోలేటిలోని శ్రీ భీమన్న మైదానంలో నియర్ బై ఫుట్ బాల్ పోటీలను డిజిఎం (ఐఈ) ఉజ్వల్ కుమార్ బెహారా తో ఆయన కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బెల్లంపల్లి, మందమర్రి ఏరియాల ఉద్యోగ క్రీడాకారులు ప్రతి దినం నైపుణ్యాన్ని పెంపొందించుకుంటూ సమిష్టిగా పోటీల్లో పాల్గొని కోల్ ఇండియా స్థాయిలో



రాణించాలని అన్నారు. గతంలో పతకాలు సాధించిన సీనియర్ క్రీడాకారులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఏ ఐబిటియుసి నాయకుడు జగ్గయ్య, స్పోర్ట్స్ సూపర్వైజర్ అశోక్, స్పోర్ట్స్ కోఆర్డినేటర్ అన్వేష్, జనరల్ కెప్టెన్ కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# నిత్యజీవిత ఉపకరణాల దీర్ఘకాల మన్నికకు రాగి దోహదం

హనుమకొండ, నవంబర్ 08 (వుదయం జిల్లా ప్రతినిధి) : ఒక ఇంట్లోకి అడుగుపెడితే, అందరికీ సువరిచితమైన వరికరాలు కనిపిస్తాయి. సున్నితంగా తిరుగుతున్న సీలింగ్ ఫ్యాన్, మూలలో నడుస్తున్న ఫ్రిజ్, వారానికొకసారి పని కోసం సిద్ధంగా ఉన్న వాషింగ్ మెషిన్, లేదా వేడిని తట్టుకుంటూ ఉండే ఎయిర్ కండిషనర్....ఇవే ఆధునిక జీవితానికి వెన్నెముక. మనం వీటిపై ప్రతిరోజూ ఆధారపడతాం, కానీ వీటిలో కొన్ని ఎందుకు ఎక్కువ వకాలం పనిచేస్తాయో..లేదా ఎందుకు త్వరగా చెడిపోతాయో అని మనం అరుదుగా ఆలోచిస్తాం. చాలా మంది వినియోగదారులు ధర ఆధారంగా ఇంట్లో వాడే విద్యుత్ ఉపకరణాలను ఎంచుకుంటారు. తక్కువ ధరలో ఉత్తమమైనదాన్ని తీసుకోవడం సహజమే. కానీ ఒక ఉపకరణం అసలు విలువ దాని ప్రారంభ ధరలో కాకుండా, అది ఎంతకాలం పనిచేస్తుందో, ఎంత విద్యుత్ వాడుతుందో, ఎంత తరచూ దాన్ని మరమ్మతు చేయాల్సి వస్తుందో అనేదానిలో ఉంటుంది. మొదట చవకగా కనిపించే పరికరం, తరచుగా మరమ్మత్తుల వల్లో లేదా విద్యుత్ బిల్లు పెరిగినప్పుడు, అత్యంత ఖరీదైనదిగా మారిపో తుంది. ఈ యంత్రాల లోపల, వాటి పనితీరు, ఆయుష్షును నిర్ణ యించే ఒక దాగిన పదార్థం ఉంది. అదే రాగి, మనకు కనిపించకపో యినా, ఇది ఫ్యాన్లు, పంపులు, కంప్రెసర్లు నడిపే మోటార్లలో చుట్టు కుని ఉంటుంది. నిజానికి రాగి మన ఇళ్లలో నిశ్శబ్దంగా పని చేసే హీరోలాంటిదని చెప్పవచ్చు. అందువల్ల మన ప్రాంతంలో వేడి, తేమ వాతావరణంలో కూడా పరికరాలు సున్నితంగా పనిచేస్తాయి. యంత్రాలు ఎక్కువకాలం పనిచేస్తే, కుటుంబాలు వాటి మరమ్మతు లకూ, మార్పులకూ తక్కువ ఖర్చు చేస్తారు, అలాగే వ్యర్థాలు కూడా తక్కువగా చెత్తమైదానాల్లో చేరతాయి. పరికరాల దీర్ఘాయుష్షు కేవలం సౌకర్యం గురించే కాదు.. ఇది పర్యావరణంపై ప్రభావం కూడా తగ్గిస్తుందని చెప్పవచ్చు. ఎక్కువకాలం పనిచేసే యంత్రాలు ఎలక్ట్రానిక్ వ్యర్థాలను తగ్గిస్తాయి, కొత్త ముడిసరుకులపై డి మాండ్ను తగ్గి స్తాయి. వాటిని రీసైకిల్ చేసే సమయానికీ, రాగి వంటి పదార్థాలు తమ నాణ్యత కోల్పోకుండా మళ్లీ వాడుకోవచ్చు. ఇది భారతదేశం వనరులను సమర్థంగా వినియోగించే సర్క్యులర్ ఆర్థిక వ్యవస్థ వైపు అడుగులు వేయడంలో సహాయపడుతుంది. కుటుంబాల కోసం, దీర్ఘ కాలం పనిచేసే ఉత్పత్తులను ఎంచుకోవడం అంటే తక్కువ దెబ్బతినే పరికరాలు, తక్కువ విద్యుత్ బిల్లు వస్తుంది.దేశ ప్రతి కోసం, ఇది తక్కువ వ్యర్థాలు, వనరుల సమర్థవంతమైన వినియోగం, స్థిరమైన జీవన విధానం వైపు దృఢమైన అడుగు అని చెప్పవచ్చు.

# ఘనంగా కస్తాల దేవిక పుట్టినరోజు వేడుకలు.



మధిర,నవంబర్8(వుదయం ప్రతినిధి) మధిర స్విమ్మింగ్ అసోసియేషన్ అధ్యక్షులు జంగా నరసింహారెడ్డి సభ్యులు అందరూ సాయిబాబా ఫంక్షన్ హాల్ లో కేక్ కటింగ్ చేసి స్వీట్లు పంచి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్.వి.సిండికేట్ నిర్వాహకులు ఆర్ వి అయ్యప్ప స్వాములు పాల్గొన్నారు స్విమ్మింగ్ సభ్యులు కస్తాల దేవికకు నిండు నూరేళ్లు జరుపుకోవాలని ఆశీర్వదించిన జంగా శ్రీనివాస్ రెడ్డి, వేమూల ఆంజనేయులు, తూమాటి రాజా, ఆదూరి అబ్రహం, లింగంపల్లి అప్పారావు, చల్లా సత్యనారాయణ, కోలగాని ప్రసాదరావు, జింకల కోటేశ్వరరావు, కళ్యాణ పున్నయ్య ఇన్స్పాల్ రాము, శీలం శ్రీనివాసరెడ్డి, ఎలమందరావు, షేక్ జానీ, నంబూరి మురళి, మాచర్ల శ్రీను,సామినేని సాంబ స్వామి, ఉప్పు సుబ్బారావు, బ్రహ్మయ్య వందనపు దేవికి, దాచేపల్లి రాము, వట్టే సైదులు, నాగేశ్వరరావు, కొత్తూరు నరసింహారావు, రామకృష్ణ, బిల్లి స్వామి తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు ఉచితంగా నోట్ బుక్స్ బ్యాగ్స్ షూస్ పంపిణీ చేసిన జిఎం శ్రీనివాస్

సత్తుపల్లి నవంబర్ 8 (వుదయం ప్రతినిధి) సింగరేణి సత్తుపల్లి ఏరియా జనరల్ మేనేజర్ చింతల శ్రీనివాస్ శనివారం సత్తుపల్లి మండల పరిధిలోని కిష్టారం గ్రామం ఎస్సీ కాలనీ ఎంపీపీ ఎస్ పాఠశాలలో చదువుతున్న 135 మంది విద్యార్థులకు సింగరేణి సి ఎస్ ఆర్ నిధులతో నోట్ బుక్స్ స్కూల్ బ్యాగ్స్, షూస్, సాక్స్, టై బెల్టులు ఉచితంగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులతో మాట్లాడుతూ మంచిగా చదువుకోవాలని ఉన్నత స్థాయికి ఎదగాలని కోరారు.కార్యక్రమంలో కిష్టారం ఓసి పి ఓ ఏజీఎం నరసింహారావు , నరుకుల్ల రవికుమార్ జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.



# అంగరంగవైభవంగా ఆర్యవైశ్య జర్నలిస్టులకు జరిగిన ఘన సన్మానం.





మధిర,నవంబర్8(వుదయం ప్రతినిధి) సికింద్రాబాద్ వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ వారి ఆధ్వర్యంలో శనివారం నాడు కాకగూడ సికింద్రాబాద్ నందు తెలంగాణ స్టేట్స్ ఆర్యవైశ్య విలేకరులను, యూట్యూబ్, సోషల్ మీడియా ప్లాట్ఫారం యూట్యూబ్, యాప్ ఆధారిత న్యూస్ చైన్లలో పాత్రికేయులుగా కృషి చేస్తున్న జర్నలిస్టులకు,వీడియో షూట్, వీడియో ఎడిటింగ్ అందరిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ ఇరుకుళ్ల రామకృష్ణ , వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ వైస్ ప్రెసిడెంట్ దోసపాటి వెంకటేశ్వరరావు, మధిర ఆర్యవైశ్యులలో వుదయం స్టాఫ్ రిపోర్టర్ పల్లపోతు ప్రసాదరావు, తెలుగు ప్రభ స్టాఫ్ రిపోర్టర్ వేముల నవీన్ కుమార్ లను ఘనంగా సన్మానించారు.మధిర ఆర్యవైశ్య జర్నలిస్టులకు సన్మాన గ్రహీతలకు మధిర ప్రధాన ప్రెస్ క్లబ్ అభినందనలు. హైదరాబాదులో వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో సన్మానం పొందిన మధిర ప్రధాన ప్రెస్ క్లబ్ కోశాధికారి పల్లపోతు ప్రసాదరావు, ప్రచార కార్యదర్శి వేముల నవీన్ కుమార్ లన్ను మధిర ప్రధాన ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు పాగి బాలస్వామి, చేకూరి వినోద్ మరియు ప్రధాన ప్రెస్ క్లబ్ కమిటీ ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.

# విద్యార్థులు ఆత్మ విశ్వాసంతో ముందడుగు వేయాలి.

**డా. భరత్ కుమార్ మానసిక వైద్య నిపుణులు. జనరల్ వైద్య కళా శాల నర్సంపేట**

నర్సంపేట , నవంబర్ 08 (వుదయం ప్రతినిధి): జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల నర్సంపేటలో ప్రధానోపాధ్యాయుల పోడెం. కాంతా రావు అధ్యక్షతన పాఠశాల లోని విద్యార్థులకు " మానసిక ఆందోళనలు, కారణాలు, పరిష్కారాలు అనే అంశం పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నర్సంపేట జనరల్ వైద్య కళాశాల మానసిక వైద్య నిపుణులు డా. భరత్ కుమార్ ముఖ్య అతిథి గా హాజరై వారు మాట్లాడుతూ మానసిక ఆందోళనకు కారణాలైన అతిగా ఊహించుకోవడం, చెడు వ్యసనాలకు లోనుకావడం, సరైన ప్రణాళిక లేకపోవడం, అనవసరమైన సామాజిక మాధ్యమాలకు ఆకర్షితులు కావడం, తల్లి తండ్రులు, ఉపాధ్యాయుల మార్గదర్శకాలను పట్టించుకోకపోవడం అని తెలియజేసారు. వీటినుండి



బయటపడాలంటే ఆత్మ విశ్వాసంతో, సరైన ప్రణాళికతో, అవసరం మేరకే సామాజిక మాధ్యమాలను వాడకం, మంచి - చెడు బేరీజు వేసుకోవడం అనే అంశాలు ఉత్తమమైనవని తెలిపారు. ఈ కార్యక్రమంలో 320 మంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొనగా పాఠశాల ఉపాధ్యాయ బృందం వి. అరుణ కుమారి బి. సురేష్ కుమార్, యస్. రవీందర్ రెడ్డి. పి. రాధిక. ఎ. రవి. యస్. మల్లయ్య. యల్. భాస్కర్. బి. రాజ మౌళి, యం. రమేష్, ఎ. సుజాత, కె. స్వామి, యస్. స్వరూప,కె. పద్మ, వి. శ్రీలత.ఎ. దివ్య తదితరులు పాల్గొన్నారు.

సింగరేణి

# కిష్టారం ఓసి పిఓగా సునీల్ కుమార్ వర్మ




సత్తుపల్లి నవంబర్ 8 (వుదయం ప్రతినిధి) సింగరేణి కొత్తగూడెం ఏరియా రీసెర్చ్ అండ్ డెవలప్మెంట్ డిప్యూటీ జనరల్ మేనేజర్ గా విధులు నిర్వహిస్తున్న సునీల్ కుమార్ వర్మ సత్తుపల్లి సింగరేణి కిష్టారం ఓపెన్ కాస్ట్ ప్రాజెక్ట్ అధికారిగా బదిలీ అయ్యారు. సోమవారం బాధ్యతలు చేపట్టనున్నట్లు సత్తుపల్లి ఏరియా జనరల్ మేనేజర్ చింతల శ్రీనివాసరావు తెలిపారు. ప్రస్తుతం కిష్టారం పిఓగా విధులు నిర్వహించిన నరసింహారావు ఏజీఎం గా ప్రమోషన్ రావడంతో కొత్తగూడెం ఏరియా వీకే ఓ సి బదిలీపై వెళ్లనున్నారు.




# బిజినెస్





## ఎస్ఐఆర్‌పై 11న అత్యవసర విచారణ

న్యూఢిల్లీ : బీహార్‌లో ప్రారంభించిన తొలిదశ, దేశవ్యాప్తంగా ప్రారంభమైన రెండో దశ ఓటర్ల జాబితాల ప్రత్యేక సమగ్ర పరిశీలన (ఎస్ఐఆర్)లపై ఈ నెల 11న విచారణ జరుపుతామని, పిటిషనర్ల వాదనలను వింటామని సుప్రీంకోర్టు శుక్రవారం తెలిపింది. జూన్ 24న బీహార్ శాసనసభ ఎన్నికలకు ముందు ప్రారంభించిన, తమిళనాడు, పశ్చిమ బెంగాల్, కేరళ, పుదుచ్చేరి సహా 12 రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలలో 51 కోట్ల మంది ఓటర్లకు సంబంధించి ఈ నెలలో ప్రారంభమైన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) అమలు చట్టబద్ధతపై వివరణాత్మక వాదనలపై విచారణ అత్యవసరమని నిర్ణయించింది. న్యాయమూర్తులు సూర్యకాంత్, జాయ్‌మాల్యా బాగ్చీలతో కూడిన ధర్మాసనం న్యాయవాదులు ప్రశాంత్ భూషణ్, నేహా రాఠీ మౌఖికంగా ప్రస్తావించిన తర్వాత ఈ మేరకు నిర్ణయం తీసుకుంది. ఈ నెల 4న ఎస్ఐఆర్ కేసు జాబితా చేయబడినప్పటికీ, రాజ్యాంగ ధర్మాసనంలోని ఇద్దరు న్యాయమూర్తులు మరో కేసును విచారించాల్సి ఉండటంతో హాజరు కాలేకపోయారు. తమిళనాడులోని ద్రావిడ మున్నేట్ర కజగం (డిఎంకె) తరఫున న్యాయవాది వివేక్ సింగ్ సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి బిఆర్ గవారు నేతృత్వంలోని బెంచ్ ముందు ఎస్ఐఆర్ పిటిషన్‌ను ప్రస్తావించారు. ఈ నెల 11న జాబితాలో ఇతర పిటిషన్లతో పాటు ఈ పిటిషన్‌పైనా రాజ్యాంగ ధర్మాసనం ఎదుట విచారణ జరుగుతుందని ధర్మాసనం తెలిపింది.

## 2025-26లో వృద్ధి 6.8 శాతంపైనే దేశ ఆర్థిక వృద్ధి



ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2025-26)లో 6.8 శాతాన్ని మించే వీలుందని ముఖ్య ఆర్థిక సలహాదారు వి.అనంత నాగేశ్వరన్ తెలిపారు. వస్తు, సేవల పన్ను (జీఎస్‌టీ) రేటు తగ్గింపు, ఆదాయ పన్ను రాయితీలు వినియోగాన్ని ప్రోత్సహించి, వృద్ధికి దోహదం చేస్తాయని పేర్కొన్నారు. ఒక ప్రైవేటు కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఆర్థిక సర్వేలో 6.3-6.8 శాతం వృద్ధిని అంచనా వేశామని, ఇప్పుడు 6.8 శాతానికి మించి సాధించగలమనే విశ్వాసం వచ్చిందన్నారు. రెండో త్రైమాసిక గణాంకాలు వచ్చిన తర్వాత 7 శాతానికి దగ్గరగా వెళ్లే అవకాశమూ ఉందని పేర్కొన్నారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం మొదటి త్రైమాసికంలో దేశ జీడీపీ 7.8 శాతం వృద్ధి సాధించింది. వ్యవసాయం, వాణిజ్యం, ఆతిథ్యం, ఆర్థిక సేవలు, స్థిరాస్తి రంగాలు బలంగా ఉన్నాయని నాగేశ్వరన్ వెల్లడించారు. గత ఆర్థిక సంవత్సరం జనవరి-మార్చిలో 8.4 శాతం వృద్ధి నమోదయిందనీ, అదే సమయంలో చైనాలో 5.2 శాతం వృద్ధి ఉన్నట్లు తెలిపారు. దీంతో భారత్ ప్రపంచంలో వేగంగా వృద్ధి చెందుతున్న ప్రధాన ఆర్థిక వ్యవస్థగా కొనసాగుతుందన్నారు. భారత్-అమెరికా మధ్య ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందం (బీటీఏ) త్వరలో పూర్తయితే, వృద్ధి అంచనాలు మరింత బలపడతాయని పేర్కొన్నారు.

## నవ లిమిటెడ్‌కు రూ.177.5 కోట్ల లాభం




నవ లిమిటెడ్ ఈ ఆర్థిక సంవత్సరం రెండో త్రైమాసికానికి కన్సాలిడేటెడ్ ఖాతాల ప్రకారం రూ.989.7 కోట్ల ఆదాయం, రూ.177.5 కోట్ల నికర లాభం ఆర్జించింది. వాటాదార్లకు కంపెనీ యాజమాన్యం 300 శాతం (రూ.3) మధ్యంతర డివిడెండ్ ప్రకటించింది. కంపెనీ సొంత అవసరాల కోసం ఒడిశాలో ఉన్న 60 మెగావాట్ల విద్యుత్తు కేంద్రం (క్యాప్టివ్ పవర్ ప్లాంట్), ఈ నెల 1వ తేదీ నుంచి స్వతంత్ర విద్యుత్తు కేంద్రం (ఐపీపీ) గా మారినట్లు, దీనివల్ల ఆదాయం పెరిగే అవకాశం ఏర్పడినట్లు కంపెనీ వివరించింది. జాంబియాలో కంపెనీకి చెందిన అనుబంధ సంస్థ, ఎంఈఎల్ (మాంబా ఎనర్జీ లిమిటెడ్) నుంచి ఈ రెండో త్రైమాసికంలో 30 మిలియన్ డాలర్లు (దాదాపు రూ.260 కోట్లు) లభించినట్లు పేర్కొంది. దీంతో పెండింగ్ బకాయిలు 55.5 మిలియన్ డాలర్లకు తగ్గిపోయాయి. జాంబియాలో చేపట్టిన అవకాడో ప్లాంటేషన్ నుంచి ఈ ఆర్థిక సంవత్సరం ద్వితీయార్ధంలో ఆదాయాలు కనిపిస్తాయని కంపెనీ తెలియజేసింది.

## లక్ష దాటిన సాఫ్ట్‌వేర్ కొలువుల తొలగింపులు




అమెజాన్, ఇంటెల్, టీసీఎస్, మైక్రోసాఫ్ట్, యాక్సెంచర్ వంటి సంస్థలు వేలాది ఉద్యోగాలకు మంగళం పాడుతున్నాయి. అమెజాన్ తన చరిత్రలోనే అతిపెద్ద ఉద్యోగాల కోతకు సిద్ధమైంది. ఆపరేషన్స్, హెచ్ఆర్, విభాగాల్లోని 14 వేల కార్పొరేట్ ఉద్యోగాలు సహా మొత్తం 30 వేల మందిని తొలగిస్తోంది. కంపెనీని 'ప్రపంచంలోనే అతిపెద్ద స్టార్టప్‌లా' నడపాలని లక్ష్యంగా పెట్టుకున్నామనీ, ఏఐపై భారీగా పెట్టుబడులు పెడుతున్నామని సీఈఓ ఆండీ జాస్సీ తెలిపారు. చిప్‌మేకర్ ఇంటెల్ కూడా 24 వేల ఉద్యోగాలను అంటే మొత్తం సిబ్బందిలో 22 శాతం తగ్గించనుంది. పీసీలకు డిమాండ్ తగ్గడంతో ఎన్వీడియా, ఏఎండీ వంటి పోటీదారులతో ఇంటెల్ ఇబ్బందులు ఎదుర్కొంటుంది. ఖర్చులను తగ్గించుకునేందుకు ఈ నిర్ణయం తీసుకుంది. భారత ఐటీ దిగ్గజం టీసీఎస్ సైతం తన చరిత్రలోనే అత్యంత భారీ ఉద్యోగాల కోతను ప్రకటించింది. సెప్టెంబర్ 2025తో ముగిసిన త్రైమాసికంలో 19,755 మందిని తొలగించింది. దీంతో కంపెనీ ఉద్యోగుల సంఖ్య 2022 తర్వాత మొదటిసారిగా 6 లక్షల దిగువకు చేరింది. ఏఐ ఆధారిత ఆటోమేషన్‌పై దృష్టి సారించడమే దీనికి కారణం. యాక్సెంచర్, మైక్రోసాఫ్ట్ కూడా వేలాది మందిని తొలగించాయి. ఏఐ, క్లౌడ్ సేవలపై పెట్టుబడులను పెంచేందుకు మైక్రోసాఫ్ట్ 9 వేల మందిని, కస్టమర్ సేవలను ఏఐ ఆటోమేట్ చేస్తుండటంతో సేల్స్‌ఫోర్స్ 4 వేల మందిని తొలగించాయి. సిస్కో, గూగుల్, మెటా, ఒరాకిల్ కూడా ఏఐని కేంద్రంగా చేసుకుని పునర్వ్యవస్థీకరణలో భాగంగా ఉద్యోగులను తగ్గించాయి. ఈ లేఆఫ్స్ ట్రెండ్ కేవలం టెక్ కంపెనీలకే పరిమితం కాలేదు. కంపెనీలు ఏఐ టూల్స్‌పై బిలియన్ల కొద్దీ డాలర్లు పెట్టుబడి పెడుతుండగా, మరోవైపు సంప్రదాయ ఉద్యోగాలను తగ్గించుకోవాల్సి వస్తుండటం టెక్ రంగంలో కొత్త సవాలుగా మారింది.

## కొత్త వివాదంలో మెటా



ప్రముఖ సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ సంస్థ మెటా కొత్త వివాదంలో చిక్కుకుంది. గతేడాదిలో కంపెనీ మొత్తం ఆదాయంలో దాదాపు 10 శాతం ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్, వాట్సాప్ వంటి యాప్‌లలో స్కామ్‌లు, నిషేధిత వస్తువులు, మోసపూరిత కంటెంట్‌తో సంబంధం ఉన్న యాడ్స్ నుంచి వస్తున్నట్టు కంపెనీ తెలిపింది. ఈ మేరకు కంపెనీ అంతర్గత డాక్యుమెంట్లలో పొందుపర్చినట్టు రాయిట్స్ కథనం పేర్కొంది. 2024, డిసెంబర్ నాటి డాక్యుమెంట్‌లో మెటా తన ప్లాట్‌ఫామ్‌లు ప్రతిరోజూ 15 బిలియన్ డాలర్ల(మన కరెన్సీలో రూ. 1.33 లక్షల కోట్లు) 'అధిక రిస్క్' స్కామ్ యాడ్స్‌ను చూపిస్తుంది. అవి మోసపూరితమైనవని స్పష్టంగా ఉంటాయి. కేవలం ఇలాంటి స్కామ్ యాడ్స్ నుంచే మెటా ప్రతి సంవత్సరం సుమారు 7 బిలియన్ డాలర్ల(రూ. 62 వేల కోట్లకు పైనే) వార్షిక ఆదాయాన్ని సంపాదిస్తున్నట్టు వివరించింది. ఇదే సమయంలో మెటా ఇంటర్నల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ సిస్టమ్స్ అనుమానిత స్కామ్ యాడ్స్‌తో ఎలా వ్యవహరించాయనే విషయాలు కూడా ఈ డాక్యుమెంట్లలో ఉన్నాయి. చాలా ఎక్కువ రిస్క్ (95 శాతం లేదా అంతకంటే ఎక్కువ మోసం జరిగే అవకాశం) ఉన్న యాడ్స్‌ను మెటా పూర్తిగా నిషేధిస్తుంది. కానీ, అంతకంటే తక్కువగా ఉంటే, సదరు యాడ్స్‌ను ప్లాట్‌ఫామ్‌లో కొనసాగేందుకు అనుమతి ఉంటుంది. వాటికి అధిక ఛార్జీలను మెటా వసూలు చేస్తుంది. 2025 నాటికి ప్రపంచవ్యాప్తంగా 13.4 కోట్లకు పైగా స్కామ్ ప్రకటనలను తొలగించామని, గత 18 నెలల్లో స్కామ్ యాడ్స్‌పై వినియోగదారుల నుంచి వచ్చే ఫిర్యాదులు 58 శాతం తగ్గించామని కంపెనీ చెబుతోంది. ఇదే సమయంలో స్కామ్, నిషేధిత ప్రకటనల నుంచి వచ్చే ఆదాయంలో వాటాను 2024లో 10.1 శాతం నుంచి 2025 చివరి నాటికి దాదాపు 7.3 శాతానికి, ఆపై 2026లో 6 శాతానికి, 2027 నాటికి 5.8 శాతానికి తగ్గించే లక్ష్యాకు నిర్దేశించినట్టు మెటా వెల్లడించింది.

## గబ్బాలో వర్షంతో ఆగిన మ్యాచ్



భారత్, ఆస్ట్రేలియా మధ్య జరుగుతున్న ఐదు టీ20 మ్యాచ్‌ల సిరీస్‌లో చివరిదైన, నిర్ణయాత్మక మ్యాచ్‌కు బ్రిస్బేన్‌లోని గబ్బా స్టేడియం ఆతిథ్యం ఇస్తోంది. ఈ మ్యాచ్‌లో ఆస్ట్రేలియా కెప్టెన్ మిచెల్ మార్ష్ టాస్ గెలిచి ముందుగా ఫీల్డింగ్ ఎంచుకున్నాడు. అయితే, భారత ఓపెనర్లు అభిషేక్ శర్మ, శుభ్‌మన్ గిల్ విధ్వంసక బ్యాటింగ్‌తో స్కోరు బోర్డును పరుగులు పెట్టించారు. భారత్, ఆస్ట్రేలియా మధ్య జరుగుతున్న ఐదు టీ20 మ్యాచ్‌ల సిరీస్‌లో చివరిదైన, నిర్ణయాత్మక మ్యాచ్‌కు బ్రిస్బేన్‌లోని గబ్బా స్టేడియం ఆతిథ్యం ఇస్తోంది. ఈ మ్యాచ్‌లో ఆస్ట్రేలియా కెప్టెన్ మిచెల్ మార్ష్ టాస్ గెలిచి ముందుగా ఫీల్డింగ్ ఎంచుకున్నాడు. అయితే, భారత ఓపెనర్లు అభిషేక్ శర్మ, శుభ్‌మన్ గిల్ విధ్వంసక బ్యాటింగ్‌తో స్కోరు బోర్డును పరుగులు పెట్టించారు. కానీ, దురదృష్టవశాత్తూ వర్షం కారణంగా ఆట తాత్కాలికంగా నిలిచిపోయింది. ఆట ఆపే సమయానికి భారత్ 4.5 ఓవర్లలో వికెట్ నష్టపోకుండా 52 పరుగులు చేసింది. సూర్యకుమార్ యాదవ్ నేతృత్వంలోని టీమిండియా సిరీస్‌ను కైవసం చేసుకోవాలనే లక్ష్యంతో బరిలోకి దిగింది. భారత్, ఆస్ట్రేలియా మధ్య జరుగుతున్న ఐదవ టీ20 మ్యాచ్‌లో ఆస్ట్రేలియా టాస్ గెలిచి ఫీల్డింగ్ ఎంచుకుంది. భారత జట్టు బ్యాటింగ్‌కు దిగింది. భారత ఓపెనర్లు అభిషేక్ శర్మ, శుభ్‌మన్ గిల్ మొదటి ఓవర్ నుంచే ఆస్ట్రేలియా బౌలింగ్‌పై దూకుడుగా ఆడారు. బెన్ ద్వార్షుయిస్ వేసిన తొలి ఓవర్‌లో 11 పరుగులు వచ్చాయి. తొలి ఓవర్‌లోనే అభిషేక్ శర్మకు లైఫ్ లైన్ లభించింది. ఐదో బంతికి గ్లెన్ మాక్స్‌వెల్ సులువైన క్యాచ్‌ను నేలపాలు చేశాడు. భారత వైస్-కెప్టెన్ శుభ్‌మన్ గిల్ దూకుడు వైఖరి కనబరిచాడు. ద్వార్షుయిస్ వేసిన మూడో ఓవర్‌లో అతను ఏకంగా నాలుగు ఫోర్లు బాదాడు. ఓపెనర్లు ధాటిగా ఆడుతున్న సమయంలో గబ్బాలో వర్షం అంతరాయం కలిగించింది. 4.5 ఓవర్ల వద్ద ఆటను నిలిపివేయాల్సి వచ్చింది. ఆ సమయంలో భారత్ స్కోరు వికెట్ నష్టపోకుండా 52 పరుగులుగా ఉంది.

## ప్రతిక రావల్‌కు మెడల్ ఐసీసీ



మహిళల వన్డే వరల్డ్‌కప్ విజయంలో యువ ఓపెనర్ ప్రతిక రావల్ కీలక పాత్ర పోషించింది. ఓపెనర్‌గా స్మృతీ మంధానతో కలిసి నిలకడగా విలువైన భాగస్వామ్యాలు నమోదు చేసిన ప్రతిక రావల్.. బంగ్లాదేశ్‌తో ఆఖరు గ్రూప్ దశ మ్యాచ్‌లో గాయపడింది. దీంతో సెమీఫైనల్, ఫైనల్‌కు దూరమైంది. రావల్ స్థానంలో డ్యాషింగ్ ఓపెనర్ షెఫాలీ వర్మ జట్టులోకి వచ్చింది. టైటిల్ పోరులో బ్యాట్‌తో, బంతితో షెఫాలీ వర్మ చిరస్మరణీయ ప్రదర్శన చేసింది. చాంపియన్‌గా నిలిచిన భారత జట్టుకు ఐసీసీ బంగారు పతకాలు ప్రదానం చేసింది. ఫైనల్లో ఆడిన 15 మంది భారత జట్టులో ప్రతిక రావల్ భాగం కాదు. దీంతో ప్రతికకు ఐసీసీ నుంచి గోల్డ్ మెడల్ అందలేదు. ఐసీసీ రూల్స్ ప్రకారం 15 మెడల్సే ఇవ్వటంతో ప్రతిక మెడల్ లేకుండానే భారత జట్టు సంబురాల్లో పాలుపంచుకుంది. ఐసీసీ చైర్మెన్ జై షాతో జోక్యంతో ప్రతిక రావల్‌కు సైతం బంగారు పతకం అందించారు. దీంతో రావల్ సంతోషం వ్యక్తం చేసింది. 'ఇప్పుడు నాకు విన్నింగ్ మెడల్ ఉంది. విజయానంతరం సహాయక సిబ్బంది ఒకరు నాకు వాళ్ల మెడల్‌ను ఇచ్చారు. జై షా నాకు ఓ మెడల్ పంపించారు. మెడల్ నాకు ఇంకా చేరలేదు. కానీ నాకూ బంగారు పతకం వస్తుందనే సంతోషం మాటల్లో చెప్పలేను' అని రావల్ తెలిపింది.

## రిషబ్ పంత్‌కు మళ్లీ గాయం..



రిషబ్ పంత్‌కు మళ్లీ గాయం.. భారత స్టార్ వికెట్ కీపర్-బ్యాట్స్‌మెన్ రిషబ్ పంత్ ఫ్యాన్స్‌కి, టీమిండియాకు షాకింగ్ న్యూస్. గతంలో తీవ్ర గాయం నుంచి కోలుకొని సౌతాఫ్రికాతో టెస్ట్ సిరీస్‌కు సన్నద్ధమవుతున్న పంత్, ఇప్పుడు మరోసారి గాయాల బారిన పడ్డాడు. బెంగళూరులోని సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌లో సౌతాఫ్రికా ఏ జట్టుతో జరుగుతున్న అనధికారిక టెస్ట్ మ్యాచ్‌లోని రెండో ఇన్నింగ్స్‌లో బ్యాటింగ్ చేస్తుండగా, అతడికి కేవలం మూడు బంతుల్లో మూడుసార్లు బంతి తగిలింది. భారత స్టార్ వికెట్ కీపర్-బ్యాట్స్‌మెన్ రిషబ్ పంత్ ఫ్యాన్స్‌కి, టీమిండియాకు షాకింగ్ న్యూస్. గతంలో తీవ్ర గాయం నుంచి కోలుకొని సౌతాఫ్రికాతో టెస్ట్ సిరీస్‌కు సన్నద్ధమవుతున్న పంత్, ఇప్పుడు మరోసారి గాయాల బారిన పడ్డాడు. బెంగళూరులోని సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌లో సౌతాఫ్రికా ఏ జట్టుతో జరుగుతున్న అనధికారిక టెస్ట్ మ్యాచ్‌లోని రెండో ఇన్నింగ్స్‌లో బ్యాటింగ్ చేస్తుండగా, అతడికి కేవలం మూడు బంతుల్లో మూడుసార్లు బంతి తగిలింది. తీవ్రమైన నొప్పి కారణంగా పంత్ రిటైర్డ్ హర్ట్‌గా మైదానం వీడాల్సి వచ్చింది. ఈ గాయం కారణంగా నవంబర్ 14 నుంచి ప్రారంభం కానున్న టెస్ట్ సిరీస్‌లో పంత్ ఆడటంపై సందేహాలు మరింత పెరిగాయి. బెంగళూరులోని సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌లో భారత్ ఏ, సౌతాఫ్రికా ఏ జట్ల మధ్య జరుగుతున్న రెండో అనధికారిక టెస్ట్ మ్యాచ్ ఉత్కంఠభరితంగా మారింది. మ్యాచ్ మూడవ రోజున, బ్యాటింగ్‌కు వచ్చిన కెప్టెన్ రిషబ్ పంత్ దురదృష్టవశాత్తూ మూడు బంతుల్లో మూడుసార్లు గాయపడ్డాడు. సౌతాఫ్రికా ఏ పేస్ బౌలర్ త్షేపో మోరెక్ వేసిన వరుస బంతుల్లో పంత్‌కు దెబ్బలు తగిలాయి. మొదట ఒక బంతి హెల్మెట్‌కు తగలగా, దాని తర్వాత బంతి ఎడమ చేతి మోచేతికి తగిలింది. ఆ తర్వాత బంతి పొట్టకు తగలడంతో పంత్ తీవ్ర నొప్పిని తట్టుకోలేకపోయాడు. మోరెక్ బౌలింగ్‌లో మూడుసార్లు గాయపడిన పంత్, కోచ్ హృషికేష్ కనిత్కర్, ఫిజియో సలహా మేరకు రిటైర్డ్ హర్ట్‌గా మైదానాన్ని వీడాల్సి వచ్చింది. అతను 22 బంతుల్లో 2 ఫోర్లు, 1 సిక్స్‌తో 17 పరుగులు చేశాడు. మొదటి ఇన్నింగ్స్‌లో కూడా పంత్ 20 బంతుల్లో 24 పరుగులు చేసి అవుటయ్యాడు. గతంలో ఇంగ్లాండ్‌తో జరిగిన మ్యాచ్‌లో క్రిస్ వోక్స్ బౌలింగ్‌లో కాలి బొటనవేలికి ఫ్రాక్చర్ అయిన పంత్, ఆ గాయం నుంచి కోలుకొని దాదాపు మూడున్నర నెలల తర్వాత టెస్ట్ సిరీస్‌తో తిరిగి జట్టులోకి రావడానికి సిద్ధమవుతున్నాడు. కొత్తగా తగిలిన ఈ గాయాల తీవ్రత తెలియాల్సి ఉంది. నవంబర్ 14 నుంచి సౌతాఫ్రికాతో ప్రారంభం కానున్న టెస్ట్ సిరీస్‌లో పంత్ వైస్ కెప్టెన్‌గా ఉన్నాడు.

## మెరిసిన ప్రసిధ్, ఆకాశ్‌దీప్

దక్షిణాఫ్రికా-ఎతో జరుగుతున్న రెండో అనధికారిక టెస్టులో ఇండియా-ఎకు తొలి ఇన్నింగ్స్ ఆధిక్యత లభించింది. దక్షిణాఫ్రికా-ఎ జట్టును 221పరుగులకే ఆలౌట్ చేయడంతో టీమిండియాకు 34 పరుగుల ఆధిక్యత సాధించింది. అనంతరం రెండో ఇన్నింగ్స్ ప్రారంభించిన ఇండియా-ఎ జట్టు మూడోరోజు ఆట ముగిసే సమయానికి 3 వికెట్ల నష్టానికి 78 పరుగులు చేసింది. దీంతో భారతజట్టు 112 పరుగుల ఆధిక్యంలో నిలిచింది. అభిమన్యు ఈశ్వరన్ 0, సాయి సుదర్శన్ 23, దేవ్‌దత్ పడిక్కల్ 24 పరుగులు చేసి ఔట్ కాగా.. కేఎల్ రాహుల్(26నాటౌట్), కుల్దీప్ యాదవ్(0) క్రీజ్‌లో ఉన్నారు. అంతకు ముందు భారత పేసర్లు ప్రసిధ్ కృష్ణ మూడు వికెట్లు, సిరాజ్, ఆకాశ్‌దీప్ రెండేసి వికెట్లు పడగొట్టారు. స్పిన్నర్లు కుల్దీప్ యాదవ్, హర్ష్ దూబే కూడా తలో వికెట్ తీశారు. దీంతో సౌతాఫ్రికా తొలి ఇన్నింగ్స్‌లో 47.3 ఓవర్లలో



221 పరుగులకే ఆలౌటైంది. సౌతాఫ్రికా ఇన్నింగ్స్‌లో కెప్టెన్ అకెర్‌మన్ విధ్వంసకర శతకంతో ఒంటి పోరాటం చేశాడు. సహచరులు సహకరించకపోయినా ఒక్కడే నిలబడి 200 పరుగుల మార్కును దాటించాడు. కేవలం 118 బంతుల్లోనే 17 ఫోర్లు, 5 సిక్సర్ల సాయంతో 134 పరుగులు చేశాడు. అకెర్‌మన్‌కి తోడు సౌతాఫ్రికా ఇన్నింగ్స్‌లో జోర్డన్ హెర్మన్(26), సుబ్రాయన్(20) మాత్రమే రెండంకెల స్కోర్లు చేశారు. సౌతాఫ్రికా ఇన్నింగ్స్‌లో సీనియన్ టీమ్ కెప్టెన్ టెంబా బవుమా సహా నలుగురు డకౌట్లయ్యారు. అంతకుముందు భారత్ తొలి ఇన్నింగ్స్‌లో 255 పరుగులకు ఆలౌటైన సంగతి తెలిసిందే. కాగా, రెండు మ్యాచ్‌ల ఈ సిరీస్‌లో భారత్-ఎ 1-0 ఆధిక్యంలో ఉంది. ఈ సిరీస్ తర్వాత ఇరు జట్ల మధ్య మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్ జరగనుంది.

## సంజు శాంసన్‌ను కోసం నాలుగు జట్లు పోటీ..



సంజు శాంసన్‌ను కోసం నాలుగు జట్లు పోటీ విషయంలో అతిపెద్ద సంచలనం త్వరలోనే తెరపైకి రాబోతోంది. రాజస్థాన్ రాయల్స్ టీమ్ కెప్టెన్ సంజు శాంసన్ ఆ ఫ్రాంచైజీ నుంచి రిలీజ్ కావాలని కోరుతున్నట్లు వార్తలు వచ్చాయి. ఆర్ఆర్ మేనేజ్‌మెంట్‌తో

2025 మెగా వేలానికి ముందు జోస్ బట్లర్‌ను రిలీజ్ చేసినప్పటి నుంచి ఆర్ఆర్ మేనేజ్‌మెంట్‌తో సంజూ శాంసన్‌కు సంబంధాలు సరిగా లేవని సమాచారం. ఐపీఎల్ 2026 మినీ వేలానికి ముందు ట్రేడింగ్ విషయంలో అతి పెద్ద సంచలనం త్వరలోనే తెరపైకి రాబోతోంది. రాజస్థాన్ రాయల్స్ టీమ్ కెప్టెన్ సంజు శాంసన్ ఆ ఫ్రాంచైజీ నుంచి రిలీజ్ కావాలని కోరుతున్నట్లు వార్తలు వచ్చాయి. 2025 మెగా వేలానికి ముందు జోస్ బట్లర్‌ను రిలీజ్ చేసినప్పటి నుంచి సంజూ శాంసన్‌కు సంబంధాలు సరిగా లేవని సమాచారం. ఈ క్రమంలో అనేకసార్లు ఛాంపియన్‌గా నిలిచిన చెన్నై సూపర్ కింగ్స్ జట్టు అతన్ని ట్రేడ్ చేసుకోవడానికి మరోసారి రేసులోకి దిగింది. రాబోయే రోజుల్లో సంజు శాంసన్ ఏ టీమ్‌లోకి వెళ్తారనే విషయంపై క్లారిటీ వచ్చే అవకాశం ఉంది. రాజస్థాన్ రాయల్స్ జట్టు కెప్టెన్ సంజు శాంసన్ ఐపీఎల్ 2026 మినీ వేలానికి ముందు తనను విడుదల చేయాలని ఫ్రాంచైజీని కోరారు.

# చక్కని ఆరోగ్యం

## అరటిపండు ఎక్కువగా తింటున్నారా..?

చిన్నపిల్లల నుంచి ముసలి వారి వరకు ప్రతి ఒక్కరూ ఇష్టపడే పండ్లలో అరటి పండు కూడా ఒకటి. ఈ అరటిపండు మనకు ఏడాది పొడవునా లభిస్తూ ఉంటుంది. అంతేకాకుండా అరటి పండ్ల వల్ల ఎన్నో రకాల ప్రయోజనాలు కూడా ఉన్నాయి.ధర తక్కువే అయినప్పటికీ ఎన్నో రకాల ఆరోగ్య ప్రయోజనాలను చేకూరుస్తుంది.. అరటిపండ్లలో మెగ్నీషియం, పొటాషియం,ఖనిజాలు, చక్కెర, ఫైబర్, కార్బోహైడ్రేట్లు వంటి పోషకాలు లభిస్తాయి. అయితే అరటిపండు ఆరోగ్యానికి మంచిదే కదా అని మితిమీరి తీసుకుంటే మాత్రం అనారోగ్య సమస్యలు తప్పవు. అరటిపండును ఎక్కువగా తినడం వల్ల అనారోగ్య సమస్యలు వస్తాయి అంటున్నారు వైద్యులు. మరి అరటి పండ్లను తినడం వల్ల ఎటువంటి సమస్యలు వస్తాయో తెలుసుకుందాం.. అరటి పండ్లను తినడం మంచిదే కానీ రోజుకు రెండు కంటే ఎక్కువ అరటి పండ్లు తీసుకుంటే వేగంగా బరువు పెరుగుతారు. అరటిపండ్లలో పొటాషియం పరిమాణం అధికంగా ఉంటుంది. అయితే ఈ



పొటాషియం శరీరానికి కావాల్సిన దానికంటే అధికంగా లభిస్తే వాంతులు, విరేచనాలు మైకం వంటి సమస్యలు తరుత్తుతాయి. కొన్ని కొన్ని సమయాల్లో గుండెపోటుకు కూడా కారణం కావచ్చు. ఎక్కువగా అరటి పండ్లు తినడం వల్ల రక్తంలో షుగర్ లెవెల్స్ పెరుగుతాయి. కాబట్టి మధుమేహం ఉన్నవారు అరటి పండ్లను అతిగా తీసుకోకూడదు. పచ్చి అరటిపండ్లలో స్టార్చ్ అధిక పరిమాణంలో ఉంటాయి. దీని నిత్యం తీసుకుంటే కడుపునొప్పి, మలబద్ధకం, గ్యాస్ లాంటి సమస్యలు

ర్కోవాల్సి ఉంటుంది. అరటి లో విటమిన్ బి6 అధికంగా ఉంటుంది. దీన్ని ఎక్కువ మోతాదులో తీసుకుంటే నరాలు దెబ్బ తింటాయి. బాడీ బిల్డింగ్ కోసం అరటి పండ్లు అధికంగా తినేవాళ్ళకి ఈ సమస్య వస్తుంది. అరటి ప ళ్లలో పొటాషియం అధికంగా ఉ ంటుంది. పొటాషియం అ ధిక ంగా ఉండే ఆహార పదార్థాలు కానీ పండ్లను కానీ ఎ క్కువ గా తీసుకోకూడదు అంటున్నారు వైద్యులు.

## ఆదివారం ఆలస్యంగా నిద్ర లేస్తున్నారా..?

మామూలుగా వీకెండ్ వచ్చింది అంటే చాలు సూర్యోదయం అయినా కూడా నిద్ర లేవకుండా కొంతకంగా అలాగే పడుకొని ఉంటారు. వారం అంతా ఉరుకుల పరుగులు తీస్తూ కంటి నిండా నిద్ర లేనివారు ఆదివారం ఎంచక్కా గురక పెట్టి మరి పదింటి వరకు పడుకొని నిద్రపోతూ ఉంటారు.ఇంకొందరు అయితే ఆరోజు మొత్తం పడుకొని చాలా బద్ధకంగా ప్రవర్తిస్తూ ఉంటారు. అయితే అలా చేయడం చాలా ప్రమాదం అంటున్నారు వైద్యులు. ఎందుకంటే వారాంతాల్లో 90 నిమిషాలు ఎక్కువ సమయం నిద్రపోతే కడుపులో గట్ బ్యాక్టీరియా డెవలప్ అవుతుందట. ఈ బ్యాక్టీరియా హార్ట్



ఎటాక్, స్ట్రోక్, ఒబెసిటి వంటి తీవ్రమైన అనారోగ్యాలకు కారణం అవుతుందట. ఎక్కువ సమయం పాటు పడుకోవడం, ఉదయం ఆలస్యంగా నిద్రలేవడం వల్ల రోజూవారి భోజన సమయాలు డిస్టర్బ్ అవుతాయి. ఈ డైట్ మెస్ శరీరంలో ఇన్ ఫ్లమేషన్ కు కారణం అవుతుందట. వారాంతాల్లో ఉదయం ఎక్కువ సమయం పాటు నిద్రపోయే వారు తినే ఆహారం అంత హెల్దీగా ఉండదని, చక్కెర కలిగిన పానీయాలు ఎక్కువగానూ, పండ్లు, గింజలు తక్కువగానూ తింటారని పరిశోధకులు అభిప్రాయపడుతున్నారు. ఇలాంటి ఆహారపు అలవాట్లు గట్ మైక్రోబయోమ్‌ల మీద నేరుగా ప్రభావం చూపుతాయట. ఆలస్యంగా నిద్రపోయేవారి స్లీప్ ప్యాటర్న్ తో పోలిస్తే ఆలస్యంగా నిద్ర లేచే వారిలో ఇన్ఫ్లమేషన్ గుర్తులు ఎక్కువగా ఉన్నాయట. బాడీ క్లాక్‌లో అంతరాయం వల్ల బరువు పెరగడం, గుండె సమస్యలు రావడం, మధుమేహం బారిన పడడం వంటి ప్రమాదాలు ఎక్కువగా ఉంటాయట. అలాగే కొన్ని రకాల మైక్రోబ్స్ వల్ల గుండె జబ్బులు, మధుమేహం వంటి దీర్ఘకాలిక అనారోగ్యాల బారిన పడే ప్రమాదం ఉంటుంది.

## కొలెస్ట్రాల్‌ను తగ్గించే కూరగాయలు..!

నేటి ఆహారపు అలవాట్లు, జీవనశైలి కారణంగా ప్రజలలో కొలెస్ట్రాల్ పెరుగుదల సాధారణమైంది. అధిక కొలెస్ట్రాల్ కారణంగా సిరలు సరిగా పనిచేయవు. ఎందుకంటే చెడు కొలెస్ట్రాల్ సిరల్లో పేరుకుపోవడం ప్రారంభమవుతుంది. దీనివల్ల గుండెపోటు, బీపీ (కొలెస్ట్రాల్ తగ్గించడం) వంటి తీవ్రమైన వ్యాధుల ముప్పు పెరుగుతుంది. మన ఆహారం నుండి రెండు రకాల కొలెస్ట్రాల్ ఉత్పత్తి అవుతుందని మనకు తెలిసిందే. ఒకటి మంచి కొలెస్ట్రాల్ కాగా ఇంకొకటి చెడు కొలెస్ట్రాల్. చెడు కొలెస్ట్రాల్ ఆరోగ్యానికి ప్రమాదకరం. గుండె సంబంధితసమస్యలను కలిగిస్తుంది. కొలెస్ట్రాల్‌ను అదుపులో ఉంచుకోవడం చాలా ముఖ్యం. కొలెస్ట్రాల్‌ను నియంత్రించడంలో సహాయపడే ఆహారం, పానీయాలలో చాలా విషయాలు ఉన్నాయి. వీటిలో కొన్ని కూరగాయలు కూడా ఉన్నాయి. వాటి గురించి ఇప్పుడు తెలుసుకుందాం..! కాలీఫ్లవరు: ఫైబర్ అధికంగా ఉండే కాలీఫ్లవరుని తినడం వల్ల చెడు కొలెస్ట్రాల్ తగ్గుతుంది. అంతేకాకుండా ఇతర ఆరోగ్య ప్రయోజనాల కోసం పరిగణించబడే కూరగాయ ఇది. ఇది తినడం వల్ల రక్తంలో కొవ్వు, చక్కెరను తగ్గించడంలో సహాయపడుతుంది. ఇది శరీరంలోని కొలెస్ట్రాల్ స్థాయిని కూడా తగ్గిస్తుంది. బీన్స్: బీన్స్‌లో ఫైబర్, యాంటీఆక్సిడెంట్లు, విటమిన్లు, మినరల్స్ పుష్కలంగా ఉంటాయి. దీనిని తీసుకోవడం వల్ల శరీరంలో పేరుకుపోయినచెడు కొలెస్ట్రాల్ క్రమంగా తగ్గుతుంది. బీన్స్ శరీరంలోని రక్తనాళాలను బలోపేతం చేస్తుందని, అందులో ఉండే ఫైబర్ జీర్ణక్రియప్రక్రియను బలపరుస్తుందని వైద్య నిపుణులు పేర్కొన్నారు. అంతే కాదు బీన్స్ తింటే పొట్ట ఎక్కువ సేపు నిండుగా ఉంటుంది. ఇది త్వరగాఆకలిని నివారిస్తుంది. బరువు తగ్గడానికి కూడా

సహాయపడుతుంది. బెండకాయ: కొలెస్ట్రాల్ ఉన్న వ్యక్తి తన ఆహారంలో తప్పనిసరిగా లేడీఫింగర్‌ని చేర్చుకోవాలి. ఎందుకంటే బెండకాయలో ఉండే జెల్ శరీరం నుండి చెడు కొలెస్ట్రాల్‌ను తొలగించడంలో సహాయపడుతుంది. లేడీఫింగర్ తినడం వల్ల అనేక ఇతర ప్రయోజనాలు కూడా ఉన్నాయి. బెండకాయ తీసుకోవడం ద్వారా శరీరంలోని కొలెస్ట్రాల్ నయమవుతుంది. వెల్లుల్లి: శీతాకాలంలో వెల్లుల్లిని తీసుకోవడం వల్ల శరీరాన్ని వెచ్చగా ఉంచుతుంది. వెల్లుల్లి లో ఉండే మూలకాలు చెడు కొలెస్ట్రాల్‌నుత గ్గిస్తాయి.




అంతే కాకుండా వెల్లుల్లి తినడం వల్ల కూడా రక్తపోటు తగ్గుతుంది. వెల్లుల్లి గుండె జబ్బులకు కూడా మేలు చేస్తుంది. మీరుకూరగాయలు, కాయధాన్యాలు లేదా సూప్‌లో జోడించడం ద్వారా వెల్లుల్లిని తినవచ్చు. దీంతో గుండెపోటు ముప్పును కూడా తగ్గించుకోవచ్చు. వంకాయ: అధిక కొలెస్ట్రాల్ తగ్గించడానికి వంకాయను కూడా ఆహారంలో చేర్చుకోవాలి. నిజానికి వంకాయలో చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గించే యాంటీఆక్సిడెంట్లు చాలా ఉన్నాయి. అంతే కాకుండా వంకాయ తినడం వల్ల గుండె జబ్బుల ముప్పు కూడా తగ్గుతుంది. కానీ అధిక పరిమాణంలో వంకాయలను తీసుకోవడం మానుకోవాలి.

## దానిమ్మ రసం అద్భుత ప్రయోజనాలు?

నేటి కాలంలో చాలా మందికి ఉదయం తినడానికి సమయం ఉండదు. అటువంటి పరిస్థితిలో, చాలా మంది కూడా జ్యూస్ తాగడానికి ఇష్టపడతారు. అయితే అల్పాహారంతో పాటు దానిమ్మ రసం తాగడం కూడా చాలా మంచిది.ఎందుకంటే దానిమ్మలో యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి, ఇవి ఫ్రీ రాడికల్స్ వల్ల కలిగే నష్టాన్ని తగ్గించి, దీర్ఘకాలిక వ్యాధుల ప్రమాదాన్ని ఈజీగా తగ్గిస్తాయి. అదనంగా, ఇందులో విటమిన్ సి ఇంకా పొటాషియం వంటి ముఖ్యమైన పోషకాలు పుష్కలంగా ఉన్నాయి.ఇది మొత్తం ఆరోగ్యాన్ని బాగా మెరుగుపరుస్తుంది.అదనంగా, కొలెస్ట్రాల్ ఇంకా రక్తపోటు స్థాయిలను నిర్వహించడంలో దానిమ్మ సహాయపడుతుంది. ప్రతి రోజూ దానిమ్మ రసం తాగడం వల్ల చాలా ప్రయోజనాలు ఉన్నాయి. ప్రతి రోజూ ఉదయాన్నే దానిమ్మ రసం తాగడం వల్ల ఎలాంటి ప్రయోజనాలను పొందుతారో ఇప్పుడు మనం తెలుసుకుందాం.ఈ దానిమ్మ రసంలో యాంటీ ఆక్సిడెంట్లు ఎక్కువగా ఉంటాయి. వీటి వల్ల

పోవడాన్ని నివారిస్తుంది. ఇంకా గుండె జబ్బుల ముప్పును నివారిస్తుంది.అలాగే అధిక రక్తపోటును అదుపులో ఉంచుకోకపోతే, అది గుండె సంబంధిత వ్యాధుల ప్రమాదాన్ని బాగా పెంచుతుంది. ప్రతి రోజూ దానిమ్మ రసం తాగడం వల్ల అధిక రక్తపోటును తగ్గించి నియంత్రణలో ఉంచుకోవచ్చు.అలాగే దానిమ్మలో యాంటీఆక్సిడెంట్లు ఇంకా విటమిన్ సి పుష్కలంగా

శరీరానికి చాలా ప్రయోజనాలు కలుగుతాయి. ముఖ్యంగా, ఈ యాంటీ ఆక్సిడెంట్లు శరీరంలోని ఫ్రీ రాడికల్స్ వల్ల కణాలకు కలిగే నష్టాన్ని తగ్గించి, క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధుల ప్రమాదాన్ని కూడా ఈజీగా తగ్గిస్తాయి. కాబట్టి క్యాన్సర్ రాకుండా ఉండాలంటే ప్రతి రోజూ దానిమ్మ రసం తాగండి.అలాగే దానిమ్మ రసంలో ఫ్లేవనాయిడ్స్ ఉంటాయి. ఇది ఎముకలు ఇంకా కణజాలాలకు హానిని తగ్గిస్తుంది. అలాగే కీళ్ళలో వాపు సమస్య అయిన ఆర్థరైటిస్‌ను నివారిస్తుంది.అందుకే ఎముకలకు సంబంధించిన సమస్యలు రాకుండా దానిమ్మ రసం తాగండి.దానిమ్మ రసం గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుందని చాలా అధ్యయనాలు చెబుతున్నాయి. ప్రధానంగా ఈ రసం శరీరంలో రక్త ప్రసరణను బాగా మెరుగుపరుస్తుంది. ఇంకా అలాగే రోజూ దానిమ్మ జ్యూస్ తాగితే గుండెకు వెళ్లే రక్తనాళాల్లో ఫలకాలు, కొలెస్ట్రాల్ పేరుకు ఉన్నాయి.



## కాఫీలు, టీలు తాగుతున్నారా..?

ప్రస్తుత రోజుల్లో మనుషులు టీ, కాఫీలకు బాగా ఎడిక్ట్ అయిపోయారు. ఒకరకంగా చెప్పాలంటే టీ కాఫీలకు బానిసలు అయిపోయారు అని చెప్పవచ్చు. కనీసం రోజులో ఒక్కసారైనా కాఫీ స్వీటీ టీ తాగనిదే రోజు గడవని వారు కూడా ఉన్నారు.అయితే ఇంకొందరు అయితే ఉదయం లేచిన దగ్గరనుంచి రాత్రి పడుకునే లోపు కనీసం నాలుగు అయిదు సార్లు అయినా కాఫీలు తాగుతూ ఉంటారు. గ్లాసులకు అ వుతుంది.

గ్లాసులు కాఫీలు టీలు తాగిస్తూ ఉంటారు. అయితే కాఫీలు టీలు తాగడం మంచిదే కానీ అతిగా తాగితే మాత్రం సమస్యలు తప్పవు అంటున్నారు వైద్యులు. కానీ చాలామంది ఈ విషయాన్ని పెడచెవిన పెట్టేస్తున్నారు. వైద్యుల మాటలను నిర్లక్ష్యం చేస్తూ ఇష్టం వచ్చిన విధంగా కాఫీలు టీలు తాగేస్తుంటారు. ఇటీవల జరిగిన కొన్ని పరిశోధనలలో తేలిన విషయం ఏమీ అనగా ఎక్కువగా టీ పాటు కాఫీలు తాగే వారిలో చాలా రకాల అనారోగ్య సమస్యలు తలెత్తుతున్నాయట. ప్రధానంగా కొలెస్ట్రాల్ పేరుకుపోవడంతో పాటు గుండెపోటు జబ్బులు కూడా వస్తున్నట్లు తెలిపారు వైద్యులు. మరి కాఫీ తాగడం వల్ల ఎలాంటి సమస్యలు వస్తాయో ఇప్పుడు మనం తెలుసుకుందాం%ౄా% కాఫీలో కనిపించే డైరెక్టర్ ఎఫ్ఎం కొలస్ట్రాల్ లెవెల్స్ పెంచడానికి ముఖ్య కారణం


మరి గించిన కాఫీ, ఫ్రెంచ్ ఫ్రెష్ కాఫీ, టర్కిస్ కాఫీలు తక్కువగా తీసుకోవడం చాలా మంచిది. అలాగే ఫిల్టర్ కాఫీ ఇన్స్టెంట్ కాపీలు తీసుకోవాల్సి ఉంటుంది. ఎక్కువగా కాఫీలు తీసుకోకూడదు. అలాగే ఎక్కువసేపు కూర్చోకుండా ఉండాలి.అయితే కాఫీకి కొలెస్ట్రాల్ కు కనెక్షన్ ఏంటి అనుకుంటున్నారా కాఫీ నీ ఎక్కువగా తాగడం వల్ల శరీరంలోని సీరంలోని కొలెస్ట్రాల్ లెవెల్స్ పెరుగుతాయి. చాలామంది పురుషులలో కొలెస్ట్రాల్ లెవెల్స్ పెరగడానికి అతిగా కాఫీ తాగడమే కారణం అంటున్నారు వైద్యులు.



## అల్లం టీ ఎక్కువగా తాగుతున్నారా?

చాలామందికి అల్లం టీ లేదా అల్లం పాలు అంటే చాలా ఇష్టం. మరికొందరికి కేవలం జలుబు చేసిన సమయంలో లేదంటే చలికాలంలో మాత్రమే వీటిని తాగుతూ ఉంటారు.. అయితే అల్లం టీ టేస్ట్ బాగుందని హెల్త్ కూడా చాలా మంచిది అని చాలామంది తెగ తాగేస్తూ ఉంటారు. అలాంటి ఆరోగ్యానికి మంచిదే కానీ ఎక్కువగా తాగితే మాత్రం అనారోగ్య సమస్యలు తప్పవు అంటున్నారు వైద్యులు. మరి అల్లం టీ ని ఎక్కువగా తాగితే ఏం జరుగుతుందో ఇప్పుడు మనకు తెలుసుకుందాం.. మాములుగా బాగా జలుబు, దగ్గు ఉన్న అల్లం టీని తాగుతూ ఉంటారు. ఆ సమయంలో మంచి ఉపశమనం కలుగుతుంది. అయితే వర్షాకాలం, శీతాకాలంలో చాలామంది ఈ అల్లం టీ ని తాగడానికి ఎక్కువ మక్కువ చూపిస్తూ ఉంటారు. కానీ అది ఆరోగ్యానికి ఏ మాత్రం మంచిది కాదు. అల్లం లో యాంటీ ప్లేట్లెట్స్ ఉంటాయి. అల్లం లోని ఈ గుణాలు రక్తస్రావాన్ని కలిగిస్తాయి. చాలామంది నల్ల మిరియాలు, లవంగాలు లాంటి మసాలా దినుసులు వేస్తూ ఉంటారు. ఈ విధంగా చేయడం వలన మరిన్ని సమస్యలు వస్తాయి. అల్లం తక్కువ పరిమాణంలో తీసుకుంటే ఇది మేలు చేస్తుంది. అల్లం ఎక్కువగా తీసుకుంటే ఉదర సంబందిత సమస్యలు కూడా వస్తాయి. అలాంటి ఎక్కువగా తీసుకోవడం వలన డయేరియా వచ్చే అవకాశాలు కూడా ఎక్కువగా ఉంటాయి. జీర్ణ కోసం వ్యాధులు వచ్చి ప్రమాదం ఉంటుంది. కావున అల్లం తో తయారు చేసిన టీ ని ఎక్కువగా తాగడం మానుకోవాలి. అల్లం పరిమిత పరిమాణంలో తీసుకుంటే దాని వలన చాలా ఉపయోగాలు ఉంటాయి. కానీ రుచి కోసం అవసరానికి మించి అల్లం తీసుకోవడం వలన గుండెల్లో మంట, కడుపు నొప్పి మొదలైన ఇబ్బందులు వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. అల్లం ఎక్కువుగా తీసుకుంటే, దాని వల్ల మనకి చాలా ప్రయోజనాలు ఉంటాయి. కానీ అవసరానికి మించి ఎక్కువ అల్లం తీసుకోవడం వల్ల గుండెల్లో మంట, కడుపు నొప్పి మొదలైన ఆరోగ్య సమస్యలు వచ్చే అవకాశం ఉందని నిపుణులు వెల్లడించారు. అల్లం టీ మోతాదుకు మించి తీసుకోవడం వల్ల డయేరియా సమస్యలు, జీర్ణకోశ వ్యాధులు కూడా వచ్చే ప్రమాదాలు ఉంటాయి.



# సినిమా



## సుధీర్ బాబు అంచనా మళ్ళీ తప్పిందా




టాలీవుడ్‌లో చాలా తక్కువ హీరోలు మనసుని, ఒంటిని బాగా కష్టపెట్టి సినిమాలు చేస్తారు. వాళ్లలో సుధీర్ బాబుని చేర్చొచ్చు. అలాని తనేదో బెస్ట్ పెరఫార్మర్ అని చెప్పడం కాదు ఉద్దేశం. తన వరకు లోపం లేకుండా విభిన్న కథలను ఎంచుకునే ప్రయత్నమైతే చేస్తూనే ఉన్నాడు. కాకపోతే లక్కు, సక్సెస్ రెండూ కలిసి రావడం లేదు. తాజాగా వచ్చిన జటాధరకు నెగటివ్ టాక్, రివ్యూస్ వచ్చేశాయి. హారర్, డివోషన్ మిక్స్ చేసి ఏదో చెప్పాలని చూసిన దర్శకులు టేకింగ్ లోపం, విఎఫెక్స్ క్వాలిటీ, స్క్రీన్ ప్లే సమస్య, ఎగుడుదిగుడు నెరేషన్ వల్ల ప్రేక్షకులకు కనీస స్థాయి అనుభూతినివ్వలేకపోయారు. విమర్శలకు గురయ్యారు.ఈ మధ్య కాలంలో దేనికీ రానంత అన్యాయమైన రేటింగ్స్ జటాధరకు వచ్చాయి. దైవత్వం అంతర్లీనంగా ఉన్న సినిమాలకు గత కొన్నేళ్లుగా మంచి ఆదరణ దక్కుతోంది. అందులో డౌట్ లేదు. కార్తికేయ 2, కాంతార, మిరారు, కల్కి లాంటివి వందల కోట్లు వసూలు చేశాయి. అంత మాత్రానికే దాన్నే ట్రెండ్ గా భావించి ఎలివేషన్, ఎమోషన్ లేకుండా తీస్తే జనాలు ఆదరించరు. ఈ ప్రాధమిక సూత్రాన్ని మర్చిపోయి గుడ్డిగా వరల్డ్ బిల్డింగ్ పేరుతో ముందే రెండు భాగాలు అనేసుకుని జనాలను తక్కువంచనా వేసి ప్యాన్ ఇండియా మూవీస్ తీస్తే ఇలాంటి తిరస్కారాలు తప్పవు. జటాధర ఋజువు చేస్తోంది ఇదే.డిజాస్టర్లు అందరు హీరోలకు వస్తాయి కానీ వరసగా వస్తే మాత్రం మార్కెట్ రిస్క్ లో పడుతుంది. సుధీర్ బాబుకి మహేష్ ఫ్యాన్స్ సపోర్ట్ పెద్దగా ఏం లేదు. టాక్ బాగుంటే వస్తున్నారు తప్పించి ఓపెనింగ్ రోజే హౌస్ ఫుల్ చేయడం లేదు. ఇరవై సినిమాల ట్రాక్ రికార్డు ఉండి ఇప్పుడిలా స్ట్రగుల్ అవ్వడం కరెక్ట్ కాదు. కొన్నేళ్లలో వారసుడిని పరిచయం చేయాలని చూస్తున్న సుధీర్ బాబు ముందు తాను బలంగా ఒక మార్కెట్ ఏర్పరుచుకుంటే ఎంట్రీ టైంలో జూనియర్ కు ప్రయాణం ఈజీ అవుతుంది. తర్వాత దర్శకుడు రాహుల్ రవీంద్రన్ తో సినిమా చేయబోతున్న సుధీర్ బాబు దాంతో అయినా తాను కోరుకున్న బ్రేక్ అనుకోవాలని ఫ్యాన్స్ ఆకాంక్ష.

## కొత్త పాటల కంపోజిషన్‌పై ఇళయరాజా విమర్శలు



భారతీయ సినీ సంగీతంలో ఇళయరాజాది ఒక ప్రత్యేక అధ్యాయం. ముఖ్యంగా దక్షిణాది సినీ సంగీతంపై ఆయన వేసిన ముద్ర గురించి ఎంత చెప్పినా తక్కువే. కొన్ని కోట్ల మందికి ఆయన ఆల్ టైం ఫేవరెట్. వాళ్లకు దశాబ్దాలుగా తన పాటలతో ఆయన అద్భుత అనుభూతిని ఇస్తూ ఉన్నారు ఇళయరాజా. సంగీతం సంగతి పక్కన పెడితే.. ఇళయరాజా వ్యవహార శైలి చాలా సీరియస్‌గా ఉంటుంది, ఆయన మాట కొంచెం కఠినంగా ఉంటుంది అన్న విషయం తెలిసిన సంగతే. ఇళయరాజా తక్కువగానే మాట్లాడతారు కానీ.. అవసరమైనపుడు ఎవరినైనా విమర్శించడానికి ఆయన వెనుకాడరు. ప్రస్తుతం పాటలు రూపొందుతున్న తీరు మీద ఓ ఇంటర్వ్యూలో ఆయన విమర్శలు గుప్పించారు. సింగర్స్, కంపోజర్స్, మ్యుజీషియన్స్ ఎక్కడెక్కడో ఉండి వేర్వేరుగా పాట కోసం పని చేయడాన్ని ఆయన తీవ్రంగా తప్పుబట్టారు. ఇలా చేస్తే మంచి పాటలు ఎలా రూపొందుతాయని ఆయన ప్రశ్నించారు. తన పాటలు సంగీత ప్రియుల జీవితాల్లో భాగం కావడం ఎంతో సంతోషంగా ఉందన్న ఇళయరాజా.. ఈ కాలంలో వస్తున్న పాటలు ఎందుకు వస్తున్నాయో తెలియడం లేదన్నారు. మేల్ సింగర్ పాడింది ఫిమేల్ సింగర్‌కు తెలియదని.. ఒకరి ట్రాక్ గురించి ఇంకొకరికి తెలియకుండానే పాట రెడీ అవుతోందని.. దర్శకులకు పాట గురించి ఏమీ క్లారిటీ ఉండడం లేదని ఆయన అన్నారు. గతంలో 60 మంది ఆర్కెస్ట్రా ఒకే చోట ఉండి పాటలు కంపోజ్ చేసేవాళ్లమని.. తాను పాట రికార్డ్ చేసే టైం, మ్యుజీషియన్స్, సింగర్లతో పాటు పాడే స్టూడియో గురించి నమోదు చేసేవాడినని.. అందరూ ఒక చోట ఉండేలా చూసుకునేవాడనని.. ఆ 60 మంది ఒకేసారి కృషి చేస్తే 4 నిమిషాల మంచి పాట తయారయ్యేదని ఆయనన్నారు. కానీ ఇప్పుడు మ్యూజిక్ చేసే వాళ్లు ఎక్కడెక్కడో ఉంటున్నారని.. కనీసం లైన్లో కూడా ఉండడం లేదని.. పాటలు జీవం కోల్పోతుండడానికి ఇదే కారణమని ఆయన అభిప్రాయపడ్డారు.

## శ్రీలీల అక్కడ హిట్టు కొట్టినా..



తమిళంలో స్టార్లు నటించే సినిమాలన్నీ తెలుగులో కూడా పెద్ద ఎత్తునే రిలీజవుతుంటాయి. ఆ చిత్రాలను తెలుగులోనూ రిలీజ్ తెలుగు మార్కెట్‌ను కూడా దృష్టిలో ఉంచుకునే బడ్జెట్, బిజినెస్ లెక్కలు వేసుకుంటూ ఉంటారు అక్కడి నిర్మాతలు. ఐతే మిగతా అన్ని సీజన్లలో తమిళ చిత్రాలకు తెలుగులో రిలీజ్ పరంగా ఏ ఇబ్బందీ ఉండదు. మంచి రిలీజ్ దొరుకుతుంది. సినిమా బాగుంటే ఓపెనింగ్స్ కూడా వస్తాయి. కొన్ని చిత్రాలకు లాంగ్ రన్ కూడా ఉంటుంది. కానీ సంక్రాంతి సమయంలో మాత్రం తమిళ చిత్రాలకు ఇక్కడ స్కోప్ ఉండదు. తెలుగు సినిమాకు బిగ్గెస్ట్ సీజన్ అయిన సంక్రాంతికి మన చిత్రాలకు థియేటర్లు సర్దుబాటు చేయడమే చాలా కష్టం. ఆ టైంలో తమిళ సినిమాలను ఇటు ట్రేడ్, అటు ప్రేక్షకులు లైట్ తీసుకుంటారు. ఒకట్రెండు సినిమాలు రిలీజైనా నామమాత్రమే. అందులోనూ 2026 సంక్రాంతికి తమిళ సినిమాల ఊసే వినిపించడం కష్టంగా ఉంది. కానీ తమిళంలో కూడా సంక్రాంతికి గట్టి పోటీ నెలకొనబోతోంది. చేయాలనుకుంటున్నారు కానీ.. ఫలితం ఉండకపోవచ్చు. రాజాసాబ్, మన శంకర వరప్రసాద్, అనగనగా ఒక రాజు సంక్రాంతికి రావడం పక్కా. ఇంకా భర్తమహాశయులకు విజ్ఞప్తి, నారి నారి నడుమ మురారి కూడా రేసులో ఉన్నాయి. వాటి విషయంలో కొంత సందిగ్ధత నెలకొంది. వీటికే థియేటర్ల సర్దుబాటు కష్టం. ఇలాంటి పరిస్థితుల్లో తమిళ సినిమాలకు ఏం స్క్రీన్లు, షోలు ఇస్తారు. జనవరి 9న రాజాసాబ్‌తో పాటు రిలీజ్ కానున్న విజయ్ మూవీ జననాయకుడుకు చెప్పుకోదగ్గ రిలీజ్ ఉండొచ్చు. అది కూడా మూడు రోజులే థియేటర్లలో ఉంటుంది. 12న మన శంకర వరప్రసాద్ వచ్చాక దాన్నీ పక్కన పెట్టేస్తారు. ఆ తర్వాత పోటీ తీవ్రమవుతుంది.

## స్వయంభు ఇంకా ఎంత లేటవుతుంది



యూత్ హీరో నిఖిల్ ఈ మధ్య బొత్తిగా కనిపించడం మానేశాడు. తన ప్యాన్ ఇండియా మూవీ స్వయంభు ఎప్పుడో షుటింగ్ మొదలుపెట్టుకుంది కానీ నెలలు దాటి సంవత్సరం అయిపోతున్నా ఇప్పటిదాకా విడుదల తేదీ ప్రకటించలేదు. మొన్నెప్పుడో అనౌన్స్ మెంట్ ఇస్తామనే రేంజ్ లో హడావిడి చేసి హఠాత్తుగా సైలెంటయ్యారు. దానికి సంబంధించిన ట్వీట్స్ మాయమైపోయాయి. భరత్ కృష్ణమాచారి దర్శకత్వం వహించిన ఈ పీరియాడిక్ డ్రామాలో సంయుక్త మీనన్, నభ నటేష్ హీరోయిన్లుగా నటించారు. షుట్ దాదాపుగా పూర్తయ్యింద ంట కానీ విఎఫెక్స్ పనులు పెండింగ్ ఉండటం వల్ల వాయిదా పడుతోందట.ఇదే సమస్య చిరంజీవి విశ్వంభరకు కూడా వచ్చింది. నిఖిల్ కు సాలిడ్ కంబ్యాక్ చాలా అవసరం. గత రెండు సినిమాలు అప్పుడో ఇప్పుడో ఎప్పుడో, స్పై దారుణంగా పోయాయి. ఎయిటీన్ పేజెస్ యావరేజ్ గా ఆడితే కార్తికేయ 2 ఒకటే సాలిడ్ బ్లాక్ బస్టర్ అనిపించుకుంది. ఇది జరిగి మూడు సంవత్సరాలు దాటింది. ఒకపక్క కిరణ్ అబ్బవరం లాంటి చిన్న హీరోలు క్రమంగా దూసుకుపోతున్నారు. ఇంకోవైపు సీనియర్లు స్పీడ్ పెంచుతున్నారు. కానీ నిఖిల్ కు అనుకోకుండా చుట్టుముట్టిన చిక్కుల వల్ల స్వయంభుతో పాటు రామ్ చరణ్ నిర్మిస్తున్న ది ఇండియా హౌస్ జాప్యానికి గురవుతోంది. వీటి సంగతలా ఉంచితే నిఖిల్ ఇలాంటి గ్రాండియర్లతో పాటు ఎంటర్ టైనర్లు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ప్రతి సినిమాకు విజువల్ ఎఫెక్ట్స్ మీద ఆధారపడటం అంత సేఫ్ అనిపించుకోదు.

## దయచేసి ఆ సమస్యను రాజకీయం చేయడం ఆపండి



కోలీవుడ్ హీరో విశాల్ ఓ వైపు వరుస చిత్రాల్లో నటిస్తూనే మరోవైపు నడిగర్ సంఘం బిల్డింగ్ నిర్మాణ పనుల్లో బిజీగా ఉన్నారు. ఇక ఇటీవల దర్శకుడితో గొడవ ఏర్పడగా.. 'మకుటం' సినిమాని విశాల్ తెరకెక్కిస్తున్నారు. ఎంత బిజీగా ఉన్నప్పటికీ విశాల్ సోషల్ మీడియాలో కూడా యాక్టివ్‌గా ఉంటున్నారు. తాజాగా, ట్విట్టర్ ద్వారా విశాల్ ఓ పోస్ట్ పెట్టారు. గత నెలలో కోయంబత్తూర్‌లో జరిగిన అత్యాచార సంఘటనపై సంచనల పోస్ట్ షేర్ చేశారు. "ఆ సమయంలో బాధితురాలు ఆ సమయంలో ఆ ప్రదేశంలో ఉన్నందుకు ఆమెను నిందించడం ఆపండి. మన దేశంలో పునరావృతమయ్యే ఈ రక్తసిక్తమైన అత్యాచారం అనే సమస్యను రాజకీయం చేయడం ఆపండి. కనీసం ఇప్పుడైనా నేను మీ కాళ్ళు మొక్కుతా. ఈ దారుణమైన నేరానికి మరణశిక్షను అమలు చేయండి. నిర్భయ సంఘటన జరగడం మనం చూశాము. 7 ఏళ్ల బాలికపై అత్యాచారం చేసి, తన సొంత తల్లిని హత్య చేసిన ఆరోపణలపై సుదీర్ఘ విచారణ తర్వాత గత నెలలో ఒక నిందితుడు నిర్దోషిగా విడుదల కావడం మనం చూశాము. సౌదీ అరేబియాలో ఇది జరుగుతుందా. దోషులుగా తేబడలేరనే భయం. మునుపటి ఉల్లేఖనాలు ఈ నేరస్థులకు పైచేయి ఇస్తున్నాయి. సంవత్సరాల క్రితం ౦ఖలో ఇటువంటి నేరం జరిగినపుడు చర్య తీసుకున్న దివంగత మాజీ ముఖ్యమంత్రి జాఖీకి నేను సెల్యూట్ చేస్తున్నాను. చాలా సమయం ఆసన్నమైంది అని అన్నారు.

## చర్చనీయాంశంగా మారిన రుక్మిణి వసంత్ పోస్ట్



చర్చనీ క్రేజీ బ్యూటీ రుక్మిణి వసంత్ ట్విట్టర్ పోస్ట్ సోషల్ మీడియాలో చర్చనీయాంశంగా మారింది. అతనిపై చర్యలు తీసుకుంటానంటూ పెట్టిన పోస్ట్ అందరినీ ఆశ్చర్యానికి గురి చేస్తోంది.ఎంతోమంది ఇతరుల పేర్లను ఉపయోగించి పెద్ద ఎత్తున మోసాలకు పాల్పడుతున్న కేటుగాళ్ళ రుక్మిణి పేరుతో కూడా మోసాలు చేస్తున్నారట. ఈ విషయం తన అభిమానులను హెచ్చరించింది. ఈ మేరకు.. 'కొద్ది రోజులుగా నా పేరు మీద కూడా పెద్ద ఎత్తున మోసాలు జరుగుతున్నట్లు నా దృష్టికి వచ్చింది. ఈ నెంబర్ నాది కాదని నేను అందరికీ స్పష్టంగా తెలియజేస్తున్నాను. ఈ నెంబర్ నుంచి ఎవరికైనా ఫోన్ లేదా మెసేజ్‌లు, ఫోన్ కాల్‌కు స్పందించవద్దు. ఇలా ఒకరి పేరును ఉపయోగిస్తూ మోసాలకు పాల్పడటం సైబర్ నేరం అవుతుంది. ఇలాంటి మోసపూరిత, తప్పుదారి పట్టించే కార్యకలాపాలలో పాల్గొన్న వారిపై తప్పనిసరిగా చర్యలు తీసుకోబడతాయి. ఈ నెంబర్ నుంచి ఎవరికైనా ఫోన్ లేదా మెసేజ్ వస్తే స్పష్టత కోసం మీరు నేరుగా నన్ను లేదా నా టీమ్‌ను సంప్రదించవచ్చు. ఇలాంటి మోసాలకు గురికాకుండా ఆన్‌లైన్‌లో జాగ్రత్తగా ఉండండి. మీ అందరి సహకారానికి ధన్యవాదాలు తెలుపుతున్నాను" అని రాసుకొచ్చింది. దీంతో ఈ విషయం తెలుసుకున్న వారంతా షాక్ అవుతున్నారు. పలు రకాలుగా చర్చించుకుంటున్నారు.

# నిరాధార ఆరోపణలు చేయటం మానుకోవాలి...

- ప్రజా జీవితంలో బురద జలే ప్రయత్నం చేయడం పరిపాటిగా మారింది..
- ప్రభుత్వ ఆస్తుల అన్యాక్రాంతం కావడంలో నా పాత్ర ఎప్పటికీ ఉండదు...
- ఎమ్మెల్యే డాక్టర్ యం సంజయ్ కుమార్



జగిత్యాల నవంబర్ 08 (వుదయం ప్రతినిధి): జగిత్యాల పట్టణ మోతే రోడ్డులో గల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జగిత్యాల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ యం సంజయ్ కుమార్ విలేకరుల సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా జీవితంలో బురదల జలే ప్రయత్నం చేయడం పరిపాటిగా మారిందని నిరాధార ఆరోపణలు చేయడం మానుకోవాలన్నారు 73 ఏళ్ల క్రితం జరిగిన విషయాన్ని ఏడేళ్ల క్రితం ఎమ్మెల్యే అయిన తనపై మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ డాక్టర్ బోగ స్రావాన్ని ఆరోపణలు అర్ధరహితం అది వారే విజ్ఞతకే వదిలేస్తున్నానన్నారు జగిత్యాలలో నాకు అన్ని వర్గాల స్నేహితుడు ఉన్నారు వ్యాపారవేత్తలు ఉన్నారు. ప్రభుత్వ ఆస్తుల అన్యాక్రాంతం కావడంలో నా మద్దతు ఎప్పటికీ ఉండదు నాపై ఆరోపణలు చేసిన మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ వివాద కాంప్లెక్స్ లో వ్యాపార ప్రారంభోత్సవానికి వెళ్లారు మాజీ మంత్రి కూడా ఎంపీ ఎన్నికల ఓట్ల సందర్భంగా వ్యాపారవేత్త ఇంటికి వెళ్లి అల్పాహారం చేశారు నాపై అసత్య ఆరోపణలు తీవ్రంగా ఖండిస్తున్నానని ఆరోపణలు చేసే ముందు ఆలోచన చేయాలన్నారు చట్ట వ్యతిరేక విధానాలకు మద్దతు తనకు తన కుటుంబానికి అవసరం లేదు ఉండదన్నారు తన జీవితం తెరిచిన పుస్తకం లాంటిదని అది జగిత్యాల నియోజకవర్గ ప్రజలందరికీ తెలుసునన్నారు బురద జల్లే ప్రయత్నం చేయడం వల్లనే కడుక్కోవడానికి ప్రజలకు అన్ని విషయాలు తెలియాలని విలేకరుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు ఏ విషయంలోనైనా మీడియా ప్రతినిధులకు వివరణ ఇస్తారని అసత్య ప్రచారాలు వార్తలు రాయవద్దని కోరుతున్నాం అన్నారు అన్నివేళలా ప్రింట్ ఎలక్ట్రానిక్ మిత్రులకు అండగా ఉంటానన్నారు అర్బన్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ ఫండ్ కింద బ్యాంకు లోన్ ద్వారా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ నిధులు సేకరించి జగిత్యాలకు అత్యధికంగా 50 కోట్ల నిధులు మంజూరు చేయడం జరిగిందని ఆరంబోకు 18.70 కోట్లు బోధనకు 18.70 కోట్లు నిజామాబాదుకు 32 కోట్లు మంజూరు చేయడం జరిగిందన్నారు నేషనల్ హౌసింగ్ బ్యాంకు ద్వారా రాష్ట్రాలకు అప్పుగా వచ్చింది తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏడేళ్లలో తిరిగి చెల్లించాల్సి ఉంటుంది నేషనల్ హౌసింగ్ బ్యాంకు ద్వారా రాష్ట్రం జగిత్యాలకు 50 కోట్లు రాష్ట్ర ప్రభుత్వ నిధులు 12 కోట్లు మొత్తంగా 62.50 లక్షల కోట్లు రాయికల్ పట్టణ అభివృద్ధికి 15 కోట్లు మంజూరు చేయడం జరిగింది అన్నారు కేంద్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేశారని చెప్పడం వారి అవగాహన లోపానికి నిదర్శనం అన్నారు జగిత్యాల అభివృద్ధికి అందరితో కలిసి పనిచేస్తానని ప్రజల డబ్బు ప్రజలకు అందించే విధంగా కృషి చేయడం బాధ్యత అన్నారు నిధులు తెస్తే ఓర్వలేకనే జగిత్యాల అభివృద్ధికి అడ్డంపడే ప్రయత్నం చేస్తున్నారన్నారు కేంద్రీయ విద్యాలయం జగిత్యాల తిప్పన్నపేట బ్లాక్ స్పాట్ రోడ్లు రోలవాగు పర్యావరణ అనుమతులు పరిష్కారం తదితర ప్రతిపాదనలు ఎంపీ దృష్టికి తీసుకెళ్లడం తన వంతు బాధ్యత అన్నారు కేంద్ర రాష్ట్రాలు కలిసి పనిచేస్తేనే అభివృద్ధి సాధ్యమని రాజకీయాల్లో విలువలు ప్రధానం అన్నారు నష్టపరిహారం చెల్లించి యావ రోడ్డు విస్తరణ చేయటం తన ప్రధాన అతి ముఖ్యమైన లక్ష్యం అని పట్టణాన్ని ప్రణాళిక బద్ధంగా జగిత్యాల నియోజకవర్గం వర్గానికి సమగ్రంగా అభివృద్ధి చేస్తానని జగిత్యాల ప్రజలు చైతన్యవంతులు వారికి అన్ని తెలుసునన్నారు 138 సర్వేనెంబర్ భూమిలో ఉన్న కృష్ణా పెట్రోల్ బంక్ బాలకృష్ణ బార్ స్వాగత్ బార్లు ఇతర వ్యాపార సముదాయాలు జగిత్యాల మున్సిపల్ భూమికి సంబంధించిన చట్టవిరుద్ధంగా ఉన్నట్లయితే అట్టి సముదాయాలపై తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ను కోరుతున్నట్లు తెలిపారు.

ఈ సమావేశంలో నాయకులు గోలి శ్రీనివాస్ బాల శంకర్ క్యాదాసు నాగయ్య చెట్పల్లి సుధాకర్ మూసుకు నారాయణరెడ్డి కూసరి అనిల్ దుమాల రాజ్ కుమార్ బద్దం జగన్ పంబల రాము, శ్రీనివాస్ తిరుమలై బొడ్ల జగదీష్ అహ్మద్ కోరే గంగమల్లు రామ్మోహన్ గుర్రం గుర్రం రాము క్యాదాసు నవీన్ కూతురు శేఖర్ ఆరు ముళ్ల పవన్ దాసరి ప్రవీణ్ పోతునూక మహేష్ లవంగ రాజేందర్ రామకృష్ణారెడ్డి శరత్ రావు రంగు మహేష్ శ్రీరామ్ బిక్షపతి ప్రవీణ్ రావు గౌస్ వంశీ బాబు గంగాధర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు




మహబూబ్ నగర్ నవంబర్ 08( వుదయం ప్రతినిధి): తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి జన్మదినం సందర్భంగా మహబూబ్ నగర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శనివారం స్థానిక ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి ఆదేశానుసారం స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు కేక్ కట్ చేసి సీఎం కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పార్టీ శ్రేణుల సమన్వయంతో రక్తదాన శిబిరం ఏర్పాటు చేసారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, జిల్లా ఒలింపిక్ సంఘం అధ్యక్షులు ఎన్. పి. వెంకటేష్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు వినోద్ కుమార్, మారేపల్లి సురేందర్ రెడ్డి హాజరై రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు.

ఈ సందర్భంగా పలువురు నాయకులు రక్తదానం చేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ ప్రజల సంక్షేమం కోసం అంకితభావంతో పనిచేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆయురారోగ్యాలతో దీర్ఘకాలం ప్రజాసేవలో సాగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామని, పేద, మధ్యతరగతి బలహీన వర్గాల సంక్షేమం, విద్య, ఆరోగ్య రంగాల్లో ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలు రాష్ట్ర అభివృద్ధికి దిశానిర్దేశం చేస్తున్నాయని వారు అన్నారు.

ఈ కార్యక్రమంలో ఐఎన్టీయుసి రాములు యాదవ్, హన్వాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వి.మహేందర్, సిజే బెనహార్, ఏర్పుల నాగరాజు, నాయకులు తిరుమల వెంకటేష్, రామకృష్ణ, చెన్నయ్య , చంద్రమౌళి, యాదిరెడ్డి, కిషన్ నాయక్, ఖాజా, చందు యాదవ్, కుమార్ , దోమ పరమేశ్, గోవింద్ యాదవ్, అలీం, వర్ధ రవి, పాతూరి రమేష్,జె.వెంకటయ్య, శ్యాం, కలీం తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి జన్మదిన వేడుకలు



మరికల్ నవంబర్ 8 (వుదయం ప్రతినిధి): మరికల్ మండల కేంద్రంలోని శనివారం రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనిమూల రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు కాంగ్రెస్ కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు ఇందిరాగాంధీ చౌరస్తా దగ్గర కేక్ కట్ చేసి పండ్లు పంపిణీ చేశారు మన రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రజలకు అన్ని విధాలుగా ఆదుకోవాలని మరియు పేద ప్రజలకు ఎన్నో సేవలు చేయాలని ఆంజనేయ స్వామి దేవాలయంలో కాంగ్రెస్ కార్యకర్తలు పూజలు జరిపారు మరియు ఆయన రాష్ట్ర ప్రజలకు రాష్ట్ర ప్రజలకు ఇంకా ఎన్నో సేవలు అందించాలని మరియు మరొక్కసారి రాష్ట్ర ముఖ్యమంత్రి కావాలని కాంగ్రెస్ కార్యకర్తలు కోరారు ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు హరీష్ కుమార్ బిలగొంది ఈరన్న రామకృష్ణారెడ్డి జింగిడి రవి పోలమణిరామకృష్ణ కాంగ్రెస్ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.


# జూబ్లీహిల్స్ ప్రచారంలో జిల్లా ఓబీసీ అధ్యక్షులు నిరంజన్ గౌడ్



ఊర్కొండ న్యూస్ 7(వుదయం ప్రతినిధి): ఈరోజు జూబ్లీహిల్స్ ఎలక్షన్లో భాగంగా రాష్ట్ర ఉపాధ్యక్షుడు బండారి శాంత్ కుమార్ గారి నాయకత్వంలో రహమత్ నగర్ ఇంటింటి ప్రచారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు గుజ్జుల ప్రతాప్ రెడ్డి ఓబీసీ జిల్లా అధ్యక్షుడు నిరంజన్ గౌడ్ దివాకర్ గౌడ్ అరవింద్ గౌడ్ రాజశేఖర్ తాడెం చిన్న శివ కుమార్ శ్రీకాంత్ పలువురు నాయకులు పాల్గొన్నారు.

# పాలెం లో శాస్త్రోక్తంగా కార్తిక సత్యనారాయణ స్వామి వ్రతాలు

- 108 భక్తుల కుటుంబాలతో కార్తిక వ్రతాలు...
- సూక్ష్మంలో మోక్షమార్గమే వ్రత ఫలితం...



నాగర్ కర్నూల్ నవంబర్ 08 (వుదయం ప్రతినిధి) జిల్లాలోని బిజినపల్లి మండల పరిధిలోని పాలెం గ్రామంలో గల శ్రీ అలర్మేల్ మంగ సమేత వెంకటేశ్వర స్వామి దేవాలయంలో కార్తీక సంకటహర చతుర్థి, కార్తీక మాసం పురస్కరించుకుని శనివారం నాడు శ్రీ సత్యనారాయణ స్వామి కార్తీక వ్రతాలు శాస్త్రోక్తంగా జరిగినట్లు ప్రధాన ఆలయ అర్చకులు కురవి రామానుజచార్యులు తెలిపారు. శనివారం సంకటహర చతుర్థి కావడంతో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 108 కుటుంబాలతో సామూహికంగా వ్రతాలు చేశారని అన్నారు. మానవుడు సూక్ష్మంలో మోక్షమార్గం పొందుటకు సత్యనారాయణ స్వామి వ్రతాలు చేయడం ఆచరించాలని అన్నారు. ఈ మాసంలో శ్రీ సత్యనారాయణ స్వామి కథ విన్న, పూజించిన, విశేష ఫలితం ఉంటుందని అన్నారు. అనంతరం తీర్థప్రసాదాలు స్వీకరించిన వారికి ఫలితం దక్కుతుందన్నారు. ఈ వ్రతం చేయడంతో భక్తులకు సంకల్పించిన కోరికలు నెరవేరుతాయి అని అన్నారు. కోరిన భక్తులకు ప్రతిరోజు దేవాలయం లో శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతాలు,వెంకటేశ్వర స్వామి వారి కళ్యాణం చేయనున్నట్లు తెలిపారు. భక్తులకు పాలెం బాలాజీ అన్నదాన సత్రం నందు ఉచితంగా భోజనవసతి కల్పించారు. ఈకార్యక్రమంలోఅర్చకులు జయంత్, శుక్లా, అరవింద్,చక్రపాణి, బాలాజీ అన్న సత్రం సభ్యులు డాక్టర్ పి.గోపాల్, గాడి సురేందర్,శేఖర్, సుబ్రహ్మణ్యం, సూర్య కళ, భక్తులు శివుడు, శైలజ ఆలయ సిబ్బంది ఆర్. శివకుమార్,పురుషోత్తం ,బాబయ్య ,జగదీష్ భక్తులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ కార్యదర్శి పార్టీవాదేహానికి శ్రద్ధాంజలి ఘటించిన కలెక్టర్



మహబూబ్ నగర్ నవంబర్ 08( వుదయం ప్రతినిధి): భూత్పూర్ మండలం హస్నాపూర్ గ్రామం లో శుక్రవారం రోడ్ ప్రమాదంలో చనిపోయిన మూసాపేట మండలం వేముల గ్రామ పంచాయతీ కార్యదర్శి సతీష్ రెడ్డి పార్థివ దేహానికి జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి శ్రద్ధాంజలి ఘటించి, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపి మనోధైర్యం కల్పించారు. ప్రభుత్వ పరంగా రావలసిన బెనిఫిట్స్ అందించుటకు చర్యలు తీసుకోవాలని జిల్లా పంచాయతీ అధికారిని ఆదేశించారు. కలెక్టర్ వెంట తహశీల్దార్ కిషన్ తదితరులు ఉన్నారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన దేవీ రవీందర్



నవంబర్ 8 (వుదయం న్యూస్ కొండపాక ప్రతినిధి): ముఖ్యమంత్రి సహాయ నిధి అనేది పేదల పాలిట గొప్ప వరం లాంటిది అన్నారు తెలంగాణ రాష్ట్రమాజీ ఎంపీటీసీల ఫోరం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దేవి రవీందర్. శనివారం రోజు లబ్ధిదారులైన లకుడారం గ్రామానికి చెందిన రాచకొండ తేజస్వినికి 24500, రాచకొండ మణెమ్మకు 24000, అలాగే మర్పడగా గ్రామానికి చెందిన మహమ్మద్ ముస్తఫా కు 16,500 చెక్కులను అందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పేద ప్రజలు ఎవరైనా అనారోగ్యాల బారినపడి ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స చేయించుకున్న ఎడల వారికి ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి ఆర్థిక సహాయం అందుతుందన్నారు. అలాగే వైద్య ఖర్చులకు గాను ముందస్తుగా దరఖాస్తు చేసుకుంటే ఎల్ఓసి కూడా ఇప్పించే అవకాశం ఉన్నందున ఈ సహాయ నిధిని ఉపయోగించుకోవాలని తెలిపాడు. ఇప్పుడు పంపిణీ చేసిన ఈ మూడు చెక్కులు మంజూరు కావడానికి ఎంతో సహాయ సహకారాలు అందించిన ఎమ్మెల్సీ యాదవ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపాడు. ఈ కార్యక్రమంలో దేవి నర్సింలు, డాక్టర్ నరసింహులు, కంకణాల నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

# పేదల అభివృద్ధి లక్ష్యంగా మరో పదేళ్లు దీవించాలి రాష్ట్ర ప్రభుత్వాన్ని

- సిద్దిపేటలో ఘనంగా సీఎం రేవంత్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు
- కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అత్తు ఇమామ్



సిద్ధిపేటబీ 08 నవంబర్ (వుదయం ప్రతినిధి): మరో పదేళ్ల అభివృద్ధి లోకి రావాలంటే కాంగ్రెస్ ప్రభుత్వాన్ని దీవించాలి ప్రజల రాష్ట్ర ప్రజలందరి చల్లని దీవెనతో సీఎం రేవంత్ రెడ్డిని ఆశీర్వదించాలని పేర్కొంటూ. సిద్దిపేట జిల్లా పట్టణంలో శనివారం కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అత్తు ఇమామ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అందరూ కలిసి తెలంగాణ రాష్ట్ర సీఎం రేవంత్ రెడ్డి పుట్టినరోజు వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షుడు అత్తు ఇమామ్ మాట్లాడుతూ కింది స్థాయి కార్యకర్త నుంచి ఒక్కో మెట్టు ఎదుగుతూ అందరి మన్ననలు పొందుతూ ముఖ్యమంత్రి స్థాయికి ఎదిగిన నాయకుడు రేవంత్ రెడ్డి అన్నారు. సామాన్య ప్రజల కష్టసుఖాలను దృష్టిలో పెట్టుకుని సీఎం అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నారు అని తెలిపారు. నిత్యం ప్రజల కోసం శ్రమించే రాష్ట్ర సీఎం రేవంత్ రెడ్డి నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలను ఆ భగవంతుడు ప్రసాదించాలి వేడుకున్నారు. భవిష్యత్తులో పేద ప్రజల కోసం సిఎం మరిన్ని అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపట్టలని అని అన్నారు. గత ప్రభుత్వంలో కెసీఆర్ చేసిన అప్పులు తీర్చుతూ రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసం కృషి చేస్తున్న ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అన్నారు.

అధికారంలోకి రాగానే ఉద్యోగ భవిష్యత్తు కోసం ఉద్యోగాలు, రేషన్ కార్డులు, పేద ప్రజల కోసం ఇందిరమ్మ ఇండ్లు, సన్న బియ్యం, రైతు రుణమాఫీ, లబ్ధిదారులకు అందజేసిన ఘనత సీఎం రేవంత్ రెడ్డిది అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పూజల గోపికృష్ణ, ముద్దం లక్ష్మి, మార్గ సతీష్ గౌడ్, సఖి ఆనంద్ గ్యాదారి, మధు దాస అంజయ్య, చాంద్ మియా గయాజుద్దీన్, వహాబ్ రషద్ హర్షద్ అజ్మత్ చెంది, శ్రీనివాస్ మార్క ,పద్మ రేణుక, పద్మా రెడ్డి, కవిత, సంతోషి, బీజాన్, బి విజయ, డానియల్, తదితరులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# విద్యాలయాన్ని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



మహబూబ్ నగర్ నవంబర్ 8 (వుదయం ప్రతి నిధి): పదవ తరగతి వార్షిక పరీక్షల్లో మంచి మార్కులతో నూరు శాతం ఉత్తీర్ణత సాధించాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి విద్యార్థినిలకు సూచించారు. శనివారం భూత్పూర్ మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇందుకుగాను రెగ్యులర్ గా పాఠశాలకు హాజరుకావాలని అన్నారు. పదవ తరగతి విద్యార్థినులతో కలెక్టర్ మాట్లాడి పాఠ్యాంశాల బోధన, ప్రత్యేక తరగతులు, మెనూ,మౌలిక వసతులపై అడిగి తెలుసుకున్నారు. మెనూ ప్రకారం భోజనం అందుతుందా అడిగారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులతో మాట్లాడుతూ రెగ్యులర్ గా పాఠశాలకు హాజరవుతూ సబ్జెక్టు విషయాల పట్ల ఎప్పటికప్పుడు అప్డేట్ గా ఉండాలని అన్నారు. పాఠశాల నిర్వహణ పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, పారిశుద్ధ్యం ,విద్యార్థినిల ఆరోగ్యం, భోజనం, తదితర అంశాల పట్ల ఏలాంటి సమస్యలు రాకుండా చూడాలని ఆదేశించారు .వంట శాలలో విద్యార్థినులకు వండిన ఆహారం ను పరిశీలించారు. విద్యార్థి నిలకు నాణ్యమైన భోజనం అందించాలని సూచించారు. కలెక్టర్ వెంట తహశీల్దార్ కిషన్,తదితరులు ఉన్నారు.

# స్థానికులకే గదులు అద్దెకు ఇవ్వాలని విజ్ఞప్తి.



పెద్దపల్లి నవంబర్ 08 (వుదయం ప్రతినిధి ): పెద్దపల్లి పట్టణంలో వ్యాపార సముదాయాలు, వ్యక్తిగత గదులను స్థానికులకే అద్దెకు ఇవ్వాలని భవన ఓనర్లను మార్వాడీ గో బ్యాక్ జెఎసి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బొంకూరి సురేందర్ సన్నీ, జిల్లా కన్వీనర్ పోలం సతీష్ యాదవ్, కో కన్వీనర్ కళ్ళేపల్లి రవి కోరారు. ఈ మేరకు పెద్దపల్లి ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఉపాధ్యక్షులు మాడూరి వినోద్ కు శనివారం విజ్ఞాపన పత్రం అందజేశారు. పెద్దపల్లిలో మార్వాడీలకు ఇచ్చిన గదులను వాపస్ తీసుకుని స్థానికులకు ఇవ్వాలని కోరారు. తమ పోరాటానికి మద్దతు ఇచ్చి సహకరించాలని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో గద్దల వినయ్ కుమార్, బొడ్డుపల్లి రాంమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

## పంపనూరు సుబ్రహ్మణ్యం స్వామి ఆలయాన్ని దర్శించుకున్న ఎంపీ బస్తిపాటి నాగరాజు




కర్నూలు , నవంబర్ 08 (వుదయం ప్రతినిధి): అనంతపురం జిల్లా ఆత్మకూరు మండలం పంపనూరులోని సుబ్రహ్మణ్యం స్వామి ఆలయాన్ని కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు దర్శించుకున్నారు... కళ్యాణదుర్గంలో జరిగిన శ్రీ భక్త కనకదాసు విగ్రహ నూతన ఆవిష్కరణ లో పాల్గొన్న ఆయన తిరుగు ప్రయాణంలో ఆలయాన్ని దర్శించుకున్నారు...దర్శనార్థం ఆలయానికి చేరుకున్న ఎంపీ కి ఆలయ ఈ.ఓ బాబు, అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు... ముందుగా సుబ్రహ్మణ్య స్వామిని దర్శించుకుని ప్రత్యక పూజలు చేసిన ఆయన అనంతరం ఆలయంలోని మంజునాథ స్వామి, పార్వతి దేవి అమ్మవార్లను దర్శించుకున్నారు.దర్శనం అనంతరం ఎంపీ కి అర్చక స్వాములు వేదాశీర్వచనం చేసి స్వామి వారి తీర్థ ప్రసాదాలను అందజేశారు.

### నవంబర్ 10 వ తేదీ ( సోమవారం) ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం)కార్యక్రమం.

### అర్జీల పరిష్కారం సమాచారం కోసం కాల్ సెంటర్ నంబర్ 1100 కు ఫోన్ చేసి కనుక్కోవచ్చు

### జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ.సిరి.



కర్నూలు , నవంబర్ 08 (వుదయం ప్రతినిధి): ఈ నెల నవంబర్ 10 వ తేదీ న సోమవారం ఉదయం 10 గంటలకు కర్నూలు కలెక్టరేట్ లోని సునయన ఆడిటోరియంలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం)కార్యక్రమం ద్వారా ప్రజల నుండి వినతులు స్వీకరించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ.సిరి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు..జిల్లా కేంద్రంతో పాటు అన్ని మండల కేంద్రాల్లో, మునిసిపల్ కార్యాలయాల్లో, డివిజన్ స్థాయిలో కూడ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం)కార్యక్రమం జరుగుతుందని, ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. అర్జీల పరిష్కారం సమాచారం కోసం 1100 కు ఫోన్ చేయవచ్చు అర్జీదారులు తమ దరఖాస్తు పరిష్కారం కాకున్నా, పరిష్కారం ఏ దశలో ఉందో సమాచారం తెలుసుకోవడం కోసం కాల్ సెంటర్ నంబర్ 1100 కు ఫోన్ చేసి తెలుసుకోవచ్చని కలెక్టర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.. అలాగే అర్జీదారులు Meekosam.ap.gov.in (మీకోసం డాట్ ఏపీ డాట్ జివో వి డాట్ ఇన్) వెబ్సైట్ లో వారి అర్జీలు నమోదు చేసుకోవచ్చని కలెక్టర్ తెలిపారు.

## జిల్లా పోలీసు కార్యాలయంలో శ్రీ భక్త కనకదాస జయంతి వేడుకలు

**సమసమాజ స్థాపనకు కనకదాస సేవలు ఆదర్శనీయం.**



కర్నూలు , నవంబర్ 08 (వుదయం ప్రతినిధి): శ్రీ భక్త కనకదాస చిత్రపటానికి పూలమాల వేసి, నివాళులు అర్పించిన... ఎఆర్ అడిషనల్ ఎస్పీ కృష్ణమోహన్ .సామాజిక సంస్కర్త, గొప్ప కవి శ్రీ భక్త కనకదాస జయంతి వేడుకలను కర్నూలు పోలీసులు శనివారం ఘనంగా నిర్వహించారు.జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆదేశాల మేరకు జిల్లా పోలీసు కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమానికి ఎఆర్ అడిషనల్ ఎస్పీ కృష్ణమోహన్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.
ఎఆర్ అడిషనల్ ఎస్పీ కృష్ణమోహన్ శ్రీ భక్త కనకదాస చిత్రపటానికి పూలమాల వేసి, నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఎఆర్ అడిషనల్ ఎస్పీ మాట్లాడుతూ.శ్రీ భక్త కనకదాస తన కీర్తనల ద్వారా సమాజంలో పాతుకుపోయిన కుల వ్యవస్థను, అసమానతలను నిర్భయంగా ప్రశ్నించారని, మానవత్వపు విలువలే అత్యున్నతమని చాటిచెప్పారన్నారు. శ్రీ భక్త కనకదాస స్ఫూర్తిని కొనసాగిస్తూ "మన పోలీసు శాఖ కూడా సమాజంలో ఎలాంటి వివక్ష లేకుండా , అట్టడుగు వర్గాలకు కూడా సత్వర న్యాయం అందించే దిశగా చిత్తశుద్ధితో పనిచేయాలని సిబ్బందికి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ పోతల రాజు, ఆర్ ఎస్సైలు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

### కడప పార్లమెంట్ ఇంచార్జ్ మూసాని శ్రీనివాస్ రెడ్డిని కలిసిన ప్రొద్దుటూరు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఇర్ఫాన్ బాషా.



ప్రొద్దుటూరు, నవంబర్ 08, (వుదయం ప్రతినిధి) : కడప పార్లమెంట్ ఇంచార్జ్ మూసాని శ్రీనివాస్ రెడ్డిని హైదరాబాద్ లోని వారి స్వగృహం నందు మర్యాదపూర్వకంగా కలిసిన ప్రొద్దుటూరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఇర్ఫాన్ బాషా. ఈ సందర్భంగా ప్రొద్దుటూరు నియోజకవర్గానికి సంభదించిన అనేక విషయాల గురించి సుధీర్ఘంగా చర్చించడం జరిగింది. రాష్ట్రంలో ఓటు చోరీ ఉద్యమంలో అధ్యధిక సంతకాలు సేకరించినందున ఇర్ఫాన్ బాషాని అభినందించిన మూసాని శ్రీనివాస్ రెడ్డి. ప్రొద్దుటూరు నియోజకవర్గంలో చేసిన కార్యక్రమాల గురించి, చేస్తున్న కార్యాక్రమాల గురించి, భవిష్యత్తు కార్యాచరణ గురించి సుధీర్ఘంగా చర్చించారు. శ్రీనివాస్ రెడ్డి గారు కీలక సలహాలు సూచనలను అందించారు. ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులో ఉ ండి, ప్రజల సమస్యల మీద ఎప్పటికప్పుడు గళం విప్పాలని, కాంగ్రెస్ పార్టీని ఇంకా బలోపేతం చేసే విధంగా కార్యాచరణ చేసుకొని షర్మిలమ్మను ముఖ్యమంత్రి చేసుకునే ధ్యేయంగా పని చేయాలని కోరారు.

## అధునాతన సౌకర్యాలతో ఎం ఎం టి ఫంక్షన్ హాల్



ప్రొద్దుటూరు, నవంబర్ 08, (వుదయం ప్రతినిధి) : పట్టణంలోని రామేశ్వరం బైపాస్ రోడ్డు లో గంగమ్మ తల్లి ఆలయం సమీపంలో విశాలవైన స్థలంలో అధునాతన సౌకర్యాలతో ఎం ఎం టి ఫంక్షన్ హాల్ ఏర్పాటు చేశామని అధినేతలు మార్తల రవికుమార్ రెడ్డి తెలిపారు. శనివారం ప్రారంభించిన ఈ ఫంక్షన్ హాల్ నందు ఆయన మాట్లాడుతూ ఇటు రామేశ్వరం, సోములవారిపల్లె ప్రాంత ప్రజలకు మరోవైపు దొరసానిపల్లి, చౌటపల్లి ప్రాంత వాసులకు అతి సమీపంలో పట్టణ ప్రజలకు అనువైన స్థలంలో విశాలమైన పార్కింగ్ స్థలంతో పాటు అన్ని వర్గాల ప్రజలకు అందుబాటు ధరలో తమ ఫంక్షన్ హాల్ ను ఏర్పాటు చేసినట్లు వివరించారు. అన్ని రకాల శుభకార్యాలకు, ఫంక్షన్ లకు, మీటింగ్ లకు అందిస్తామని తెలిపారు. ప్రజలు విచ్చేసి గమనించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మార్తల రాజగోపాల్ రెడ్డి, వారి కుటుంబ సభ్యులు, ఏవి ఆర్కిటెక్చర్ సంస్థ నిర్వాహకులు అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## చకచకా రహదారుల విస్తరణ పనులు

*కిడ్స్ వరల్డ్ నుండి రహదారి విస్తరణకు 25 ఆస్తిదారులు అంగీకారం*
*అందరూ స్వచ్ఛందంగా నగరాభివృద్ధికి తోడ్పాటు అందించాలి*
*నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్*



కర్నూలు నవంబర్ 08 (వుదయం ప్రతినిధి): నగరాభివృద్ధిలో భాగంగా ట్రాఫిక్ సమస్యలను పరిష్కరించేందుకు అవసరమైన రహదారుల విస్తరణ పనులను వేగవంతం చేసినట్లు నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. దశాబ్దాలుగా నోచుకోని రహదారి విస్తరణలను ప్రణాళికాబద్ధంగా కొనసాగిస్తున్నామని పేర్కొన్నారు. బళ్లారి చౌరస్తా వద్ద ట్రాఫిక్ నియంత్రణ కోసం ఆంజనేయస్వామి ఆలయం వెనుక బైపాస్ రహదారి నిర్మాణం పూర్తయిందని, గడియారం ఆసుపత్రి, బండిమెట్ట ప్రాంతాల్లో ఆక్రమణలను తొలగించడం జరిగిందని తెలిపారు. అంబేద్కర్ సర్కిల్ నుండి పెద్ద మార్కెట్ వరకు విస్తరణ ప్రక్రియ త్వరలోనే ప్రారంభిస్తామని తెలిపారు.నందికొట్కూరు రోడ్డు విస్తరణ పనులు వేగంగా జరుగుతున్నాయని, తాజాగా మెడికల్ కాలేజీ మలుపు వద్ద విస్తరణకు మార్గం సుగమం అయిందన్నారు. స్వచ్ఛందంగా మసీదు కమిటీ వారు దుకాణాలను తొలగించుకోవడం ప్రశంసనీయం అని పేర్కొన్నారు. ఇదే స్ఫూర్తితో నగరాభివృద్ధికి ప్రతి ఒక్కరు సహకరించాలని ఆయన పిలుపునిచ్చారు.కిడ్స్ వరల్డ్ నుండి బుధవారపేట బ్రిడ్జి వరకు రహదారి విస్తరణకు ఆస్తి కోల్పోయే బాధితులతో మంత్రి టీజీ భరత్ సమావేశం నిర్వహించగా, ఇప్పటివరకు 25 మంది పత్రాలు బాధితులు సమర్పించి అంగీకారం తెలపడం అభినందనీయమని కమిషనర్ అన్నారు. మిగిలిన ఆస్తిదారులు కూడా త్వరితగతిన పట్టణ ప్రణాళిక అధికారులకు పత్రాలు అందించి నగరాభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని కమిషనర్ కోరారు.

## రాచమల్లు ఆధ్వర్యంలో ప్రొద్దుటూరులో 4 రోజు మొదలైన రిలే నిరాహార దీక్ష



ప్రొద్దుటూరు, నవంబర్ 08, (వుదయం ప్రతినిధి) :ప్రొద్దుటూరు మునిసిపల్ ఎగ్జిబిషన్ కు సంబంధించి తెలుగుదేశం పార్టీ కి చెందిన గుత్తేదారుడు సుమారు 1 కోటి రూపాయలు ఎగవేసిన నేపథ్యంలో, తిరిగి ఆ డబ్బును మునిసిపల్ ఖజానాకు చెల్లించేవరకు చేస్తున్న దీక్షల్లో భాగంగా ఇవాళ 4వ రోజు ప్రొద్దుటూరు మున్సిపల్ చైర్ పర్సన్ భీమునిపల్లి లక్ష్మీదేవి, మహిళ కౌన్సిలర్ల అధ్యక్షతన శనివారం దీక్ష ప్రారంభించారు. దీక్షకు సంఘీభావంగా మాజీ ఆప్కాబ్ చైర్పర్సన్ మల్లెల ఝాన్సీ, ప్రొద్దుటూరు పట్టణ మహిళా అధ్యక్షురాలు చింతల దానమ్మ, ప్రొద్దుటూరు మండల మహిళా అధ్యక్షురాలు కందుల వాసంతి, రాజుపాలెం మండల మహిళా అధ్యక్షురాలు కానాల విజయలక్ష్మి, ప్రొద్దుటూరు పట్టణాధ్యక్షుడు భూమిరెడ్డి వంశీధర్ రెడ్డి,స్టేట్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్ మల్లెల రాజారాం రెడ్డి, కోఆప్షన్ సభ్యులు ప్రొద్దుటూరు, రాజుపాలెం మండలం మహిళా నాయకురాల్లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రహదారి ప్రమాదాల నియంత్రణే లక్ష్యం ...

**కర్నూలు రేంజ్ డిఐజి డాక్టర్ కోయ ప్రవీణ్ .**
**జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్.**



కర్నూలు నవంబర్ 08 (వుదయం ప్రతినిధి): ప్రతి శనివారం రోడ్డు భద్రత పై ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని పోలీసు అధికారులకు కర్నూలు రేంజ్ డిఐజి డాక్టర్ కోయ ప్రవీణ్ , జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆదేశాలు జారీ చేశారు. వాహనదారులు రహదారి భద్రత నియమాలు పాటిస్తే రోడ్డు ప్రమాదాల నివారణ సాధ్యమవుతుందని తెలిపారు. ఈ సంధర్భంగా ఈ రోజు జిల్లా వ్యాప్తంగా ఉన్న ఆయా పోలీసుస్టేషన్ పరిధులలో జిల్లా పోలీసు అధికారులు ప్రజలకు రోడ్డు భద్రత , ట్రాఫిక్ నిబంధనల పై సమావేశాలు నిర్వహించి, అవగాహన కల్పించారు. మైనర్లు వాహనాలు నడపకుండా తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. బైక్ లు నడిపే వారు ఖచ్చితంగా హెల్మెట్లు ధరించే విధంగా , ఓవర్ స్పీడ్ , ఓవర్ లోడ్ తో వాహనాలు వెళ్ళకుండా, డ్రంకెన్ డ్రైవ్ చేయరాదని తదితర రోడ్డు భద్రత ప్రాముఖ్యతల పై ప్రజలకు అవగాహన కల్పించారు.

## కులం పేరుతో దూషించిన ఇద్దరికీ జైలు శిక్ష



ఎర్రగుంట్ల, నవంబర్ 08,(వుదయం ప్రతినిధి) ఎస్సీ ఎస్టీ కేసులో ఇద్దరికి జైలు శిక్ష పడింది. ఎర్రగుంట్లకు చెందిన షేక్ మహమ్మద్ గౌస్ దగ్గర బంగ్లా రమేష్ ట్రాక్టర్ డ్రైవర్ గా పని చేస్తున్నాడు. అడ్వాన్స్ తీసుకొని పనికి రాకపోవడంతో 2019 అక్టోబర్ లో రమేష్ ఇంటికి గౌస్,
కాసిం వెళ్లి గొడవపడ్డారు. రమేష్ కాళ్లు చేతులు కట్టేసి కొట్టి కులం పేరుతో తిట్టారు. నేరం నిరూపణ కావడంతో కడప 4వ ఏడీజే కోర్టు ఆ ఇద్దరికీ మూడేళ్ల సాధారణ జైలు శిక్ష మరియు ఒక్కొక్కరికి 1000రూ. జరిమానా విధించింది.

## పోలీస్ స్టేషన్ ఎదుట కడప ఎంపీ అవినాష్ రెడ్డి ధర్నా



కడప, నవంబర్ 08, (వుదయం ప్రతినిధి) లింగాల పోలీస్ స్టేషన్ ఎదుట రైతులతో కలిసి కడప ఎంపీ అవినాష్ రెడ్డి ధర్నాకు దిగారు. లింగాల మండలంలో తరచుగా మోటార్ల వైర్లు దొంగతనానికి గురవుతున్న పోలీసులు పట్టించుకోవడంలేదని ఆరోపించారు. రైతుల ఫిర్యాదులు చేస్తున్న చర్యలు ఎందుకు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. ఫోన్ ద్వారా కడప ఎస్పి తో మాట్లాడారు. 24 గంటల్లో న్యాయం చేస్తామని ఎస్పీ చెప్పడంతో ఎంపీ ధర్నా నిర్వహించారు.

## ఫిట్ ఇండియా సైక్లోథాన్‌లో కలెక్టర్

*ఐదు కిలోమీటర్ల సైకిల్ సవారీతో యువతకు స్ఫూర్తి దాయకంగా నిలిచిన చదలవాడ నాగరాణి*
*అధికారులు, పోలీసులు, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్న ఆరోగ్య కార్యక్రమం*






భీమవరం , నవంబర్ 08 (వుదయం ప్రతినిధి): దేశవ్యాప్తంగా జరుగుతున్న ఫిట్ ఇండియా ఉద్యమంలో భాగంగా భీమవరం విష్ణు కాలేజీలో శనివారం ఉదయం జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి "ఫిట్ ఇండియా సైక్లోథాన్" సైకిల్ ర్యాలీకి ఫ్లాగ్ఆఫ్ చేసి ప్రారంభించారు. ఈ ర్యాలీ విష్ణు కాలేజీ నుంచి జువ్వలపాలెం అల్లూరి సీతారామ రాజు విగ్రహం వరకు ఐదు కిలోమీటర్ల దూరం సాగింది. కేవలం జండా ఊపి కార్యక్రమాన్ని ప్రారంభించడమే కాక, ర్యాలీ కి ముందు ఉండి మార్గనిర్దేశకత్వం వహించటం ద్వారా కలెక్టర్ నాగరాణి ప్రత్యేకతను ఆపాదించుకున్నారు. పూర్తి నిడివి 5 కిలోమీటర్లు సైకిల్ తొక్కి నేటి యువతకు ఆదర్శంగా నిలిచారు. జిల్లా ఎస్పీ అద్నాన్ నయీమ్ అస్మీ, ఏపీఐఐసీ చైర్మన్ మంతెన రామరాజు, ఇతర అధికారులు కూడా సైక్లింగ్‌లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ నాగరాణి మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ శారీరక దృఢత్వం కోసం ప్రతిరోజూ కొంత సమయం నడక, సైక్లింగ్ , యోగాకు కేటాయించాలన్నారు. "ఆరోగ్యమే మహాభాగ్య మన్న నాగరాణి దినచర్యలో వ్యాయామాన్ని భాగం చేసుకోవాలని సూచించారు. అధికారులు, సిబ్బందికి ఒత్తిడి తగ్గించేందుకు ప్రతి నెల ఒకసారి వాక్, 2కే రన్, యోగా, సైక్లింగ్ వంటి కార్యక్రమాలు నిర్వహించే ఆలోచనలో ఉన్నామని తెలిపారు.పోలీస్ శాఖ ప్రతి నెలా ఇలాంటి ఫిట్‌నెస్ కార్యక్రమాలు నిర్వహించడం మంచి విషయం అని ప్రశంసించారు. ఇవి మనసు, శరీరానికి ఉల్లాసం ఇస్తాయి. ఆరోగ్య జీవనశైలికి ప్రేరణ కలిగిస్తాయని చెప్పారు.జిల్లా ఎస్పీ అద్నాన్ నయీమ్ అస్మీ మాట్లాడుతూ, కలెక్టర్ మార్గదర్శకత్వంలో ప్రతి నెలా ఒక ఫిట్‌నెస్ కార్యక్రమం నిర్వహిస్తామని చెప్పారు. ఇలాంటి చర్యలు ఆరోగ్యాన్ని మెరుగుపరచడమే కాకుండా ప్రజల్లో ఫిట్‌నెస్‌పై అవగాహన పెంచుతాయన్నారు.
ఈ కార్యక్రమంలో డీఆర్ఓ బి. శివనారాయణరెడ్డి, ఆర్డీవో కె. ప్రవీణ్‌కుమారరెడ్డి, మున్సిపల్ కమిషనర్ కె. రామచంద్రరెడ్డి, అసిస్టెంట్ కమిషనర్ ఏ. రాంబాబు, డీఈఓ ఇ. నారాయణ, డీపీఓ ఎం. రామనాథరెడ్డి, భీమవరం, నరసాపురం డీఎస్పీలు, ఏఆర్ డీఎస్పీ సత్యనారాయణ, తహసీల్దార్ రవి రాంబాబు, పోలీసు, రెవెన్యూ సిబ్బంది, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు, ప్రజలు పాల్గొన్నారు.

## రైలు కిందపడి రెండు చోట్ల ఇద్దరు ఆత్మహత్య



జమ్మలమడుగు, నవంబర్ 08 (వుదయం ప్రతినిధి) జమ్మలమడుగు మండలం పెద్దదండ్లూరుకు చెందిన సమర 24సం. చంద్రకళ దంపతులు ప్రొద్దుటూరులో ఉంటున్నారు. చేపలు పట్టుకుంటూ జీవించే సమర కుటుంబ సమస్యలతో ప్రొద్దుటూరు – ఎర్రగుంట్ల మార్గంలో రేణిగుంట్ల వెళ్తున్న రైలు కిందపడి శుక్రవారం రాత్రి ఆత్మహత్య చేసుకున్నాడు.
అలాగే ప్రొద్దుటూరుకు చెందిన నంది మండలం జగన్ మోహన్ 65సం. ఎర్రగుంట్లలో రైల్వే స్టేషన్ సమీపంలో రైలు కిందపడి సూసైడ్ చేసుకున్నట్లు రైల్వే ఎస్సై భాస్కర్ రెడ్డి తెలిపారు.

## భక్త కనకదాసు విగ్రహానికి నివాళి అర్పించిన ఎంపీ బస్తిపాటి నాగరాజు



కర్నూలు నవంబర్ 8 వుదయం న్యూస్ ప్రతినిధి :భక్త కనక దాసు సమాజంలో సమానత్వం, భక్తి భావనలకు మార్గదర్శకులయ్యారని ఎంపీ బస్తిపాటి నాగరాజు అన్నారు. భక్త కనకదాసు జయంతి సందర్భంగా నగరంలోని బీసీ భవన్ వద్ద ఉన్న కనకదాసు విగ్రహానికి ఆయన పూల మాల వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ అందరు కలసికట్టుగా పోరాడితే ఏదైనా సాధించగలరని చెబుతూ భక్త కనకదాసు తన కీర్తనల ద్వారా ప్రతి ఒక్కరిని చైతన్యవంతం చేశారన్నారు.ప్రతి ఒక్కరూ దైవ దర్శనం చేసుకోవాలనే ధ్యేయంగా ఆయన మార్గదర్శం చేశారన్నారు.భక్త కనకదాసు జయంతిని అధికారికంగా జరుపుకోవడం ఆనందంగా ఉ ందని ఆయన తెలిపారు..ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ శాఖ అధికారి ప్రసూన, రాష్ట్ర కురువ కార్పొరేషన్ డైరెక్టర్లు రామకృష్ణ, వెంకటరాముడు పాల్గొన్నారు.

## మోతుగూడెం ఆస్పత్రిలో ప్రసూతి గది ఏర్పాటు

**"సమారిటన్స్ ఫర్ ద నేషన్" సంస్థ ఆధ్వర్యంలో ప్రసూతి గది ఏర్పాటు, వాష్ రూమ్ ఆధునీకరణ,**



మోతుగూడెం, నవంబర్ 08 (వుదయం ప్రతినిధి):
చింతూరు మండలం మోతుగూడెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో తల్లులు మరియు నవజాత శిశువులకు మెరుగైన వైద్యం అందించేందుకు ప్రసూతి గదిని శనివారం ప్రారంభించారు, మోతుగూడెం ఆరోగ్య కేంద్ర డాక్టర్ అభిజ్ఞ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన డిప్యూటీ డిఎంహెచ్ఓ పుల్లయ్య మరియు సంస్థ వ్యవస్థాపకులు శ్రీ రామ్ కుమార్ చేతుల మీదుగా ప్రసూతి గదిని ప్రారంభించారు, ఈ సందర్భంగా డిప్యూటీ డిఎంహెచ్వో మాట్లాడుతూ ప్రసూతి గది కోసం 3.2 లక్షల విలువైన అదునాతన యంత్ర సామగ్రిని సంస్థ అందజేశారని, వీటి ద్వారా ఈ గిరిజన ప్రాంతంలోని తల్లి మరియు శిశువుల ప్రాథమిక ఆరోగ్య సేవలు మెరుగుపరచి సులభతరం అవుతాయని, త్వరలోనే పూర్తి సేవలను అందుబాటులోకి తీసుకొస్తామని ఈ సందర్భంగా తెలియజేశారు, వీటితోపాటు ఆసుపత్రిలోని గదులను, వాష్ రూమ్లను ఆధునీకరణ చేసి అందుబాటులోకి తీసుకొచ్చారని తెలియజేశారు, ఈ కార్యక్రమంలో సంస్థ సిబ్బందితోపాటు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

Printed, Published & Owned by **SIRIKONDA MARIA,** Printed at Sai Sree Offset Printers, # 7-17-166, 3rd line, Srinagar, Guntur - 522002 and Published from : H. No. 25-17-343/18, 60 Feet Road, Srinivasa Thota, Guntur - 522004, Andhra Pradesh. Editor : **SIRIKONDA MARIA, RNI No. APTEL/2014/57702.** E-mail : voodayam2007@gmail.com Cell : 9247698676.